శ్రీమతి ఎ. కమలాదేవి: పాయింట్ ఆఫ్ సబ్మిషన్ సర్. మొన్న ఇండస్ట్రీస్ మినిష్టరుగారు జవాబిస్తూ ప్రాగాటూల్స్ గురించి చెబుతూ "The retrenchment affected to the Praga Tools was with the consent of the recognized union" అన్నారు. అది కాదని నేను చెప్పినప్పటికీ వారు అదేనన్నారు. యూనియన్‌వారు చెప్పటానికి ఇక్కడ ఎవరూ లేరు కాబట్టి వారు వ్రాతపూర్వకంగా ఇచ్చిన స్టేట్‌మెంట్ మీకు మంత్రిగారికి అందచేయవలసిందని నాకు ఇచ్చారు. ఆ స్టేటుమెంటును మీ మంత్రిగారికి అందచేస్తున్నాను.

Mr. Speaker: Please send it and I will get it examined.

శ్రీ వి. విశ్వేశ్వరరావు: గవర్నమెంట్ టెక్నో ఎకనమిక్ సర్వే ఆఫ్ ఇండియా (Techno-Economic Survey of India) అని లోకనాథన్‌గారు ఇచ్చిన రిపోర్టు కౌన్సిల్‌లో సభ్యులకు అందజేశారు. ఎసెంబ్లి మెంబర్స్‌కు సప్లయి చేయలేదు. అది ముఖ్యమైంది, ఆంధ్రదేశంలోని పరిస్థితి విపులంగా వున్నట్లు తెలుస్తోంది. దానిని మాకుకూడా అందచేయాలని కోరుతున్నాను.

Mr. Speaker : It seems copies have been supplied to the Members of the Legislative Council. Please see that copies of that report are supplied to the Members of this House also.

Sri M. N. Laxminarasayya : I will see, Sir.

శ్రీ వి శ్రీకృష్ణ: నిన్న నేను మాట్లాడుతూ డి. ఎమ్. ఓ. విషయంలో మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవముగా తీర్మానం చేసిందని, పత్రికలు అలాగే వార్తలు ప్రకటించాయని చెబుతూ పొరబాటున కర్నూలు అని చెప్పాను. అది కర్నూలు కాదు, కడపకు సంబంధించిన డి.ఎమ్ ఓ అని కరెక్ట్ చేసుకోవాలని కోరుతున్నాను.

(At this stage, the Hon. Speakcr called the name of Sri T. Potha Raju.)

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: On a point of personal explanation, Sir. మొన్న Chief Minister గారు Deputy Secretaries appointment మీద మాట్లాడుతూ గోపాలకృష్ణయ్యగారియొక్క మిత్రులయొక్క ప్రభావమువల్ల దేశములో వచ్చినటువంటి అత్యవసర పరిస్థితులనుకూడా అర్థం చేసుకోలేకపోయి

నారని వారు అన్నారు. నేను దానికి చాలా objection తీసుకొంటున్నాను. ఎందువల్లనంటే నా మిత్రులెవరో నాకు తెలియదు. .....

Mr. Speaker : When the Member (Sri T. Potha Raju) is on his legs and is speaking, you should not interrupt. There is time for you to speak. This is not the proper time to bring it to my notice. You may bring it to my notice later and I will consider.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : నేను అందుకే personal explanation అని మనవి చేస్తున్నాను. Appropriate time అంటే, మొన్న తప్పితే వీలులేదండి.

Mr. Speaker : Even now it is too late. Then and there you could have raised the point.

Sri Vavilala Gapalakrishnayya : Then I can not speak.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR, 1963-64 VOTING OF DEMANDS FOR GRANTS

Demand Na. XVIII - Medical Rs. 6,29,59.000/-

Demand No. XIX - Public Health - Rs. 3,10,55,000/-

Demand No. XLIII - Capital outlay on Improvement of Public Health - Rs. 1,01,09,000/-

శ్రీ టి. పోతరాజు (విజయవాడ-నార్త్) : అధ్యక్షా, నిన్న ఈ డిమాండు మీద మాట్లాడుతూ సభవారికి కొన్ని విషయాలు చెప్పడం జరిగింది. ఈ medical side ఇంకా కొన్ని విషయాలు చెప్పి public health పరిస్థితి ఏలాఉన్నదో నేను మనవిచేస్తున్నాను. నిన్న మాట్లాడినప్పుడు విజయవాడలో ఉన్నటువంటి hospital పరిస్థితులు చెప్పడం జరిగింది. విజయవాడను గురించి ఎందుకు చెప్పు తున్నానంటే. విజయవాడకు ఇంకొక unit తో మనము పోల్చుకొంటే, మన రాష్ట్రం మొత్తంమీద ఉన్నటువంటి వైద్య ఆరోగ్యశాఖలు ఎలా పనిచేస్తున్నాయి అనేటటువంటిది మనకు అర్థం అవుతుంది. విజయవాడ 1941 లో 92 వేల జనాభా ఉంటె, 1961 census ప్రకారం, 2 లక్షల, 88 వేలుకు పెరిగింది. దానితోపాటు

కుక్కలసంఖ్యకూడా పెరిగింది. అందువల్ల విజయవాడ hospital లో rabbies వ్యాధికి సంబంధించినటువంటి వ్యాధులు చాలా విధృతంగా ప్రమాదకరంగా ఉంటున్నాయి. రాష్ట్రములోకూడా అవిధంగా వుంటున్నవని నా ఉద్దేశము ఆరోగ్య శాఖామాత్యులు విజయవాడలో ఎక్కువగా ఉంటారుగనుక వారికి ఆ విషయాలు తెలిసేఉంటాయి. ముఖ్యంగా కుక్కకాటుకు treatment ఇచ్చే విషయంలో, మందులేదు. అని చెప్పతున్నారు. ఆ మందు కొరత, injections కొరత మాత్రమే కాకుండా, అసలు ఆ treatment తీసుకోనేదానికి ముందు కొన్ని preliminaries పూర్తి చేయవలసి యుంటుంది. గతములో ఒక Health Officer Certificate ఇస్తే వాళ్ళకు injections ఇచ్చేవారు, ఇప్పుడు Munsif certify చేయాలి, తరువాత తాశీల్దారు certify చేయాలి, ఆ తరువాత Health Officer certify చేయాలి. ఇంతమందిచేత certify చేయించుకోవా లంటే సామాన్యప్రజలకు సాధ్యం అయ్యేది కాదు, ఈ preliminaries కోసం, కొన్ని రోజులుకూడ గడచిపోవడం జరుగుతుంది. చివరకు ఆ మూడు certificates పొంది hospital కు వస్తే అక్కడ మందులు లేవని చెప్పడం జరుగుతుంది. ఇది చాలా ప్రమాదకరమైన విషయం. Rabbis వ్యాధివల్ల చాలామంది మరణించడం జరుగుతుండి. అందువల్ల ఈ procedure ను simplify చేయాలని మనవిచేస్తున్నాను. ప్రజలకు అందుబాటులో ఉండేటటువంటి Municipal Councillor గాని, M. L. As., గాని, వీరు ఎవరైనా certify చేస్తే సరిపోయే విధంగాఉంటే బాగుంటుంది. లేకపోతే సామాన్య ప్రజలకు చాలా కష్టంగా ఉంటుంది. ఎవరుగాని కుక్క కరవకుండానే సర్దాకోసమని 14 రోజులు 14 glucose injections తీసుకొంటారని నేను అనుకోను. అందువల్ల ఇంత complicated procedure దీనికి ఉండవలసిన అవసరం లేదు. దానిని simplify చేయవలసిందని మనవి చేస్తున్నాను. తరువాత ఈ విజయవాడ పట్టణములో చాలామంది కుష్ఠురోగులు దళాలు దళాలుగా పోతూ ప్రదర్శనాలు జరపడం అనేది మనఆరోగ్యశాఖామాత్యులుకూడా చూస్తూ వుంటారని అనుకొంటాను. వాళ్లను isolate చేసి, Isolation hospital కు బలవంతంగా అయినా పంపవలసినఅవసరం ఉన్నది. ఎందుకంటె చాలా congeste areas లో కుష్ఠురోగులు దళాలు దళాలుగా తిరగడం అనేది చాలా బాధకరంగా ఉన్నది. డాక్టర్ చలపతిరావు గారు ఒకవిషయం చెప్పారు. సోవియట్ యూనియన్‌మీద ఒకవిసురు విసురుతూ ఆ Soviet Union లో గనేరియా తగిలినటువంటివారిని తీసుకొనిపోయి concentration camps లో పెడతారు అని అన్నారు.

డాక్టర్. టి. వి. యస్. చలపతిరావు : సోవియట్ యూనియన్‌మీదగాని, ఇం కే యూనియన్‌మీదగాని నేను ఏమీ విసురు విసరలేదు. విసరే సాహసంకూడా నేను చేయలేదు, అది పొరబాటు అని మనవిచేస్తున్నాను

శ్రీ టి. పోతరాజు : పోనీ, విసురు కాకపోయినా విషయం మాత్రం చెప్పారు. వ్యాధి తగిలినటువంటి patient ను తీసుకుపోయి concentration camps లో పెడతారు అని అసలు నాలాంటి వైద్యవిషయాలు తెలియని వారు చెప్పితే బాగుంటుందిగాని చలపతిరావుగారిలాటి డాక్టరు ఆవిధంగా అక్కడ చేసినందుకు వారిని అభినందించవలసినది పోయి, ఈవిధంగా చెప్పటం సరిఅయినది కాదు. అందులోను గనేరియా అంటువ్యాధి అనికూడా తెలుస్తున్నది మన దేశములో విచ్చలవిడిగా కుష్టురోగులను బజార్లవెంబడి ప్రదర్శనలు జరిపిస్తూఉంటే చాల బాధకరమయిన విషయము. వాళ్ళను పూర్తి treatment ఇచ్చి, అవ్యాధి పూర్తి నయమైనతరువాతే వారిని సమాజంలోకలిపే చర్య తీసుకోవలసింది. దాని మీద అలా మాట్లాడడం సబబుకాదు. అందువల్ల ఈ కుష్టురోగులను వెంటనే hospital కు పంపించే చర్య తీసుకోవలెనని మనవి చేస్తున్నాను తరువాత hospitals సరిగా పనిచేయడంలేదు. అక్కడ మందులు ఉండడంలేదు. వాటిలో మంచాలు ఉండడంలేదు. ఒకవేళ మంచాలు ఇస్తే, ఆమంచము ఇచ్చేచోట రోగి కష్టపడలేడు. మంచం ఇచ్చినతరువాత నల్లులు ఎక్కుతుంటాయి, పండుకోవాలని ప్రయత్నిస్తాడు. కాని నిద్రపట్టక నానావస్థలు పడతాడు. అందువల్ల hospitals విషయంలో, ఒక అధికార, అనధికార సంయుక్త కమిటీని, ఏర్పాటుచేసి అందులో శాసనసభ్యులను, పౌరప్రముఖులను, అధికారులను వేసి ఈ hospitals ను వారితో supervise చేయిస్తే బాగుంటుందని నా సలహా. తరువాత ఆరోగ్యం విషయం చాలా దారుణంగా neglect చేయబడుతుంది. ప్రజల ఆరోగ్యం చాలా ముఖ్యంగనుక ఈ శాఖనుగురించి చెప్పవలసిన విషయాలు చాలా ఉన్నాయి. ప్రజలయొక్క ప్రాణాలంటే డాక్టరిచేతుల్లో ఉంటాయి. కనుకనే శాఖశక్తివంతంగా పనిచేయాలి. అంటువ్యాధులు వ్యాపిస్తున్నాయంటే ఈ శాఖశక్తివంతంగా పని చేయకపోవడము అవసరమైన చర్యలు తీసుకోకపోవడమే దానికి కారణము. మన మంత్రిగారు చెప్పినట్లు ఈ అంటువ్యాధుల పాపాన్ని భగవంతునిమీద వేయడం మంచిదికాదు. ముఖ్యంగా Protected water supply ఉండాలి. రాష్ట్రమంతటా; మురుగుపారుదల సౌకర్యాలు ఉండాలి. sanitation (పారిశుద్ధ్యం) సరిగా ఉండాలి. తరువాత బలవర్ధకమైన ఆహారం ప్రజలకు ఉండాలి. ప్రధానంగా ఈ నాలుగులో ఏది లోపించినా, అంటువ్యాధులు రావడానికి అవకాశం ఉన్నది. అనేది ఒక శాస్త్రీయమైన అవగాహన. దీనిని అందరు ఆమోదిస్తారని అనుకొంటు

న్నాను. Protected water విషయంలో విజయవాడ దాదాపు 9.25 square miles గలపట్టణము. 2 లక్షల, 33 వేల జనాభా గలిగినట్టిది. అక్కడ మూడవ వంతుఅంటె మూడు చ. మైళ్ళుమాత్రం నీటిసరఫరాఏర్పాటు ఉన్నది. మిగతాఆరు చ. మైళ్ళు అసలుఏర్పాటులేదు. గొట్టాలుకూడాలేవు గతసమావేశంలోతప్పకుండా విజయవాడ అంతటికి సమృద్ధిగా నీటిసరఫరా చేయిస్తామని, headquarters worksలో 80 లక్షల గ్యాలన్లు నీరు supply అవుతుందని చెప్పినారు. కాని తీరా పరిశీలించేటప్పటికి, 19 లక్షలకు పడిపోయిందన్నమాట. అలాగే క్రిష్ణా లంక pilot schemes ఉన్నాయి. అది 70 లక్షలు గ్యాలన్లు నీరు supply చేస్తుందని నిపుణులతో అంచనావేయబడి 9 లక్షలకే పడిపోయిందన్నమాట. అలాగే river bedలో వేసినటువంటి tube wells కూడా 9,10 గ్యాలన్లు మాత్రమే నీరు supply చేస్తున్నాయి. ఈ మొత్తం నీటి సరఫరా చూచినట్లయితే, పాత సరఫరా కంటే, పాత ఉత్పత్తికంటే మించి మాత్రం లేదు. అందువల్ల బెజవాడ పట్టణంలో ఉన్నటువంటి 3 లక్షల జనాభాకు కనీసం 60 లక్షల గ్యాలన్లు కావలసినది, 80లక్షలకు మించనటువంటి దుస్థితి ఉన్నది. అందువల్ల అక్కడ చాలాతీవ్రంగా వ్యాధులు వ్యాపిస్తూన్నాయంటే, నీటి సరఫరా అనేది ఇంతగా దెబ్బ తినడమే దానికి కారణం. అందువల్ల విజయవాడలోనే కాకుండా, అన్ని ప్రాంతాలలోను ఈ నీటిసరఫరా విషయంలో ప్రత్యేకమైన జాగ్రత్త తీసుకోవాలని మనవిచేస్తూ విరమించు కొంటున్నాను.

శ్రీ పి గున్నయ్య (కొత్తూరు): అధ్యక్షా, ఈ డిమాండ్ నేను బలపరుస్తూ కొన్ని విషయాలు తమద్వారా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. శ్రీ కాకుళంజిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఇంతవరకు హాస్పటల్‌ను కట్టనందుకు చాలా విచారిస్తున్నాను, శ్రీకాకుళం జిల్లానుండి రోగులు విశాఖపట్నం రావటానికి చాలా కష్టంగా ఉంది. విశాఖపట్నం హాస్పటల్‌లో తగిన వసతులు, మంచాలు లేక ఆ రోగులను జాయిన్ చేసుకోవటంలేదు. శ్రీకాకుళంజిల్లా హెడ్ క్వార్టర్స్‌లో 400 మంచాలతో వెంటనే హాస్పటల్ ఏర్పాటుచేస్తారని ఆశిస్తున్నాను. తాలుకా హెడ్ క్వార్టర్స్‌లోగల హాస్పటల్స్‌లో తగినన్ని మంచాలుతేవు. కనీసం వంద మంచాలతో తాలుకా హెడ్ క్వార్టర్స్‌లో హాస్పటల్స్ ఏర్పాటుచేస్తారని ఆశిస్తున్నాను. కొత్తూరులో హాస్పటల్ ఇంతవరకులేదు. అక్కడ సమితిఏర్పడి రెండు సంవత్సరాలైనది. ఇంతవరకు అక్కడ హాస్పటల్ లేదు, అక్కడి సమితికి తగినంత డబ్బుఇచ్చి అక్కడ హాస్పటల్ ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను, ఇనుమండ్లలో హాస్పటల్‌లో ఐదారు మంచాలు మాత్రమే ఉన్నవి. అక్కడ బోదకాలు, మలేరియా జ్వరాలు ఎక్కువగా వస్తున్నవి. కాబట్టి ఇనుమండ్లహాస్పటల్‌లో మంచాలసంఖ్యను 50 వరకుఅయినా పెంచి, యీబోదకాలు వారికి ఎక్కువగామందులు సప్లయిచేసే ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. పార్వతీ

పురంలో పెద్దడివిజనల్ హాస్పటల్ ఉంది. అక్కడ ఎక్స్‌రే ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వంవారికి రెండేళ్ల క్రిందట వ్రాయబడింది. కాని అది ఇంతవరకు శాంక్షన్ కాలేదు, అందువల్ల అక్కడరోగులు, ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. అక్కడ ఎక్సరే ఏర్పాటుచేసి, తగిన సౌకర్యాలు కలుగజేయవలెనని కోరుతున్నాను. కుక్క కఱచినవారికి మందులు దొరకటంలేదు. కుక్క కఱచినపుడు మద్రాసుకు వైర్ ఇచ్చి మందులుతెచ్చేసరికి పేషంట్స్ చచ్చిపోతున్నారు. కనుక, విశాఖపట్నం, విజయవాడ లాంటి పట్టణాలలో యీ కుక్కకాటుకు మందులు నిలవచేసి, కుక్క కఱచిన రెండు మూడు రోజులలోనే ఇంజక్షన్స్ ఇచ్చే ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను. పెద్ద పెద్ద హాస్పటల్స్‌లో ఆరోగ్యం వైద్యం కొరకు భాగ్యవంతులకే స్థానం దొరుకుతున్నది. పేదవారికి తగిన సౌకర్యాలులేవు. పేదవారికి హెచ్చు వైద్య సౌకర్యాలు కలిగించ వలసిందిగా కోరుతూ ప్రతి బ్లాకులో తప్పనిసరిగా ఒక హాస్పటల్ ఏర్పాటుచేయా అని ప్రార్థిస్తున్నాను. ప్రభుత్వం హెచ్చుగా గ్రామీణ హాస్పటల్స్ ఏర్పాటుచేయా లనికోరుతూ, నాకీ అవకాశం ఇచ్చిన తమకు నా హృదయ పూర్వకవందనాలర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అధ్యక్షా, హెల్త్‌డిపార్ట్‌మెంట్, మెడికల్ డిపార్టుమెంట్ మెర్జ్ చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నట్లు గుసగుసలు వినబడు తున్నవి. ఆ రెండూ మెర్జుచేస్తే చాలా నష్టం వస్తుందని మనవిచేస్తున్నాను, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ తరఫున మణిగారు—అనే ఒక ఆఫీసర్ ఇక్కడకు వచ్చినపుడు "Health Officer should therefore be independent of the District Civil Surgeon in order to discharge his duties unaffected." అని చెప్పారు ఈ రెండుకూడ కలిపివుంచటం చాలా పొరపాటు అవుతుంది. విడివిడిగా అవి ఉంటేనే కొంత బాగుంటుంది. ఇదివరకు మద్రాసులో మొట్టమొదట కలిపివున్నా తర్వాత మార్చారు. కాబట్టి మన ప్రభుత్వం ఆ రెండూ మెర్జు చేయకూడదని మనవిచేస్తు న్నాను. ఆ రెండూ మర్జ్ చేస్తే, ఆ సర్వీసెస్‌లో మధ్యలో ఉన్నవారిని మేనిప్లేట్ చేసి, సముద్రంలో పారేసి ఒక దరికి చేర్చని పరిస్థితి ఏర్పడుతుంది. ఏ సర్వీసులో ఉన్నవారిని ఆ సర్వీసులో బ్రతకటానికి అవకాశం ఇవ్వాలి, అందువల్ల ఆ రెండును మర్జ్ చేయవద్దని కోరుతున్నాను. మనం దాదాపు 78 లక్షలనుండి 287 లక్షలవరకు హెల్త్‌లో—186 లక్షలనుండి 578 లక్షలవరకు మెడికల్‌లో—ఖర్చుచేస్తున్నాము. ఇందుకు మనం దిగులుపడ నక్కరలేదుగాని, ఇంతడబ్బు మనం ఖర్చుపెట్టి చేస్తున్న ఎక్విప్‌మెంట్ అంతా ఎవరికి ఉపయోగపడుతున్నది: అది ధనవంతులకు మాత్రమే ఉపయోగపడుతున్నది. బీదవారికి, సామాన్యుడికి ఉపయోగపడటంలేదు. ధనవంతుడు స్వర్గానికి పోయేదానికన్నా, ఒంటె సూదిలోగుండా పోవటం తేలిక అని ఏసుక్రీస్తు

చెప్పాడు. హాస్పటల్స్‌లో పేదవారికి సీటు దొరకాలంటే చాలా కష్టమవుతున్నది. డాక్టర్స్ ప్రయివేటు ప్రాక్టీస్ ఉన్నందువల్ల, డాక్టర్స్ ఇంటికిపోయి డబ్బు ఇస్తే, హాస్పటల్‌లో ఎడ్మిషన్ దొరుకుతున్నది. అది అరికట్టకపోతే లాభంలేదు. ఈసోషల్ వెల్‌ఫేర్ స్టేట్‌లో ప్రభుత్వం యీ హాస్పటల్స్‌కు ఎంతోడబ్బు ఖర్చుపెడుతున్నది కేవలం కొందరు వ్యక్తులకోసం కాదనేది దృష్టిలో పెట్టుకోవాలి. హెల్త్ డిపార్టు మెంట్ హెల్త్‌కితప్ప, తక్కినవాటికి పనికివస్తున్నది. హెల్త్ డిపార్టుమెంటు పనిచేయటంలేదుగాని, అక్కడ డైరక్టర్స్ సంఖ్య మాత్రం బాగా పెరిగింది, ఎక్కడపడితే అక్కడ డైరక్టర్స్. ఇదివరకు ముగ్గురు డైరక్టర్స్ ఉండేవారు. ఇప్పుడు ఎక్కడ పడితే అక్కడ డైరక్టర్స్. ఒక్కొక్కరికి రెండు మూడు కుటుంబాలు ఉంటాయి. ఒకపూట ఒక వూళ్ళోఉంటే, మరోపూట ఇంకో ఊళ్లో ఉంటారు. అసిస్టెంట్, డిప్యూటీ డైరక్టర్స్ ఆరుగురు ఉన్నారు. మద్రాసులో ముగ్గురితో పనిచేస్తున్నప్పుడు ఇక్కడ ముగ్గురితో ఎందుకు నడవదు? ఇందులో డైరక్టర్స్ ఎక్కువైన తర్వాత ఎపడమిక్స్ కూడ ఎక్కువైనవి. దానిని కంట్రోలుచేసే కెపాసిటీ ఆ డిపార్ట్‌మెంట్‌కు పోయింది. హెల్త్‌డిపార్టుమెంట్ క్రింద అనేక సెక్షన్స్—యీ అంటువ్యాధుల నిర్మూలనకు—ఏర్పాటుచేసి, వాటికి కావలసినంత డబ్బు ఇస్తున్నారు. ఆ డబ్బు అంతా కంటిన్‌జెన్సీ క్రింద హెల్త్ ఆఫీసర్స్ కాజేయటం చాలా విషాదకరమైన విషయము. ఆ డబ్బు ప్రజలకు ఉపయోగపడటంలేదు. అందులో చిన్న చిన్న కుర్రవాళ్ళను తమ ఇష్టం వచ్చినపుడు వేస్తూఉంటారు. ఇష్టంలేనప్పుడు వారిని తీసివేయటం జరుగుతున్నది. దానిని అరికట్టవలసి ఉంది. ఆయుర్వేదం గురించి నేను మనవిచేయాలి. ఆ స్టూడెంట్స్‌కు మూడు సంవత్సరాల కోర్సుపెట్టండి. లేదా పూర్తిగా రద్దుచేయండి. అది ఎటర్నల్ యుద్ధంక్రింద ఉన్నది. వాళ్ళమీద గవర్నమెంట్‌కు ఎందుకు దయరాదో నాకు తెలియదు. రూరల్ డిస్పెన్సరీస్ ప్రొవెన్షలైజ్ చేశామన్నారు. కాని ఇంత వరకు వారి సర్వీసు రెగ్యులరైజ్ చేసి జీతాలు పెంచలేదు. వీరికి మందులు కావాలంటే తెలంగాణా ఏరియాకు హైదరాబాద్‌లో కొనమన్నారు. ఆంధ్ర ఏరియాకు మద్రాసులో కొనమన్నారు. మద్రాసుకు బదులు బెజవాడలో పెట్టండి. మద్రాసు నుండి మనకు మందులు 8,9 నెలలకుగాని సప్లయి కావటంలేదు. ఇది అరికట్టవలసిన అవసరం ఉన్నది. రూరల్ హెల్త్ సెంటర్స్ ఉన్నవి. దానిలో, హెల్త్ మెడిసిన్ అంతా కలిపారు. అందువల్ల ఒక దుస్థితి ఏర్పడింది. రూరల్ డిస్పెన్సరీస్‌లోకూడ తాలుకా డిస్పెన్సరీస్‌లో ఉన్న డాక్టర్స్‌ను వేస్తున్నారు. వారు అక్కడికిపోతే జనం ఉండరు. ఇక్కడ జనం ఉంటే, డాక్టర్ హాజర్‌లో ఉండడు. ఇది చాలా ప్రమాదంగా ఉంది. ఆయుర్వేదంలో—రూరల్ హెల్త్ సెంటర్స్‌కు వెంటనే డబ్బు ఇప్పించాలి. ప్రభుత్వం ముఖ్యంగా గవర్నమెంట్ డాక్టర్స్‌కు ప్రయివేట్ ప్రాక్టీసు లేకుండా చేయకపోతే లాభంలేదు తుయ వైద్యం గురించి చెప్పాలి. తుయ హాస్ప

టల్స్ పెట్టారు. అందులో చేరటానికి ఎప్పుడు ప్రెయారిటీ వస్తుందో తెలియదు. ఒక నెలకన్నా ఎక్కువగా పేషంట్స్‌ను హాస్పటల్‌లో ఉంచటంలేదు. ఎక్కువమంది రోగులు వస్తున్నారుగనుక, ఒక నెల మాత్రమే ఉంచుతున్నామంటున్నారు. ఆ రోగులు నెలరోజులు అక్కడ ఉండేటప్పటికి కొంత బాగుపడితే, మళ్ళీ వారు ఇంటికి వెళ్ళిపోగానే—వారి రోగం మళ్ళీ మొదటికి వస్తున్నది. మనం వారికి హాస్పటల్‌లో చేసినదంతా దుర్వినియోగం అవుతున్నది. ఈ రెండు డిపార్ట్‌మెంట్స్ సక్రమమైన విధానంలో నడవటంలేదు. నెపోటిజమ్ ఎక్కువగా ఉంది. హెల్త్ డిపార్టుమెంట్‌లో డైరక్టర్స్‌సంఖ్య ఎక్కువయిందిగాని పనిమాత్రం జరగటంలేదు. ఇచ్చిన డబ్బు అంతా ఉద్యోగస్థులకు ఖర్చవుతున్నది. మెడికల్ సర్వీసులో ఉద్యోగస్థులను ఎప్పుడూ లెక్కకట్టటంలేదు. అది నేషనల్ బిల్డింగ్ సర్వీసుగనుక, అందులో ఉద్యోగస్థులసంఖ్య పెరిగినా ఫరవాలేదు. కాని వాళ్లవల్ల జరుగుతున్న పనిలేదు. వాళ్లలో వాళ్ళు తప్పుడులెఖ్ఖలువేసి, బిల్స్ తప్పులువేసి, గుమాస్తాలు వ్రాయకపోతే వాళ్లను పీడిపించి, డబ్బుసంపాదిస్తున్నారు. వీరికి అనేకమైన జీప్స్ఇచ్చారు. ఆ జీప్స్ రోగులకు ఉపయోగపడటంలేదు. వారికి, వారి బంధువులకు ఎక్కడపడితే అక్కడ తిరగటానికి ఉపయోగ పడుతున్నవి. ఇక్కడ దుర్వినియోగ మవుతున్నన్ని జీపులు, మరెక్కడా లేవు. వారికి జీపులు ఇవ్వటం ఆపితే మంచిదేమోననికూడ అనుకొంటున్నాను. Rural areas కు వాళ్లు ఎక్కడికి వెళ్ళడంలేదు. వాళ్లందరికి జీప్స్ తీసివేయమని చెపుతున్నాను. ఇవ్వాళ్టిరోజున epidemics ను ఎందువల్ల ఆపలేదు. ప్రభుత్వ విధానంలోనే తప్పు ఉన్నది. కేంద్రప్రభుత్వం చెప్పిన నిర్ణయానికి, వీళ్ల నిర్ణయానికి అందుకునే స్థితిలో లేక అధ్వాన్నపు రాజ్యం మనం నడిపిస్తున్నాము. ప్రతివాడిదగ్గర తన్ని వసూలు చేస్తున్నాము. National Development కోసం బలవంతంచేసి వసూలు చేస్తున్నాము. వాళ్లు యిచ్చేటప్పుడు, బాధపడేటప్పుడు కాదని అనలేకపోయినాము. కాని దాని returns వారికి రావడంలేదు. ఉన్నవాటిలోకి పెద్ద service ప్రభుత్వానికి highest prestige వచ్చేది Health and Medical Service. ఆస్పత్రికి పోతే జబ్బుతో వచ్చావా నాయనా, నీకు మందు యిస్తాను అంటే-గవర్నమెంటు మనుష్యులకు తప్ప ఎవరికి ఓటు యివ్వరు. మేము ఓడిపోవలసివస్తుంది. ఇవ్వాళ మా బలం అంతా, ఆస్పత్రిలోకి పోతే ప్రభుత్వం చేసే abuse అంతా opposition కు బలం. అందువల్ల ఆ service ను సక్రమంగా చేయాలి, హోమ్యోపతి, అలోపతి, ఖేచరోపతి, యివన్నీ ఉన్నాయి. అవి Step mother attitude తో చూస్తున్నారో యింకేమి చేస్తున్నారో తెలియదు. వాటికి funds యిప్పించాలి. మంత్రిగారు ఒకరోజు మాట్లాడుతూ ప్రకృతి వైద్యం గురించి చాల నిరసనగా మాట్లాడారు. మనం బాగా బలిసి-బలిసి ఆఖరకు blood pressure తోనో, heart failure తోనో చస్తున్నాము. వాళ్ళు దానితో చావరు. క్రానిక్ patients కు ఈ treatments

పనిచేస్తాయి, Day to day patients కు పనిచేస్తాయి. దీనిమీద డబ్బు ఎక్కువచేసి నట్లయితే మేము సంతోషిస్తాము. మీకు thanks చెపుతూ విరమిస్తున్నాను.

శ్రీ పేట బాపయ్య (తిరువూరు) : అధ్యక్షా మహాశయా, వైద్య ఆరోగ్యశాఖా మాత్యులవారు ప్రవేశపెట్టిన ఈ demands ను నేను బలపరుస్తున్నాను. ప్రభుత్వం వారు ఈ రెండు శాఖలలో చాల శ్రద్ధాసక్తులతో పనిచేస్తున్నారు అనేదానికి ఏమాత్రం సందేహంలేదు. అయితే మన జనాభా పెరుగుదల, రోగాల పెరుగుదల వల్ల దానితో competition జరగడంలేదు గాని చాల శ్రద్ధగా పని చేస్తున్నారు. ఈ రోజులలోకూడ ప్రసూతి కేసులలో నులకమంచంమీద patients ను పెట్టి పైన దుప్పటివేసి 20 మైళ్ళు, 30 మైళ్ళ దూరంలో ఉన్న ఆస్పత్రులకు తీసుకువెళ్ళే దృశ్యం కనబడుతున్నది. చాల విచారకరమైన విషయం. అక్కడక్కడ గ్రామాలలో rural dispensaries ఉన్నాయి కాని ఆ dispensaries లో ఇటువంటి సౌకర్య ములు ఎక్కువ లేవు. Rural dispensaries లో పనిచేసే doctors contract basis మీద పనులు చేస్తున్నారు. అందుకొరకు revised pay scales కూడ rural dispensaries లో పనిచేసే doctors కు లభ్యం కావడంలేదు. వారు సక్రమంగా పనిచేయడానికి అవకాశం లేకుండా ఉన్నది. ఇప్పుడు వున్న rural dispensaries అన్నీ regular dispensaries చేసి అక్కడ పనిచేసే ఉద్యోగస్థులకు, Finance department అంగీకరించినటువంటి revised pay scales apply అయ్యేటట్లు చేస్తే వారు బాగా పని చేయడానికి అవకాశం వుంటుంది. ప్రసూతికేసులు మొదలైన వన్నీ వారే చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ విషయం చూడవలసిందని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. నా నియోజకవర్గం తిరువూరు. తిరువూరు తాలూకా headquarters. అక్కడ యిదివరకు Local Board dispensary ఉన్నది. Blocks వచ్చిన తరువాత Local Board Dispensaries ను up grade చేసి Primary Health Centre చేశారు. ఆ Primary Health Centre లో రోజుకు 60, 70 మంది inpatients, 200, 250 మంది out patients ఉంటారు. ఈ Primary health centre లో యింతమంది out patients వుండడంవల్ల సరైనటువంటి మందులు లభించడంలేదు. ఈ Centre కు నెలకు 500 రూపాయలు మందులకు యిస్తారు. అది చాలడంలేదు. ప్రభుత్వంవారు తాలూకా headquarters hospitals నన్నిటిని గవర్నమెంటు తీసుకుంటుందని చెప్పారు. ఆ విధంగా చాల headquarters hospitals గవర్నమెంటు తీసుకున్నది, అదేవిధంగా తిరువూరు headquarters hospital కూడ తీసుకుంటే అక్కడ వుండే primary health centre ను యింకోచోటికి మార్చుకోడానికి అవకాశం వుంటుంది. దానివల్ల రెండు విధాల ఆ ప్రాంతానికి అవకాశం కలుగుతుంది. కాబట్టి ఆ ఆస్పత్రిని గవర్నమెంటు

తీసుకోవలసిందని నేను కోరుతున్నాను. తాలూకా headquarters hospital లో X-Ray plant తప్పకుండా ఉండాలి. మాకు దగ్గరలో విజయవాడలో ఒక్కచోట మాత్రమే X-Ray plant ఉన్నది. ఆ డివిజన్ లో యింకెక్కడ X-Ray plant లేదు. అది 50 మైళ్ళు, 60 మైళ్ళు దూరం. అంతదూరం వెళ్ళాలంటే చాల బాధకరమైన విషయం. ప్రతి తాలూకా headquarters hospital లో కూడ తప్పకుండా X-Ray plant పెట్టవలసిందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పిచ్చికుక్కలవల్లవచ్చే జబ్బులనుగురించి పోతరాజుగారు యింకా చాలమంది చెప్పారు. దానికి injections యివ్వాలి. ప్రతి తాలూకా headquarters hospital లో ఆ మందులు యిచ్చే, ఏర్పాటు చేస్తే ప్రజలకు చాలా సౌకర్యంగా ఉంటుంది, అది చూడవలసిందని మనవి చేస్తున్నాను. భయంకరమైన వ్యాధి Cancer వ్యాధి. Cancer వ్యాధికి treatment మన రాష్ట్రంలో Hyderabad లో ఉన్నది. ప్రతివారు Hyderabad కు రావాలి. వస్తే యిక్కడకూడ patients కు admission దొరకడంలేదు. ఇటువంటి పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి గుంటూరులో పెద్ద hospital ఉన్నది. అక్కడకూడ ఒక Cancer Block ఏర్పాటు చేసినట్లయితే సౌకర్యంగా ఉంటుంది. అది ఆలోచించవలసిందని కోరుతున్నాను. T. B. patients కు ఎఱ్ఱగడ్డ ఆస్పత్రిలోనే ఎక్కువ బాగా ఉంటుంది. మంచి treatment జరుగుతుంది. రెండవది, యిక్కడకు వచ్చినవారికి తప్పకుండా నయం అవుతుంది అనే వదంతి రాష్ట్రమంతటా వ్యాపించి యున్నది. అందుచేత చాల దూరగ్రామాలనుంచి యిక్కడికి వస్తున్నారు. ఇక్కడ admission దొరకడంలేదు. Admission కు Board ఏదో ఉన్నది అంటున్నారు. ఆ Board లో పెట్టి తీర్మానం చేయాలి. అయితే వింటూ ఉన్నది ఏమిటంటే beds ఉన్నాయి. ఉన్నప్పటికి admit చేసుకోవడం లేదని చెపుతున్నారు. ఈ విషయంలో ముఖ్యంగా మంత్రిగారు ఆలోచించాలి. మంగళగిరిలో ఆస్పత్రి ఉన్నది. అక్కడ ఆహార పదార్థాలు, అవన్నీ సరిగా supply కావు. ఇక్కడే మమ్మల్ని పెట్టండి. Admission దొరికే అవకాశం కలుగజేయండి అని సామాన్యంగా అసెంబ్లీ సభ్యులము, మేము యిక్కడ ఉన్నాము కాబట్టి మా చుట్టూ తిరుగుతూ ఉంటారు. మేము మంత్రిగారికి represent చేస్తూ వుంటాము. ఇంకా కొన్ని beds increase చేసి ఎక్కువమందికి అవకాశం కలిగిస్తే, ఈ వాతావరణం బాగా ఉండి, దీనికి బాగా ఉపయోగపడుతుందని మంత్రిగారికి మనవిచేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ వి. వి. ఎల్. నారాయణ (ఒంగోలు) : అధ్యక్షా, ప్రజారోగ్య పద్దుపైన తమ ఉద్దేశ్యం చెపుతూ నిన్న ఏలుపురు సభ్యులు మాట్లాడారు. మన శక్తికొలది చేస్తున్నాం అనే మాటలో ఎటువంటి అబద్ధంలేదు. మన శక్తికొలది దేశాన్ని

ఆరోగ్యస్థితికి తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నాము. ఇక్కడ ఇచ్చిన figuresను బట్టి చాల అభివృద్ధి అయిందని చెప్పడం చాల పొరపాటు అని చెపుతున్నాను. 1956 నుంచి 1962 వరకు రు. 185 లక్షలనుంచి రు. 575 లక్షలకు వైద్యశాఖలో మనం demand ఎక్కువ చేశాము కాబట్టి చాల అభివృద్ధిచెందినాము అని డాక్టర్ చల పతిరావుగారు చెప్పినందుకు చాల చింతిస్తున్నాను. ఆ రోజున 0-4-0 అమ్మే సోడా బై కార్బన్ ఈనాడు రు 0-12-0 అమ్ముతున్నది. ఈ figures నుబట్టి మనదేశంలో ఉన్న ఆరోగ్యస్థాయి పెరుగుతోంది అని చెప్పడం చాల పొరపాటు. గవర్నమెంటు మందులకు డబ్బు ఖర్చుపెట్టి వ్యాధులన్నీ నయం చేసినట్లయితే పోనుపోను ఖర్చు పెరుగుతుంది. ఒక స్థాయికి వచ్చిన తరువాత ఖర్చు పూర్తిగా తగ్గిపోతుంది. ఎప్పుడు ఖర్చు తగ్గుతుందో అప్పుడు ప్రభుత్వం బాగా చేసినదనుకోవాలి. కాని ఖర్చు పెరిగేటప్పుడు ప్రభుత్వం బాగా చేస్తున్నది, ప్రజలంతా సుఖంగా ఉన్నారు అని చెప్పడం పొరపాటు అని చెప్పుతున్నాను. ఆస్పత్రులు చాల అయినాయి. 10 వేల మందికి ఒక డాక్టరు వున్నాడు. 85 వేలమందికి ఒక ఆస్పత్రి వున్నదని చెప్పుకుంటు న్నాము, నిజమే. ఉన్నాయి. "అంగట్లో అన్నీ వున్నాయి, అల్లుడి నోట్లో శని" అన్నట్లు వున్నాయి. ఇన్ని ఆస్పత్రులు వున్నందువలన ప్రజలకు ఏమాత్రం సహా యం చేయగలుగుతున్నాము? బ్లాకులలో ఆస్పత్రి కట్టాము. 10 వేలమందికి ఒక డాక్టరు వున్నప్పుడు 85 వేలమందికి కట్టిన ఆస్పత్రిలో డాక్టరు లేకపోవడానికి కారణం ఏమిటి? దీనిలో లోపాలు వున్నాయి. అలాంటి లోపాలు వున్నప్పుడు వాటిని సక్రమ పద్ధతిలో దిద్దుకోవాలి. ఈ ఆరోగ్య పద్దును వ్యతిరేకించడం బలపరచడం అని కాదు. ఇది ఒక Red Cross సంస్థగా భావించి అందరము కలిసి చేసిన తప్పులు గాని, పొరపాట్లుగాని దిద్దుకొని పరకంగా సేవచేయగలుగుతాము అనే విషయం చూచుకోవాలి. ఈ సంవత్సరం అంటువ్యాధులతో చాలా బాధపడ్డాము. చాలా తీవ్రంగా యివి వ్యాపించాయనే విషయం అందరికీ తెలుసు. కలరావ్యాధికి సంబం ధించి ప్రభుత్వంవారిచ్చిన స్టేటుమెంటు చాలా శోచనీయ పరిస్థితిలో వున్నది. దీని విషయంలో తగు చర్యలు ఎవరూ తీసుకొనలేదని చెప్పవలసి వున్నది. మైసూరు రాష్ట్రంనుండి వస్తూన్న కొన్ని నదుల నీరు మంచిదికాదు. ఆ నదులలోని నీరు త్రాగడంవలన యీ వ్యాధి వస్తున్నదని చెబుతున్నారు. అంతేగాక ప్రతి మూడు సంవత్సరాలకొకసారి యీ వ్యాధి వస్తున్నదనికూడ చెప్పారు. నదులనుండి వస్తున్న ఆ నీటిని త్రాగకూడదని, ఆనీరు చాలా ప్రమాదకరమైనదని ప్రజలకు తెలియజెప్ప డానికి ప్రభుత్వం ఎప్పుడైనా ప్రయత్నించిందా, అటువంటి కార్యక్రమమేమీ అమలు జరపలేదు. ఈ విషయంలో ప్రభుత్వం చాలా పొరపాటు చేసినట్లుగా ఒప్పు కోవలసివుంటుందని చెబుతున్నాను. అంతేగాక, మరొక విషయంకూడా చెబు తున్నారు. కలరా తగిలినప్పుడు ప్రజలు ఒకచోటనుండి మరొకచోటికి పారిపోతు

న్నారు. దానివలన కొంత యీ వ్యాధి ప్రబలుతున్నట్లుగా చెప్పారు. అసలు మన విధానంలోనే తప్పు వున్నదని మనవి జేస్తున్నాను. వారెందువలన పారిపోతున్నారు, అందుకు ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నది, దీనికి సంబంధించి స్టాఫ్ ఏమీ లేదు. వ్యాధి రావడంతో హెల్తు డిపార్టుమెంటులో మందులలో నీళ్ళు కలపడం తప్ప యింకొకపని చేయడానికి సర్వీలియన్ స్టాఫ్ లేదు. ఇతర దేశాలలో ఒక వ్యాధి సోకగానే ప్రత్యేకంగా కాంటాక్ట్ సర్వీసెస్ స్టాఫ్ ఆ యా గ్రామాలకువెళ్ళి అక్కడి ప్రజల, ఇతర డాక్టర్ల సహకారంతో ఎవరెవరికి ఆవ్యాధి సోకిందో, గమనించి అక్కడనే దానిని కంట్రోలు చేయడానికి చర్యలు తీసుకుంటారు. ఈవిధమైన దృష్టితోనే మనం ఇక్కడ ఆలోచించలేదని మనవి జేస్తున్నాను. మరొక చిన్నవిషయం. 1961లో బెడ్ బోర్డు ఏరియాలో స్మాల్ పాక్స్ కేసు ఒకటి హాస్పిటల్ లో వస్తే దానికొరకు ఒక వారంలోగా ఈ స్టాఫ్ అంతా వెళ్ళి 2500 మందికి వాక్సిన్ చేశారట. ఈవిధంగా వెను వెంటనే ఆ వ్యాధిని కంట్రోలుచేయడానికి వారు చర్యలు తీసుకుంటున్నారు. అంతే గాక, కలరాను కంట్రోలుచేయాలంటే వాక్సిన్ ప్రూఫుకాదు. ఇనాక్యులేషన్ కూడ ప్రూఫ్ కాదు. ఇంత జనాభావున్న హైదరాబాదులో ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయ్ చేస్తున్నారా, యిస్తూంటే హైదరాబాద్ లో కలరా రావడంలేదా, అంటే దానికి గల ముఖ్యకారణం ఏమిటి? కారణాలను పరిశీలించడానికి ఎప్పుడైనా ప్రయత్నించారా, లేదు. అందుకు ఏమీ ప్రయత్నించలేదు. మన మీవ్యాధిని ఆపలేకపోయినాము. ఈ విషయంలో మనం చాలా అనుభవం గడించాము కాబట్టి యికముందైనా యీ విషయాలను గుర్తించి సక్రమ పద్ధతిలో చర్యలు తీసుకోవలసిందిగా మనవి జేస్తున్నాను. అలాగే వాక్సిన్ యివ్వడంలోకూడా కొన్ని ముఖ్యమైన విషయాలను గమనించాలి. ప్రైమరీ వాక్సిన్ కంపల్సరీ చేశాము. అంతేగాని, సెకండరీ వాక్సిన్ కంపల్సరీ చేయలేదు. దీనివలన యీ స్కీము ఏవిధంగా జయప్రదం అవుతుంది? దీనిని గమనించాలి. సెకండరీ వాక్సిన్‌ను కంపల్సరీ చేయకపోవడంవలన యీ స్కీము ఎంతమాత్రం జయప్రదం కాదని మరొకసారి మనవి జేస్తున్నాను. తరువాత, ఒకసారి యీ వాక్సిన్ యిచ్చినతరువాత అది అయిదు సంవత్సరాల వరకు యిమ్యూనిటీవుంటుంది. అయిదు సంవత్సరాలు దాటినతరువాత తిరిగి చాలా వుధృతంగా వస్తుంది. అప్పుడు ఆ వ్యక్తి చనిపోవడంకూడా జరుగుతుంది. అందువలన సెకండరీ వాక్సిన్‌గనుక వేసినట్లయితే ఇది సక్సెస్‌ఫుల్ కావడానికి అవకాశం వుంటుంది. ఇది వాలంటరీ చేయడంవలన ఎవరు ముందుకు రారని మనవి జేస్తున్నాను. దీనిని ప్రత్యేకంగా గమనించవలసిందని చెబుతున్నాను. తరువాత, పొంగకపోతే యిమ్యూనటీ అనుకోవచ్చు కాని అది సరికాదు. రెండుసందర్భాలలో యీవిధంగా జరుగవచ్చు. ఒకటి పొరబాటుగా చేసినప్పుడు, రెండు అది సరియైన వాక్సిన్ కానప్పుడు. అందువలన పొంగింది, లేనిదీ గమనించడానికి సర్వీలియన్ స్టాఫ్ అవసరం.

వారు వెళ్ళి పరిశీలించాలి. సాధారణంగా ప్రైమరీ వాక్సినేషన్‌లో 3% failures వుంటాయి. సెకెండరీ వాక్సినేషన్‌లో 8% failures వుంటాయి. కనుక ఈ రెంటినీ మనం కంపల్సరీచేస్తేతప్ప యీ అంటువ్యాధులను అరికట్టలేమని మనవి చేస్తున్నాను.

ఇంక క్షయవ్యాధిగూర్చి చెప్పవలసివుంది. Statementలో లక్షమంది అన్నారు. ఇది సరియైన అంకె కాదని ప్రభుత్వంలో వున్నవారికి కూడా తెలును. నేషనల్ శాంపుల్ సర్వేవారు చేసిన పరిశీలనబట్టి 2.5% వరకు యీ వ్యాధి వున్నదని తేలింది. మంగళగిరి శానిటోరియంలో సర్వే జరిపితే 5% వున్నట్లుగా తేలింది. 1962 జులై 21న ఢిల్లీలో సర్వే కమిటీవారు లెక్కలుతీస్తే గవర్నమెంటు హాస్పిటల్సులో 800 అని వుంటే బయట 5 వేలకుపైగా వున్నట్లుగా తేలింది. లెక్కలు యీ విధంగా వున్నాయి. మన రాష్ట్రంలోనే దాదాపు 5,6 లక్షల టి. బి. పేషెంట్సు వున్నారు. హాస్పిటల్సులో కొద్ది పడకలు ఎక్కువ చేసినందువలన యీ సమస్యను మనం పరిష్కరించలేము. డామిసైల్ పద్ధతిగానే యీ విషయంలో కూడా మనం అవలంబించవలసి వుంటుంది. ఇది మన దేశానికి మంచిది. బి. జి. సి. వాక్సిన్ వేస్తున్నా మంటున్నారు. ఇది చాలా వింత అయిన విషయం.

Dr. Muller has done a highly commendable research work carried out under the joint auspices of W. H. O. and the Indian Medical Research Council at U. N. C. Sanatorium of Madanapalli. He has done survey.

బి. సి. జి. వేక్సినేషను కొంతమందికి యిచ్చారు, కొంతమందికి యివ్వకుండా వుంచారు. కొన్ని సంవత్సరాలైన తరువాత వారిలో ఎంతమందికి టి. బి. వుందని సర్వే చేశారు. బి. సి. జి. యివ్వబడిన వారిలోనే టి. బి. ఎక్కువగా ఉంది. ఇవ్వబడని వారిలో తక్కువగానే వుంది. ఈ సిద్ధాంతాన్ని వారు ఎప్పుడో వెలిబుచ్చారు. మనవారు యిప్పుడు దానిని బైటపెట్టకుండా ఇండియాలో ప్రిపేరయ్యే వాక్సీను పూర్ క్వాలిటీది అని చెప్పారు. అది తెలుసుకోకుండా, బి. సి. జి. వాక్సినేషనుకు చేసిన ఖర్చంతా వృధా అయిపోయిందనే చెప్పవలసి వుంటుంది. ఈ విషయం వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషను బులెటిన్ 1956-60 లో కూడ వున్నది. డామిసిలరీ ట్రీట్‌మెంటు వుంది. ట్విన్ సిటీలలో యిస్తున్నాము. ఇది ఇంటికి వెళ్ళి, మందులిచ్చే విధానం. అసలు టి. బి. కి మూడు మందులున్నాయి. స్ట్రెప్టోమైసిన్, పి. ఐ. ఎస్. మరియు ఐ. ఎన్. ఎస్. అనేవి మూడు డ్రగ్స్. డబ్బులేదనే వుద్దేశంతో వీటిలో ఏదో ఒక మందు యిస్తున్నాము. సిద్ధాంతం ప్రకారం ఏ రెండు మందులైనా

యి స్టేబ్లడ్ వెసిసరిన్ రాకుండా వుంటుంది. ఒక మందు మాత్రమే వాడితే బ్లడ్ వెసిసరిస్ వస్తుంది, అని తేల్చారు. ఒక డ్రగ్ యిచ్చిన వారిలోని బాక్టీరియాలోని పది పర్సెంటు డ్రగ్ రెసిస్టెన్స్ పవర్ గలిగి, యీ మందు పనిచేయక ఆ క్షయవ్యాధి క్రిములు చావకుండా వుంటున్నాయి. మిగిలిన బాక్టీరియామీద ఏ మందులు వాడినా పనిచేయవు. ఇలాంటి వారినుంచి యీ వ్యాధి యితరులకు సోకితే ఇక వారికి అసలు మందే లేదన్నమాట. డామిసిలరీ ట్రీట్‌మెంటులో ఒక డ్రగ్ మాత్రమే వాడుతున్నారని తెలుస్తోంది. ఇది చాల ప్రమాదకరమైనటు వంటిది. అందువల్ల రెండు మందులుకూడ వాడాలని మనవి చేస్తున్నాను. "There is a State Medical Research Council which channels research in assessment of drug therapy. This has not approved using of toxic drugs, such as Tiosomic Corbozones." ఈ మందులు వాడకూడదని యీ కౌన్సిలు చెప్పింది. కాని ఇక్కడ నాంపల్లి డామిసిలరీ యూనిట్‌లో యీ మందులు వాడుతున్నారనివిన్నాను ఎందుకు వాడుతున్నారో తెలియదు. ఒకసారి condemn చేసి చాలా టాక్సిక్ అన్నప్పుడుకూడ ఎందుకు వాడుతున్నారో తెలియదు. ఒక వేళ ఆ కంపెనీకి సహాయం చేయాలనీ వారి ఉద్దేశమేమో, ఒక పెద్ద మెడికలు ఆఫీసరు ఆ మందు వ్రాస్తే అది మంచిది కాబోలుననుకొని ప్రజల్లో ఒక ఆవేశం పుట్టి కొంటూవుంటారు. కాని, దానివల్ల డేంజరువుంది. అందువల్ల ఇటువంటి మందులు వాడకూడదని ప్రభుత్వం వారు ఒక రూలు చేయాలని మనవి చేస్తున్నాను. మొన్న ముఖ్యమంత్రిగారు యాక్సిడెంట్సు గురించి చెప్పారు. ఈ రోజుల్లో ఎంతోవేగంగాపోయే వాహనాలు, మోటార్లు, రైళ్ళు వున్నాయి కాబట్టి ప్రమాదాలుకూడ తీవ్రంగా జరుగుతున్నాయి. యాక్సిడెంట్సు జరిగినప్పుడు కాజువాలిటీ డిపార్టుమెంటు, పోలీసు డిపార్టుమెంటు చేసే అశ్రద్ధ, జాప్యం గురించి చెప్పవలసి యున్నది. ఈమధ్య చిలకలూరిపేట దగ్గర ఒక లారీ పడింది. 80 మంది రైతుకూలీలు ప్రయాణిస్తున్న ఆ లారీ రెండు గంటలకు పడిపోయింది. 6 మంది వెంటనే చచ్చిపోయారు. అక్కడనుంచి తీసుకువెళ్ళి ఆస్పత్రిలో వేసేస్తే వారి కర్తవ్యం అయిపోతుందను కున్నారు. డాక్టరులు మనం ఏమీ చేయకపోయాము, మన పై అథారిటీస్‌కు తెలియజేస్తే మన డ్యూటీ అయిపోతుంది అనుకుంటున్నారు. ఈ లోపున కొంతమంది చచ్చిపోతున్నారు. అక్కడ యాక్సిడెంటు జరిగిందని నాకుకూడ టెలిఫోను వచ్చింది. వారు 4 గంటలకు ఫోను చేస్తే నాకు 6 గంటలకు వచ్చింది. అక్కడ నుంచి గుంటూరుకు 25 మైళ్ళు. గుంటూరునుంచి ఒంగోలు 42 మైళ్ళు. నేను ఏడున్నర గంటలకు అక్కడకుచేరాను. గుంటూరునుంచి ఒక్క డాక్టరుకూడ రాలేదు. నేను పోలీసువారిని డాక్టరులెవ్వరూ రావడంలేదు. యీ వూళ్లో 6 మంది డాక్టరులున్నారు, ఎక్స్-రే ప్లాంటు వుంది, ప్రయివేటు డాక్టరులకు యీ దెబ్బలు తగ్గిలినవారిని ఎందుకు అప్పజెప్పకూడదు

అని అడిగాను. వీరిని గవర్నమెంటు హాస్పిటలులోనే చేర్చాలిగాని ప్రయివేటు అస్పత్రిలో చేర్చడానికి వీలులేదు అన్నారు. ప్రయివేటు ఆస్పత్రిలో చేర్చడానికి వీలులేకపోతే మీరేమైనా మందులిస్తారా లేక ఇక్కడనుంచి గవర్నమెంటు ఆస్పత్రికి తీసుకుపోతారా అంటే అంబులెన్సు లేదన్నారు. పోనీ, రోగులను నాకు అప్పజెప్పుతారా అంటే మా ఎస్కార్టుపెట్టి చేస్తామన్నారు. అందులో చాల పొరపాట్లున్నాయి. ఒకసారి రోగులను తీసుకువెళ్ళి అక్కడ జేర్చిన తరువాత డాక్టరులు ఎక్కడెక్కడ దెబ్బలు తగిలాయో ఒకలిస్టు వ్రాసుకోవాలి. 24 మంది రోగులుంటే ఒక డాక్టరు, నర్సు గాయాలలిస్టు వ్రాసుకుంటూ వుంటే ఆ రోగుల సంగతి ఏమి కావాలి? కాజువాలిటీ డిపార్టుమెంటులో వుండే డిఫెక్టు యిది. తన్నులాడుకుంటే లెక్కలుకావాలి కాని యాక్సిడెంటులో తగిలిన గాయాల లిస్టు ఎందుకో నాకు తెలియదు. దీనిని గురించి తీవ్రంగా ఆలోచించవలసి యున్నది. అక్కడ లోకల్ డాక్టరులను పిలిచి రోగుల నందరినీ గుంటూరు హాస్పిటలుకు చేర్చడానికి టాక్సీలు మాట్లాడాము. వీరు పంపించబడినవారు అట్లాగే వరండాలో పడేసి వున్నారు, ఒక డాక్టరు లెక్కలు వ్రాస్తున్నారు. అక్కడ వ్రాశారుకదా యిక్కడ మళ్ళా ఎందుకు వ్రాస్తున్నారు అంటే మాకు ఆ కాపీ అందలేదు, యాక్సిడెంటు రిజిష్టరులో వ్రాసుకోవాలి అన్నారు. కాజువాలిటీ డిపార్టుమెంటులో ముందుగా ఒక రిసెప్షనిస్టు వుండాలి. ఏ కేసుముందుగా చూడాలనేది నిర్ధారణ చేయాలి. తల నొప్పితో వచ్చినవానికీ, జ్వరంతో వచ్చినవానికీ, నెత్తురు కారుతూ వచ్చినవానికి కూడ ప్రయారిటీ ప్రకారం చూస్తామంటే ప్రయారిటీలో నెత్తురుకారుతూ వచ్చిన వాడిని చూడబోయేసరికి చనిపోతాడు. రిసెప్షనిస్టు వుండి ఏది ఏ కేసో తెలుసుకొని సీరియస్ కేస్ అయితే ఆర్. ఎం. ఓ. కి, డి. యం. ఒ. కి, కన్సెరన్డ్ సర్జనుకు. థియేటరుకుకూడ కబురు చేయాలి. కేసును అక్కడనుంచి తీసుకువెళ్లి ఆపరేషను చేసేసరికి 3—4 గంటలు పట్టుతుంది. రోగిని వార్డుకు పంపిన తరువాత డాక్టరుకు కబురు పంపితే ఆయన రావడానికి అరగంట పడుతుంది. డాక్టరువచ్చి థియేటరు దగ్గరకువెళ్ళి నర్స్, సామానులు తయారుచేయి అంటాడు. ఇంకొక గంట అవుతుంది. ఈ లోపున ప్రమాదం జరగవచ్చు. అందువల్ల ముందుగానే జాగ్రత తీసుకొని సక్రమంగా చేయాలి. యాక్సిడెంటు జరిగినప్పుడు ఫోన్‌చేస్తే గంటల తరబడి అందడంలేదు. కందుకూరులో ఒకామె ప్రసవించలేక బాధపడుతుంటే డాక్టరు ఒక కేసు తీసుకువస్తున్నాను. రెడీగా వుండుమని నాకు ఫోన్ చేశారు. కేసు 5 గంటలకు వచ్చింది. ఫోన్ కాల్ ఆరుగంటలకు వచ్చింది. ప్రభుత్వంవారు యీ విషయం మనసులో పెట్టుకొని యాక్సిడెంట్సుకు సంబంధించిన ఫోన్ కాల్స్‌కు యిమ్మీడియేట్ ప్రయారిటీ యివ్వాలని కోరుతున్నాను. దోవలో ఎక్కడో యాక్సిడెంట్సు జరిగితే అంబులెన్సులు వుండక చాలకష్టంగా వుంటోంది. మనం బస్సులను నేషన

లైజ్ చేశాము. ప్రతి బస్సుకు రెండు స్ట్రెచర్స్ వున్నదానిని అటాచ్ చేస్తే చాలా ఉపయోగకరంగా వుంటుంది. ఈ విషయం గురించి ఆలోచించాలని కోరుతున్నాను.

డ్రగ్స్ విషయం విషాదకరంగా వుంది. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సజెస్టియన్ ఒకటివుంది. ప్రభుత్వంయొక్క హిందూస్థాన్ ఏంటి-బయాటిక్స్‌లో తయారైన పెన్సిలిన్ యొక్క ఖరీదు నిర్ణయించడంలో-పద్దెనిమిది నయాపైసలకు తయారవుతోంది, మందు అమ్మకానికి వచ్చేటప్పటికి 60 నయాపైసలవుతోంది, రోగి దగ్గరకు వచ్చే టప్పటికి 90 నయాపైసలవుతోంది. ప్రభుత్వంవారు స్టార్ట్ చేసిన పెన్సిలిన్ ఫ్యాక్టరీలో తయారైన మందులు ప్రజలకు చీప్‌గా అందాలని చెబుతూ, పద్దెనిమిది నయాపైసలకు తయారు చేసినదానిని 90 నయాపైసలకు రోగికి యివ్వడం చాల ఘోరమైన విషయం. ఇందు గురించి తగు చర్య తీసుకోవాలి. హైయర్ ఏంటి-బయాటిక్ స్ట్రెప్టో మైసిన్‌కు ప్రపంచంలోవున్న దేశాలన్నిటిలోకంటే మన దేశంలోని ప్రజలు ఎక్కువ ధర యిస్తున్నారు. తలసరి రాబడినిబట్టి ఆ పరంబడి మనం చెల్లిస్తున్నాము. ఇది ప్రజల ఉపయోగార్థంకాదు. దీనిని గురించి ఆలోచించి చేయాలి. మార్ఫియన్, నార్కొటిక్ డ్రగ్స్ విషయంలో ఒకటి చెప్పాలి. కావాలంటే డాక్టర్లు prescription ఇవ్వాలి, డాక్టర్లకు సప్లయి చేయాలంటే limited quantity సప్లయి చేస్తున్నారు. చాలా యిబ్బందిగా వుంటోంది. ఈవిషయం ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను, రెండు గ్రాములకంటె ఎక్కువ ఉండకూడదు అంటున్నారు. డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా, 8 అణాలు ఖరీదు ఉండేది బ్లాక్ మార్కెటులో రెండు రూపాయలుంటోంది. ఇటువంటి life saving drugs డాక్టర్లకు సులువుగా దొరికేటట్లు చూస్తారని మనవి చేస్తున్నాను. గుంటూరు జనరల్ హాస్పటల్ గురించి కొంచెం చెప్పాలి చాలాఖర్చుచేసి బిల్డింగు కట్టాము. అక్కడ fans లేవు. ఇక్కడ యున్ని fans తిరుగుతున్నాయి. మనకు అక్కడ అంతమంది రోగులుంటూంటే fans లేవు Summer వచ్చిందంటే operation theatre లో 1½ మాసాలు ఆపరేషన్సు పోస్టుపోన్ చేస్తున్నారు. ఇది ప్రభుత్వానికి, ప్రజలకు కూడా చాలా నష్టంగా ఉంటోంది. Theatres ను air conditioning చేసే sides లో రూమ్సుకూడా air condition చేస్తే ఆపరేషన్లు జరుగుతూనే ఉంటాయి. Old out-patient block ఉన్నది. ఆ బ్లాకులో కంప్లీటుగా పి. డబ్ల్యు. వారి rubbish ఉన్నది. దానిని అక్కడ vacate చేయించాలి, Paid patients ఉన్న ward ఎక్కువగాఉంటే డబ్బు వస్తుంది, From two years the new building is lying idle. ఎందువల్ల idle గా వుందో ఆలోచించాలని కోరుతూ విరమిస్తున్నాను.

వైద్య ఆరోగ్యశాఖల మంత్రి (శ్రీ వై. శివరామప్రసాద్): అధ్యక్షా, పదహారుమంది గౌరవసభ్యులు ఈ చర్చలో పాల్గొన్నారు. చాలా అమూల్యమైన సలహాలు యిచ్చారు. మంచి నిర్మాణాత్మకమైన విమర్శ చేశారు. దానికి వారికి నా అభినందనలు, కృతజ్ఞత తెలియచేస్తున్నాను. మొన్న నేను ఇచ్చిన స్టేటు మెంటులో జాతి ఆరోగ్యమే జాతి సౌభాగ్యమని ఉన్నది. ఇందుకు అనుగుణంగానే అభివృద్ధి ప్రణాళికలలో ఆరోగ్య అభివృద్ధికై ప్రతిఏటా సొమ్ము హెచ్చుచేస్తున్న సంగతి తెలిసినదే. స్టేటుమెంటులోకూడా ఆవిషయం ఉన్నది. ఇదివరకు సంవత్సరం కంటె ఈ సంవత్సరం ఎక్కువసొమ్ము కేటాయించబడినది. ఇంతకుముందే నారాయణగారుకూడా చెప్పారు, మందుల ఖరీదులు ఎక్కువ అవుతున్నాయని, అన్నింటికి ఖరీదులు ఎక్కువ అవుతున్నట్లే మందులకుకూడా ఎక్కువ అవు తున్నాయి. అందుకే కొంత ఇబ్బందిగాఉండి సరిపోవడంలేదని మనవి చేస్తున్నాను. మూడు ప్రణాళికలలో కేటాయించబడిన సొమ్ముతోబాటు రాష్ట్రానికి ఎక్కువ సొమ్ము proportionate గా కేటాయించబడలేదని అంటున్నారు. ఆ ప్రణాళికలలో కేటాయించబడిన సొమ్ము ఇతర విషయాలకుకూడా ఖర్చుచేయవలసి ఉండడంవల్ల proportionate గా లేకపోయినా ఇతర రాష్ట్రాలలోకంటె ఇక్కడ చాలా ఎక్కువగా ఆరోగ్యంక్రింద ఖర్చు చేయబడుతోంది. ఇతర రాష్ట్రాలలో 6%·ఖర్చు చేస్తూంటే ఇక్కడ 9% ఖర్చు చేస్తున్నామని చెబుతున్నాను. అయితే రష్యావంటి ఇతరదేశాలతో పోల్చుకుంటే మాత్రం కొంత తక్కువఖర్చు చేస్తున్నమాట వాస్తవమే. నిన్న డిబేటు open చేసిన శ్రీకృష్ణగారు రష్యాలో free treatment జరుగుతున్నది, అమెరికాలో health insurance జరుగుతున్నది. ఇంగ్లండులో కూడా ఆ మాదిరి జరుగుతున్నదని చెప్పారు. ఆదేశాలు ఎంతోకాలంగా స్వతంత్రంగా వుంటూ ఇపుడింతగా అభివృద్ధిలోనికి వచ్చాయి. మనకు స్వాతంత్రం వచ్చి 15 సంవత్సరాలే అయినది. ఆ లెక్కలో comparative గా చూస్తే వారి కంటె ఎక్కువగానే మనం ముందుకు వచ్చామని చెప్పవచ్చును. ఆ standard కు రావాలంటే మనం కొద్ది సంవత్సరాలలోనే రాగలుగుతామని మనవి చేస్తున్నాను. మన దేశంలో death rate తగ్గింది. సగటు ఆయుఃప్రమాణం 27 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాలకు పెరిగింది. మరణాలుకూడా ఎక్కువ ఉన్నాయని చెబుతున్నారు. జనాభా ఎక్కువగా పెరిగింది. పుట్టినవాడు ఎప్పుడైనా చావ వలసిఉన్నది. జనాభా ఎక్కువగా పెరిగినపుడు మరణాలు ఎక్కువగా ఉన్నట్లు కన్పించవచ్చునుకాని death rate ఎక్కువ కాలేదని మనవిచేస్తున్నాను. ఇప్పటి వరకు ఆరోగ్యాన్ని గురించే మనరాష్ట్రంలో ఎక్కువ కృషి జరిగిందని యితర రాష్ట్రాలలో కంటే మనకు ఎక్కువ కాలేజీలు, ఆసుపత్రులు ఉన్నాయని మనవి చేస్తున్నాను. ఇంకా చాలా చేయవలసిఉన్నది. అందుకు ప్రభుత్వం తప్పకుండా

ఎంతో కృషిచేస్తుందని దానికి కొంతధనం సేకరించడానికి నెమ్మదిగా ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను. నిన్న ఈవేళ మాట్లాడిన సభ్యులు చాలామంది ఆసుపత్రులు లేవు, డాక్టర్లు లేరు, మందులులేవు, ఇతరసౌకర్యాలు లేవనిచెప్పారు. ఇందుకు కొంతవరకు నేనుకూడా ఏకీభవించవలసి వుంటుందని మనవి చేస్తున్నాను. డాక్టర్లకు కొరత ఉన్నమాట నిజమే. ఆసుపత్రులలో డాక్టర్లు లేరని ఆక్షేపిస్తున్నారు. కొరత ఉన్నసంగతి మేమే ఒప్పుకుంటున్నాము. అందరికి తెలిసినసంగతే. తృతీయ ప్రణాళిక ఆఖరు అయ్యేసరికి డాక్టర్లకొరత తీరుతుందని అప్పటికి తగినంతమంది trained doctors ఉద్యోగాలకు వస్తారని అప్పటికి డాక్టర్లకొరత తీరుతుందని మనవి చేస్తున్నాను. అదేవిధంగా నర్సులకు ఇతర సిబ్బందికికూడా కొరతగానే ఉన్నది. అదికూడా కొద్ది సంవత్సరాలలో తీరుతుందని మనవి చేస్తున్నాను. కొరత కారణమేకాని వేయకుండా ఉండాలని ప్రభుత్వఉద్దేశం కాదు. చాలామంది డాక్టర్లు corrupt గా ఉన్నారని, లంచాలు తీసుకుంటున్నారని, డబ్బుఇస్తేనే ఆసుపత్రులలో చేర్చడంలేదని చెప్పారు. డాక్టర్లు ప్రవేటు ప్రాక్టీసు consultation practice చేయవచ్చునని ఉంది. అసలు ప్రవేటు ప్రాక్టీసు లేకుండా చేయడానికి ముందు ఆలోచించవలసిఉంది. Consultation practice అంటే ఒకడు Registered medical practitioner అయిన డాక్టరువద్దకు వస్తే examine చేసి prescribed fees తీసుకోవాలి. ఆసుపత్రులలో చేర్చడానికి లంచం తీసుకోవడంకాని రు 25 లు ఇస్తేనేకాని bed ఇవ్వను అనడంకాని చేయడానికి వీలులేదు, అట్లా డాక్టర్లు ప్రతివారు లంచాలు తీసుకుంటారని అంటారుగాని ఫలానావారు తీసుకున్నారు. ఫలానావారు యిచ్చారని specific cases చూపిస్తే తప్పకుండా చర్య తీసుకుంటాము. ఎంతపెద్ద డాక్టరయినాసరే కఠినచర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను. అదికూడ లంచం తీసుకున్నవారు ఎంతబాధ్యులో యిచ్చేవారుకూడ అంతే బాధ్యులని మనవి చేస్తున్నాను. వారు అడిగితే యివ్వకుండా boycott చేస్తే తీసుకునేవారు త్రోవలోకి వస్తారని మనవి చేస్తున్నాను. ఇచ్చేవారినికూడా ఆవిధముగా discourage చేయవలసిఉంటుందని మనవిచేస్తున్నాను. హాస్పిటల్సులో డాక్టర్సు కొరతగురించి చెప్పారు. కొరతగురించి ఇంతకుముందు చెప్పాను. అదీగాక, చైనావారి దురాక్రమణవల్ల వచ్చిన ఎమర్జెన్సీవల్ల ఇంకా డాక్టర్లకొరత పెరుగుతూఉన్నది మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంనుంచి దాదాపు 67 మంది దాకా volunteer చేసి armed services కు వెళ్ళారు. ముందుకువచ్చి 25 మంది train అయి వెళ్ళారు. ఇంకా 25 మంది train అవుతున్నారు, తరువాత తక్కినవారు train అవాలి. దేశానికి వచ్చిన క్లిష్టసమయంలో దేశాన్ని రక్షించడానికి, జవానులను రక్షించడానికి వారి ప్రాణాలను అర్పించడానికి సిద్ధమై యుద్ధంలోకి

volunteer చేశారు. వాలంటీరు చేయడం చైనావారు కొంచెం వెనక్కు వెళ్ళి అక్కడ విపత్తు తగ్గినతరువాత కాదు. మంచి విపత్తు సమయంలో వాలంటరీగా వెళ్ళుతామని ఆఫర్ చేసి వెళ్లారు. నేను వారిని ఎంతో అభినందిస్తున్నాను. మన రాష్ట్రంనుంచి అన్ని రాష్ట్రాలకంటె ఎక్కువ సంఖ్యలో వెళ్ళినందుకు మనం ఎంతో గర్వపడవలసిఉన్నది. వారికి సీనియారిటీలో ఏ యిబ్బందులు లేకుండా ప్రభుత్వం కనిపెట్టి ఉంటుందని తమకు తెలియపరుస్తున్నాను. ప్రయిమరీ హెల్తు సెంటర్సులో డాక్టర్సు పనిచేయడానికి నిరాకరిస్తున్నారు. వారిని compel చేయాలని కొందరు సభ్యులు చెప్పారు. క్రొత్తగా ఉద్యోగంలోకి వచ్చిన డాక్టరు కనీసం రెండు సంవత్సరాలయినా ప్రయిమరీ హెల్తుసెంటరులో ఉద్యోగం చేయాలని ఇప్పటికే compulsion ఉన్నది. ఆప్రకారంగా జరుగుతున్నది. మెడికలుకాలేజీలోచేరేటప్పుడు ప్రతివారు గవర్నమెంటు సర్వీసులో కొంతకాలమయినా చేయడానికి నిర్బంధం చేయాలని చెప్పారు. కాని రూల్సుప్రకారంగా అటువంటినిర్బంధం చేయడానికి అంతవీలుపడదు. అయితేఅవసరంకూడా కనపడడంలేదు. కాలేజీలోంచి పాసయి బయటకువచ్చేడాక్టర్లలో 80% ప్రభుత్వ సర్వీసులోకి చేరుతున్నారని చెబుతున్నాను. నిన్న శ్రీవేములపల్లి శ్రీకృష్ణగారు భోరుకమిటిసిఫార్సులను, మొదలియారు కమిటీసిఫార్సులను, భోర్కు-ఫౌండేషనుకమిటీవారి సిఫార్సులను పాటించడంలేదని చెప్పారు. అదిసరికాదు. భోరుకమిటీ సిఫార్సులను అనుసరించి ప్రయిమరీ హెల్తు సెంటర్సు ఏర్పాటు చేయబడినవి. భోరుకమిటీవారు ఎక్కువ ambitious report పంపారు. పంపినప్పుడు వారికిబ్రిటిషుఇండియాదృష్టిలోఉందిగాని తక్కినభాగంవారి దృష్టిలో లేదు సాధ్యమయినంతవరకు ఆ కమిటీ రిపోర్టులుకూడా అనుసరించబడుతున్నాయి. మొదలియారుకమిటీ రిపోర్టు అనుసరించబడుతున్నది. మొదలియారుకమిటీ రిపోర్టు ఇంకా అనుసరించడానికి కొద్దిరోజులలో ఢిల్లీలో కాన్ఫరెన్సు ఉంది. ఆ కాన్ఫరెన్సుకి సెంట్రల్ హెల్త్ మినిష్టరుగారు అందరిని రమ్మని కోరారు, దానికి నేనుకూడా వెళ్ళుతాను మొదలియారు కమిటీ సంగతి ఎక్కువచర్చ జరుగుతుందని మనవి చేస్తున్నాను. ప్రతి బ్లాకులో ఒక ప్రయిమరీసెంటరు, నాలుగు సబ్ సెంటర్లు ఉన్నాయి. వాటిని ప్రతి బ్లాకులో నాలుగు ప్రయిమరీ హెల్తు సెంటర్సు మోస్తరుగా చేయాలని భోర్డు ఫౌండేషనువారు సిఫార్సు చేశారు. దానికి దేశంలో తొమ్మిది రాష్ట్రాలను సెలెక్టు చేశారు. అందులో మన రాష్ట్రం ఒకటి. హైదరాబాదు జిల్లాలో ఆ విధముగా ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను. మంగళగిరి హాస్పిటల్‌లో bed strength వృద్ధి చేయాలని శ్రీకృష్ణగారు చెప్పారు మంగళగిరి ఆసుపత్రి బాగా పనిచేస్తున్నమాట నిజమే. Bed strength చాలని మాట నిజమే. కాని bed strengthను ఎక్కువ చేయడం

కంటే domiciliary treatment చేయడం మంచిదని చెబుతున్నాను. Domiciliary treatmentకి తగిన ఏర్పాట్లు పూర్తిగా జరుగుతాయని మనవిచేస్తున్నాను. Bed strength కూడా అవసరమయితే కొంతవరకు increase చేయడానికి ఏర్పాట్లు జరుగుతాయని మనవి చేస్తున్నాను. వేయికి పెంచమంటున్నారు. అయినప్పటికీ అవి భర్తీఅవుతాయి. ఇంకా కొరత కనిపిస్తుంది. Domiciliary treatment కి ప్రాముఖ్యత యివ్వాలని మనవి చేస్తున్నాను. ఆ విధముగా ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. అసుపత్రులలో కరప్షన్ ఉంది, Unhealthy conditions ఉన్నాయని చెప్పారు. వాటిని గురించి ప్రభుత్వం తగిన చర్యతీసుకుంది. Corruption సంగతి ఇంతకు ముందు మనవిచేశాను. శ్రీ మూర్తిరాజుగారు ఎక్కువడబ్బు ఖర్చు పెడితే ఎక్కువమంది చస్తున్నారు, మందులవల్ల మనుష్యులు చస్తారని చెప్పారు. దానికి Naturopathy ని బాగా encourageచేసి 5 లక్షలు కేటాయించాలన్నారు. Naturopathy వల్ల కొన్ని దీర్ఘవ్యాధులు నయం అయేమాట నిజమే అనుకుంటాను. కాని కలరాకి naturopathy treatment ఎట్లా చేస్తారో అర్థం కాకుండా ఉంది. కలరావచ్చిన తరువాత నిముషాలమీద treatment జరగాలి. Naturopathy కలరానయముచేయడానికి ఎంతవరకు ఉపకరిస్తుందో తెలియదు. ఈ సారిఎప్పుడయిన కలరావస్తే వచ్చిన రోగుల సమ్మతి తీసుకొని అయిదు లేక పదిమందిని శ్రీమూర్తి రాజుగారికి అప్పచెబుతాం. వారు నయంచేసి చూపిస్తే అప్పుడు ప్రభుత్వం వారు కూడా నమ్ముతారు. కాని ఆ రోగులు చనిపోతే ప్రభుత్వం బాధ్యత తీసుకోదని మనవి చేస్తున్నాము. Naturopathyకి తగినంత ప్రోత్సాహం ప్రభుత్వం యిస్తోంది కొన్ని కొన్ని Naturopathy సంస్థలకు గ్రాంట్సుకూడా ప్రభుత్వం యిస్తోంది; కాని 5 లక్షలు కేటాయించాలంటే అవసరాలనుబట్టి డబ్బు కేటాయిస్తారుగాని డబ్బు కేటాయించి అవసరాలు కావాలని అనరని మనవి చేస్తున్నాను ప్రభుత్వము ఆరోగ్యము గురించి తీసుకొనే శ్రద్ధను డా॥ చలపతిరావుగారు మెచ్చుకొన్నందుకు వారికి, అభినందనలు తెల్పుతున్నాను, బెజవాడ హాస్పిటల్ సంగతి చలపతిరావుగారు, తమ్మిన పోతరాజుగారు గట్టిగా చెప్పారు. వెనుక ఒకసారి ఈ హాస్పిటల్ కొరకు కొంత subscriptions వసూలు చేయడము అంతకంటె వసూలు కాకపోవడము చేత refund చేయమని orders ఇవ్వడము జరిగింది. అక్కడ ఎప్పటికైనా హాస్పిటల్ కట్టాలని భూమిని acquire చేశాము. బెజవాడ హాస్పిటల్ విషయములో వారిద్దరికి ఎంత interest వుందో అంత interest నాకుకూడ వున్నదని మనవిచేస్తున్నాను. అన్ని పెద్ద హాస్పిటల్స్‌కి ప్రభుత్వమే ఖర్చు పెట్టడము కంటే ప్రజలదగ్గర నుంచి కొంత వసూలుచేస్తే బాగుంటుంది. బెజవాడ ప్రజలు, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు విరాళాలు ఇవ్వడానికి ఉత్సాహముగా ముందుకు వస్తున్నారు. నేనుకూడ విరాళాలు ప్రోగు చేయడానికి ప్రయత్నము చేస్తాను. 5 లక్షలయినా వసూలయితే

హాస్పిటల్ కట్టడానికి వీలుంటుంది. దానికి తగిన కృషి నేనుకూడ చేస్తానని మనవి చేస్తున్నాను. సి. డి. నాయుడుగారు మాట్లాడుతూ బడ్జెటు అలాట్ మెంటు చాలదని డాక్టర్సు, మందులు చాలడము లేదనిచెప్పారు. దానిని గురించి ఇది వరకే మనవి చేశాను. చిత్తూరు హాస్పిటల్ లో టి. బి వార్డు లేదని అన్నారు. కాని ఒక వార్డు వున్నదని మనవి చేస్తున్నాను. ఎక్కడో మంచి ప్రదేశాలున్నవని అక్కడ టి. బి. క్లినిక్ పెడితే బాగుంటుందని చెప్పారు. పరిశీలిస్తాము అని మనవి చేస్తున్నాను. ఆనం సంజీవరెడ్డిగారు నెల్లూరు హాస్పిటల్ గురించి చెప్పారు. దానికి కొంత డబ్బు కేటాయించినాము అని మనవి చేస్తున్నాను. ఉదార స్వభావులు అయిన దొడ్ల సుబ్బా రెడ్డిగారు 8 లక్షల రూపాయల విరాళము ఇచ్చినందుకు ప్రభుత్వము తరఫున ఎంతో అభినందిస్తున్నాను. ఇలాంటి ఉదార స్వభావులు ప్రతిచోట వుంటే ఇటువంటి ఆరోగ్య కేంద్రాలుగాని, హాస్పిటలుగాని వృద్ధికావడానికి చాల బాగుంటుంది. దానితోపాటు ఇంకొక 2 లక్షలు వసూలు చేస్తాము అని ఉత్సాహ పూరితులు చెప్పారు. అది త్వరగా వసూలుచేస్తే హాస్పిటల్ ను మొదలు పెట్టేస్తాము అని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు వెళ్ళి foundation stone వేసి వచ్చారు అది తప్పకుండా జరుగుతుందని మనవి చేస్తున్నాను. లక్ష్మీదేవిగారు వారి నియోజక వర్గములో వైద్య సౌకర్యాలు సరిగా లేదని, శంకరంపేటలో టి. బి. సెంటరును పెట్టాలని చెప్పారు. దానిని గురించి ఆమె నాతో 2,3 సార్లు చెప్పినమాట నిజమే. పరిశీలన జరుగుతున్నది. కొంత fundsని divert చేసి ఏర్పాటు చేయడము జరుగుతుందని మనవి చేస్తున్నాను. గురుస్వామిరెడ్డిగారు కనిగిరి, పొదిలి తాలూకాలలో హాస్పిటలు లేవు అని చెప్పారు. ఏది చేయాలన్నా డబ్బుకావాలి. డబ్బు, డాక్టర్సు కొరతవల్ల జరగలేదు అదికూడ జ్ఞాపకము వుంచుకొని ఆలోచిస్తాము అని మనవి చేస్తున్నాను. కనిగిరి హాస్పిటల్ లో staff సరిగా work చేయడము లేదని అన్నారు. రిపోర్టు పంపిస్తే action తీసుకొంటాము. డా॥ సత్యనారాయణగారు మాట్లాడుతూ enthusiastic Minister without funds అన్నారు. డబ్బు కొరత వున్నమాట వాస్తవమే అది గుర్తించినందుకు వారికి కృతజ్ఞత తెల్పుతున్నాను. అన్నిచోట్ల M. B. B. S., డాక్టర్సు దొరకడము లేదని, యునానీ డిస్పెన్సరీలలో ఆయుర్వేదిక్ డాక్టర్లను వేయండని డా॥ నాగన్నగారు చెప్పారు. వేస్తున్నాము అని మనవి చేస్తున్నాను. Local bodies లో వున్న rural dispensariesలో చాలమంది ఆయుర్వేదిక్ డాక్టర్సునే వేస్తున్నాము అని మనవి చేస్తున్నాను. రామగోపాలరెడ్డిగారు మాట్లాడుతూ ఆయుః ప్రమాణము పెరిగినది. కాని ఆరోగ్యము ఏమీ బాగుపడలేదని అన్నారు. Health బాగుంటేనే ఎక్కువకాలము బ్రతుకుతారని మనవి చేస్తున్నాను. సుల్తాన్ సలాహుద్దీన్ ఉదాసి ఉర్దూలో మాట్లాడారు. నాకు ఉర్దూ తెలియదు. వారు మాట్లాడిన దాని gist చెప్పించుకొన్నాను. ఉస్మా

నియా హాస్పిటల్‌లో gynaecology మరియు obstetricsకి సంబంధించి ఆడవారికి మగడాక్టర్లే treat చేస్తున్నారు. ఆడవారికి ఆడడాక్టర్లే treat చేయాలని చెప్పారు. మగడాక్టర్సు treat చేస్తున్నమాట వాస్తవము.

(Mr. Speaker in the Chair)

ఎవరయినా ఘోషా స్త్రీలు వస్తే ఆడడాక్టర్లే treat చేస్తున్నారు. కాని గైనాకోలాజీలో ప్రముఖులైన డాక్టర్సు మగవారిలో వున్నారు. వారి నైపుణ్యాన్ని పోగొట్టుకోకూడదని వారి ఉపయోగము తీసుకోవాలని మనవిచేస్తున్నాను. డా॥ లక్ష్మణస్వామి మొదలియారుగారు gynaecology లో ప్రముఖులు. వారి guidance వల్ల చాలమంది స్త్రీలు ఉపయోగము పొందారని మనవి చేస్తున్నాను. Ante-serum లేదని తమ్మిన పోతరాజుగారు అన్నారు. ఆ రోజున లేక పోయినదేమోగాని విరివిగా అన్నిచోట్ల supply అవుతోందని మనవి చేస్తున్నాను. దాని procedure కొంత cumbersomeగా వున్నా కొంత simplifyచేసి మామూలు జబ్బువచ్చిన వారికి treatment జరిగినట్లుగానే treatment ఇవ్వడానికి ఏర్పాట్లు జరుగుతాయని మనవి చేస్తున్నాను. గున్నయ్యగారు శ్రీకాకుళములో హాస్పిటల్ కట్టలేదని చెప్పారు. దానికిగాను బడ్జెటులో provision చూపించ బడినది. కట్టడానికి ఏర్పాట్లు ఉరుగుతాయని మనవి చేస్తున్నాను చాలమంది Health and Medical Departments రెండూ కలపవద్దు అని చెప్పారు. ఈ Services కొంతవరకు 1960 లోనే కలపడము జరిగినది. Assistant surgeonsను recruit చేసే విధానము వేరుగా లేదని మనవి చేస్తున్నాను.

అక్కడ కరప్షన్ ఎక్కువ వుంది, పేషంట్స్‌కు ఎడ్మిషన్ దొరకటం కష్టంగా వుందని చెప్పారు. దానికిఇదివరకే సమాధానంచెప్పాను. Public Health Department లో direction కంటేdirectorsఎక్కువమంది వున్నారనిచెప్పారు.ఎంతమంది వున్నప్పటికి వున్నవారితోనే direction బాగా జరిగేటట్లు, ఎక్కువ శ్రద్ధ తీసికొనేటట్లు చేస్తాము. నేచరోపతికి, హోమియోపతికి step motherly affection జరుగుతున్నదని చెప్పారు. Step motherly affection లేదు, సరైన affection తోనే వుంటున్నారని, వాటికి తగిన ప్రోత్సాహం ఇస్తామని మనవిచేస్తున్నాను. Public Health Department లో జీప్స్‌ను misuse చేస్తున్నారని, స్వంత పనులకోసం ఉపయోగించుకొంటున్నారని చెప్పారు. అటువంటివి మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా action తీసికొంటామని మనవి చేస్తున్నాను. మందులు Madras stores నుండి కొనవద్దని, బెజవాడలోకాని, మరెక్కడైనాకాని stores పెట్టాలనిచెప్పారు. దానిగురించి అనేకసార్లు ప్రశ్నల సందర్భంలో మనవిచేశాను. Madras Medical

stores అనేది Madras Government ది కాదని, Government of India దే మద్రాసులో వుండటంవల్ల Madras Medical stores అని అన్నారు. అదేవిధంగా హైదరాబాదులో అమీర్ పేటలో Hyderabad Medical stores అని Government of India వారే start చేశారు. అది డెవలప్ అవుతున్నది. ఇక్కడనుండి తెలంగాణా ఏరియాకు మాత్రమే supply అవుతున్నాయి. ఆంధ్రా area కు Madras stores నుండి supply అవుతున్నాయి. హైదరాబాదులోని stores అభివృద్ధి కాగానే ఆంధ్రప్రదేశ్ అంతటికీ యిక్కడనుండి సప్లయి అవుతాయని మనవి చేశాను.

పేట బాపయ్యగారు తిరువూరులోని L. F. dispensary ని Primary Health Centre గా convert చేశారని, తాలూకా హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ ను యింకోచోటకు shift చేయటానికి సమితివారు నిర్ధారణ చేశారని చెప్పారు. అది నాకు తెలుసు. తిరువూరు చాలారోజులు సబ్ తాలూకాగా వుండటంవల్ల అక్కడ తాలూకా హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ ఏర్పడలేదు. తరువాత అది తాలూకా హెడ్ క్వార్టర్స్ అయింది కాబట్టి అక్కడ తాలూకా హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ ఏర్పాటు చేయటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను. పిచ్చి కుక్క కాటుకు treatment గురించి చెప్పారు. దానిగురించి యింతకుముందే చెప్పాను.

ఎర్రగడ్డ T. B. hospital లో ఎడ్మిషన్ కష్టంగా వుందని, beds increase చేయాలని చెప్పారు. T. B. cases లో ఒక stage లో మాత్రమే admit చేసు కొంటారు అని అన్నారు, అది నిజమే. ఎప్పుడు నయం కావటానికి వీలుంటుందో అప్పుడే admit చేసుకొంటారు. అందరిని admit చేసుకొంటే నయం అయ్యే వారికి చోటు లేకుండా పోతుందని అలా చేస్తున్నారు. డామిసిలరి ట్రీట్ మెంట్ వృద్ధిచేయ టానికి ప్రయత్నం జరుగుతున్నది.

బి. వి. ఎల్. నారాయణగారు కలరా వచ్చినప్పుడు river water నుండి శాంపిల్స్ తీసి తెలియచేయాలని చెప్పారు. River water నుండి శాంపిల్స్ తీయా లంటే ప్రతిరోజు తీయాలి. అక్కడవున్న కాలువనీరు, river నీరు త్రాగవద్దని ప్రచా రం చేయడం జరుగుతున్నది. కాని వారు త్రాగటంవల్ల ఈ వ్యాధి వృద్ధి అవుతున్నది. అయినా దీనిగురించి పరిశీలించవలసివుందని మనవి చేస్తున్నాను. ప్రైమరి వాక్సి నేషన్ కు కంపల్సరి అనేది వుంది కాని రివాక్సినేషన్ కు కంపల్సరి లేదని చెప్పారు. ఆ rules ను రివైజ్ చేసి దానినికూడ అమలులోనికి తీసుకురావటానికి ఏర్పాట్లు

జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను. 'Sarvodaya staff for epidemics' అనే విషయంలో

"This functions only when we have eradicated the disease so that any single occurrance is followed with lightning speed to arrest the spread but now these diseases are endemic and surveillance will not be effective. As far as malaria is concerned we have already the staff for this purpose and we have gone ahead with the programme. As we complete the programmes in respect of other endemic diseases we will also take up this scheme."

బి. సి. జి. వాక్సినేషన్‌వల్ల ఎక్కువ లాభం వున్నట్లు కన్పించలేదని డాక్టర్ మల్లర్ పరీక్షచేసి చెప్పారని, బి. సి. జి. వాక్సినేషన్ వేయనివారికంటె వేసినవారికే ఎక్కువమందికి T. B. వచ్చిందని చెప్పారు. బి. సి. జి. వాక్సినేషన్ గురించి కొంత ఆందోళన జరిగింది. కొందరు డాక్టర్స్ వద్దని, కొందరు డాక్టర్స్ కావాలని ఈ విధంగా కొంత ఆందోళన జరిగినమాట అందరకూ తెలిసిందే. చివరకు అది ఇవ్వటానికి నిర్ధారణ చేయటం జరిగింది. దానివల్ల ఉపయోగం వుంటుందో వుండదో పెద్దపెద్ద experts చెప్పవలసివుంది. అది కనుక్కొంటామని మనవి చేస్తున్నాను.

ఆరోగ్యాన్ని యింకా వృద్ధిచేయటానికి, అంటువ్యాధులు వచ్చే time లో ఎక్కువ శ్రద్ధతీసికొంటామని, సాధ్యమైనంతవరకు వైద్యసౌకర్యాలు ఎక్కువగా కలుగచేస్తామని అందుకు ప్రభుత్వం సిద్ధంగా వుందని మనవిచేస్తూ గౌరవ సభ్యులు తమ cut motions ను withdraw చేసుకొని ఈ డిమాండును ఏకగ్రీవంగా pass చేయాలని కోరుతున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: హాస్పిటల్స్‌లో, బెడ్స్, ట్రీట్‌మెంట్స్, డైట్ విషయాలను అన్నివైపులనుండి చాలా serious గా చెప్పారు. చాలా బాధగా వుందనికూడా అన్నివైపులనుండి చెప్పారు. మంత్రిగారు మాత్రం తేలిగ్గా specific case తీసుకువస్తే చూస్తాం అన్నారు. అలా specific cases తీసుకువస్తే ఏ ఇద్దరు ముగ్గురు ఉద్యోగస్తులో తప్ప ఎక్కువ మిగలరు. అందువల్ల ఒక Facts-finding Committee ని వేసి reform చేయటానికి ప్రయత్నం చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ పి. వి. రమణ: అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ, specific cases తీసుకువచ్చినట్లయితే, చర్య తీసుకొంటామని అన్నారు. విశాఖపట్టణం జిల్లా, అనకా

పల్లి గవర్నమెంటు హాస్పిటల్‌లోని డాక్టరుగారిని గురించి, నేను గోవిందరావు గారు, స్వయముగా మంత్రిగారిని కలుసుకొని వారికి application ఇవ్వడం జరిగింది. తమరుకూడా, వారికి ప్రశ్నలు పంపిస్తే అది నాకు return చేస్తూ వారికి direct చేయడం జరిగింది. కాని ఇంతవరకు, action తీసుకోలేదు. ఆ విషయం ఏమైందో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ : శ్రీ పేట బాపయ్యగారు మాట్లాడుతూ, కృష్ణా జిల్లా నుంచి ఇక్కడ ఎర్రగడ్డ హాస్పిటల్‌కు చాలామంది వస్తున్నారని చెప్పారు. అక్కడ మంగళగిరి హాస్పిటల్ diet సరిగా ఇవ్వడంలేదని, చాలా తక్కువగా ఇస్తున్నారని petitions వచ్చినాయి. చాలాసార్లు దాన్ని గురించి ఇక్కడ ప్రశ్నలుకూడా వచ్చినాయి. ఆ విషయం గురించి మంత్రిగారినుండి సమాధానం రాలేదు తరువాత కడప డాక్టరును transfer చేసి విచారణ జరపడం అనేటటువంటిదానిని గురించి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొంటారా? దీన్నిగురించి మునిసిపల్ కౌన్సిల్ నుంచికూడా unanimous గా resolution కూడా pass అయింది.

శ్రీ బి. నాగభూషణరావు : అధ్యక్షా, ఈ E.S.I.D. hospitals ఉన్నచోట local committees ను ఏర్పాటు చేయడానికి ఒక బోర్డు ఉన్నదట. దానికి Chairman గా, Health Minister గారు ఉండవలెనా, Labour Minister గారు ఉండవలెనా అనే వివాదం ఉండడంవలన, అది ఇంతవరకు పని చేయడంలేదని తెలుస్తున్నది. ఆ విషయంగురించి మంత్రిగారు చెప్పలేదు. ఆ Local Committees ను ఎప్పుడు స్థాపిస్తారు, ఆ వివరాలు చెప్పాలని కోరుతున్నాను.

డాక్టర్ బి. వి. ఎల్. నారాయణ : అధ్యక్షా, protected water supply ఉన్న చోట chlorinate చేస్తున్నామని అన్నారు. కాని, ఆ వ్యాధులు ఏ విధంగా వ్యాపిస్తున్నాయి, నదులద్వారా వ్యాపిస్తున్నాయా అనేది ఎప్పుడైనా పరిశీలించారా, ఉన్న culture చేశారా, ఇకమీదనైనా సరే, దానిని తెలుసుకొని పరిష్కారం చేయాలి. తరువాత ఒక గ్రామంనుంచి ఇంకొక గ్రామానికి వ్యాధి పోయిన తరువాత, అన్ని బావులలోను మందులు కలిపాము అన్నప్పుడు, నిజంగా అది బావులనుంచి వచ్చిందా లేక ఇంకేవిధంగా వచ్చింది, ఏవిధంగా disease spread అవుతున్నదో తెలియడం లేదు. ఆ విధంగా scientific గా proceed కావాలంటే, అక్కడక్కడ బావులలో water samples తీసి, examine చేసి, తెలుసుకోవలసిన అవసరమున్నది. మంత్రిగారు దీన్నిగురించి ఏమి చెప్పుతారని అడుగుతున్నాను.

శ్రీ జి. సి. కొండయ్య : అధ్యక్షా, మూర్తిరాజుగారు, naturopathy ఆయన practise చేసుకొన్నారని, చాలా successful గా ఉందని అన్నారు. ఆయన

experiment కు గురి అయ్యేవారిని కొంతమందిని ఒక separate ward గా create చేసి, వారికి అప్పగిస్తే బాగుంటుందేమో అది ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ వై. శివరామ ప్రసాద్: అధ్యక్షా, ఇప్పుడు ఈ hospitals లో admissions గురించి, corruptions గురించి, వీటన్నింటికి ఒక కమిటీ వేయాలని విశ్వనాధంగారు కోరారు. అది అవసరం ఉన్నదేమో ఆ విషయం consider చేస్తామని మనవి చేస్తున్నాను.

మంగళగిరి hospital లో diet సరిగా ఇవ్వడానికి తగిన action తీసుకొంటామని, ఎర్రగడ్డ hospital లో ఎంత diet ఉంటే, మంగళగిరిలో కూడా అంతే diet ఉంటుంది. దానికి దీనికి ఏమీ భేదము ఉండదని మనవి చేస్తున్నాను.

Specific cases చెప్పినప్పుడు action తీసుకోలేదని చెప్పారు. Specific cases చెప్పినప్పుడు action తీసుకొంటాము. కాని ఒక్కొక్కసారి విచారణకు వెళ్ళితే అక్కడ సాక్ష్యం సరిగా ఉండదు. పిటీషను పెట్టినవారే మేము పెట్టలేదు, మేము ఎందుకు petition పెడతాము అని ఈ విధంగా చెప్పడం జరుగుతుంది. ఇప్పుడు వారు చెప్పిన కేసుమీద action తీసుకొన్నారా లేదా అనేది విచారిస్తాను.

తరువాత ఈ water culture గురించి చెప్పారు. ఇదంతా technical గా ఉన్నది దాన్ని గురించి ఎప్పుడెప్పుడు ఏ చర్య తీసుకోవలసి యుంటుందో కనుక్కొని, దానికి ఏ steps తీసుకోవలెనో అవి తీసుకొంటామని మనవి చేస్తున్నాను.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

To urge on Government to provide a Hospital at Sangam Village, Kovur Taluk, Nellore District. as it is essentially needed there and as there is no other hospital within a distance of ten miles.)

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

(To urge on Government to provide a hospital at Chinnur Village, Kovur Taluk, Nellore District as it is essentially needed there)

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Re. 1-

(For the failure of the Government to carry out the repairs to the Government Headquarters Hospital Nellore, as it is in disrepair)

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

ప్రభుత్వ ఆసుపత్రులకు యిచ్చే కొద్దిపాటి మందులను అచ్చటి ఉద్యోగులు, వెలుపల అమ్మటం, రోగులపట్ల అలక్ష్యంగా ప్రవర్తించటం, విపరీతంగా లంచాలు తీసుకొనటం లాంటి అవినీతికర చర్యలను అదుపులో పెట్టలేని ప్రభుత్వ వైఖరిని విమర్శించుటకు సక్రమంగా నిర్వహించమని కోరుటకు.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

(For the failure of Government to appoint Eye Specialists in all Government Headquarters Hospitals in the State.)

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Re. 1/-

నెల్లూరు జిల్లా కనిగిరి హాస్పిటలుకు సరిపోవు మందులులేక పేషెంట్సు చాలా బాధపడుచున్నారు. దానికి ఎక్కువ అలాటుమెంటు యివ్వనందుకు.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Re. 1/-

(For the policy of the Government in allowing the medicines to be sold in black-market which are intended to be used on the patients in the Government Hospitals.)

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Re. 1/-

(To express dis-satisfaction regarding the improper functioning of Government Hospitals Advisory Committees in the State.)

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Re. 1/-

(To urge on Government to commence the construction of 'Dodla Subba Reddy' Government Headquarters Hospital at Nellore during the current year.)

The cut motions were negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

(Not giving proper grants to Aurvedic Colleges and for not starting short courses in Medicine, suitable to village life.)

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

(Giving freedom to the Government Doctors to have private practices.)

The cut motions were negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by. Rs. 100/-

(To express disagreement with the Government for ousting of Midwives by Zilla Parishad, Nellore who have put several years of service, and whose probations have been declared, without protecting their rights in pursuance of Director of Medical Services instructions issued in his No. 119566/NC/59 dt. 20—5—1960 and No. 109180/60 dated 15—10—1960.)

The cut motion was negatived

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

(To regret for the delay in constructing the new buildings for the Government Hospital in Chirala, Guntur District.)

The cut motion was negatived.

Mr. Speaker ; The question is:

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

పశ్చిమగోదావరి జిల్లా బుట్టాయిగూడెం బ్లాకులోని బుట్టాయిగూడెంలో ప్రయిమరీ హెల్తు సెంటరు ప్రారంభించనందున.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

పశ్చిమగోదావరి జిల్లా పోలవరం తాలూకాలోని కన్నాపురంలో లేడీ హాస్పటల్ ప్రారంభించనందుకు.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం తాలూకా బుట్టాయిగూడెం బ్లాకులో గల ములగలంపల్లిలో డిస్పెన్సరీ ప్రారంభించనందుకు.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

పశ్చిమగోదావరి జిల్లా పోలవరం తాలూకా కన్నాపురంలోనున్న డిస్పెన్సరీకి మందులు సప్లయి చేయనందుకు.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం తాలూకా జంగారెడ్డిగూడెంలోని హాస్పటల్‌లో రోగుల మంచములు పెంచనందుకు.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

పశ్చిమగోదావరి జిల్లా పోలవరం తాలూకా జీలుగుమిల్లిలోని హాస్పటల్‌కు రోగుల మంచములు పెంచనందుకు.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా పోలవరంలోని హాస్పటల్ రోగుల మంచములు పెంచనందుకు

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం బ్లాకులోని లక్ష్మీనారాయణదేవిపేటలో ప్రయిమరీ హెల్తు సెంటరుకు డాక్టరు లేనందున.

The cut motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 6,29,59,000/- by Rs. 100/-

విశాఖజిల్లా, అనకాపల్లి గవర్నమెంటు హాస్పటలు డాక్టరు రోగులవద్ద డబ్బు పుచ్చుకొనే విషయము, రోగులను సరిగా చూచి వైద్య సహాయము యివ్వని విషయాలు, శాసన సభ్యులు, అనకాపల్లి మునిసిపల్ కౌన్సిలర్లు, పార్లమెంటు సభ్యులు, ప్రజలు, ఆరోగ్యశాఖామాత్యుల దృష్టికి తీసుకువచ్చినను, యింతవరకు ఎలాంటి చర్య తీసికొననందుకు

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలోని ప్రభుత్వ అనుపత్రి డాక్టర్ సరిగా వైద్యం చేయుటలేదనీ – రోగులను అసలు సరిగా చూడడనీ, రోగులను వారి తాలూకు బంధువులతో మొరటుగా వ్యవహరిస్తాడనీ అనేకమైన ఫిర్యాదులు ఒక దఫా కాకుండా అనేక దఫాలు పై అధికార్లకు వచ్చినా అతనిపై తగిన చర్య తీసుకోనక అక్కడనుండి అతడిని మార్చకుండా కాలయాపన చేస్తున్నందులకు విచారము తెలుపుటకు.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

ప్రభుత్వ వైద్యశాలలలో కుక్కకాటుకు తగిన వైద్యం వెంటనే చేయించుటకు బదులుగా గ్రామాధికారి, తహసిల్‌దారు మొదలైన అధికారుల సర్టిఫికేట్లు వుంటేనేగాని వైద్యం చేయబడదని చెప్పడంవంటిది తిరిగి ఆలోచనచేసి అటువంటి యిబ్బందులు లేకుండా కుక్కకాటుకు గురియైన వెంటనే ఉచిత వైద్య సదుపాయం చేయించుటకున్నూ అందుకు తగిన మందులు అన్ని ఆసుపత్రులలోనూ వుండునట్లు చేయనందులకు విచారం తెలుపుటకు.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

1962 సంవత్సరం గుంటూరు మెడికల్ కాలేజీ విద్యార్థులను హాస్పటల్‌కు కాలేజీకి తీసుకెళ్ళే బస్సు చెడిపోతే దాన్ని బాగుచేయించి ఉపయోగంలోనికి తేవడంలో విఫలమై విద్యార్థుల్ని సంవత్సరమంతా యిబ్బందులకు గురిచేసిన ప్రభుత్వ అసమర్థతను విమర్శించుటకు.

The cut motions were negatived.

Mr. Speaker: The question is :

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

జిల్లా కేంద్ర వైద్యశాలలో ఎక్సరే ప్లాంటులేని కారణంగా క్షయరోగులను తమదగ్గర ఎక్సరే తప్పక తీసుకోవాలన్న నిర్బంధాలు పెడ్తూ టి. బి. స్పెషలిష్టుగా పంపబడిన గవర్నమెంటు డాక్టరు రోగులను పీడించుటగురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs, 6,29,59,000/- for Medical by Rs. 100/-

నల్లగొండజిల్లా వైద్యశాలలో సంవత్సరాల తరబడి అంబులెన్సు కారు ఎక్సరే ప్లాంటులాంటి అత్యవసర ఏర్పాట్లు చేయకపోవడం గురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

నల్లగొండజిల్లా కేంద్రవైద్యశాలలో క్షయవ్యాధి చికిత్సకై వుంటూవున్న రోగులు సంవత్సరాలుగ సక్రమ వైద్యఏర్పాట్లు లేక ప్రభుత్వం నిర్ణయించిన మేర

కైన డయట్ సప్లయి గాక ఇబ్బందులకు గురి అవుతున్న పరిస్థితుల చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

క్షయవ్యాధికి గురియైన రోగులకు హాస్పిటల్ లో ప్రవేశం దొరకక పడుతున్న ఇబ్బందుల గురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

జిల్లా వైద్యశాలల్లో అంబులెన్సు కార్లు ఎక్సరే ప్లాంట్సు, ఇతర రకములైన సైంటిఫిక్ ఇన్‌స్ట్రిమెంట్స్ లేకపోవటం గురించి చర్చించుటకు.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

కుష్టువ్యాధి నిర్మూలనకు, రోగుల చికిత్సకుగాను కనీసం జిల్లాకొక హాస్పిటల్ ను పెట్టకపోవటం గురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

క్షయవ్యాధి నేడు మన రాష్ట్రింలో వ్యాపించిన తీరునుబట్టి హాస్పిటల్స్, సేనిటోరియమ్సు పెట్టకపోవటం గురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

రాష్ట్రి వ్యాపితంగా నేడున్న కుష్టువ్యాధి గుంచి సంపూర్ణ పరిశీలన జరిపి వ్యాధి నివారణకు అవసరమైన పధకం వేయటంలో విఫలత జెందినందులకు చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

వరంగల్ లో కుష్టువ్యాధి ఆసుపత్రిని పెట్టేందుకు చర్చించటానికిగాను.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

M. G. M. హాస్పటల్ వరంగల్‌లో కాకతీయ మెడికల్ కాలేజీ విద్యార్థుల బోధనా కేంద్రంగా రూపొందించకపోవటం గురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

జిల్లా, తాలూకా కేంద్రాల్లోని వైద్యశాలల్లో డాక్టర్సు కొరత కారణంగ ఏర్పడిన పరిస్థితుల గురించి చర్చించుటకుగాను.

The cut motions were negatived

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

తిరువూరులో, వీరవల్లి బ్లాక్స్‌లలో ప్రయిమరీ హెల్త్ సెంటర్‌ల నిర్మాణంకు పూనుకోకపోవుటమ గురించి.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

స్థలం సేకరించి కూడా విజయవాడలో హాస్పటల్‌ని నిర్మాణమునకు పూనుకోకపోవుటను గురించి.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

హాస్పటల్స్‌కు కాటన్, గాజ్, స్పిరిట్ కూడా సప్లయి చేయకపోవుటను గురించి.

The cut motions were negatived.

Mr. Speaker: The quession is :

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

For not providing sufficient funds for extention of M.G.M. Hospital Hanmakonda.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

Failure of the Government in providing funds for extension of Hospital Building and further funds to meet the requirements of Narsampet Taluk, Warangal District.

The cut motions were negatived

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

రోగులపట్ల చూపే ఆదరణలో అధికారులు, సిబ్బంది, మానవత్వం ప్రదర్శించనందున.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

To disapprove the policy of the Government in allowing Government employed Doctors to do private practice as this is largely effecting the interests of patients attending Government Hospitals and to urge the Government to change this policy forthwith.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

To draw the attention of the Government to the immediate necessity to operate the X-Ray Plant to increase the bed strength, to open the Ear, Nose, Throat Sections and to increase the Nursing staff in the Government Hospital at Madanapalli (Chittoor Dist.)

The cut motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

To bring to the notice of the Government that admission of patients to T. B. Hospitals has become practically impossible especially for the poor and therefore to bring home the failure of the Government to provide more facilities for easy admission of the poor patients to T.B. Hospitals.

The cut motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

చీపురుపల్లి తాలూకా హెడ్ క్వార్టర్సు హాస్పిటల్‌లో డాక్టరు లేకుండుట చేత చర్చించుటకుగాను.

The cut motion was negatived

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100-/

To criticise the Government for not extending the date of registration of the Ayurvedic-Homoeopathic and Naturopathic practitioners upto 31st December, 1963.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

To criticise the Government for not granting the full pay to the staff of the Hospitals provincialised since 1959 for example Sattenapalle etc.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

To criticise the Government for not finalising the syllabus, courses and curriculum for the Ayurvedic Colleges in the State taking the Melkote Report as final.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

To criticise the Government for not providing sufficient treatment to poor.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

To criticise the Government for not paying the subsidy to the Ayurvedic Rural Dispensary, Gundlapalli, (Rajapalem Samithi) Sattenapalli Taluk, Guntur since two years.

The cut motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs 100/-

To criticise the Government for not taking serious action to curb the epidemics like small-pox, cholera, Malaria etc., which are taking a heavy toll in the State.

The cut motion was negatived.

Mr Speaker : The question is :

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

To criticise the Government for not providing grants to the Naturopathic.

The cut motion was negatived.

Demand No. XIX—Public Health—Rs. 3,10,55,000

Mr Speaker: The question is :

To reduce the allotment of Rs. 3,10,55,000/- for Public Health by Rs. 100/-

To urge on Government to exempt the Assistants who have put in several years of service, from the Sanitary Inspector's course.

To reduce the allotment of Rs. 3,10,55,000 for Public Health by Rs. 100/-

For the failure of the Government to prevent the out break of Cholera and Small-pox in the State in the recent months.

The cut motions were negatived.

Mr. Speaker: The question is :

To reduce the allotment of Rs. 3,10,55,000 for Publice Health by Rs. 100/-

Having not shown proper health facilities to the villagers to eradicate Small-pox, Malaria and Hi-cough.

The cut motion was negatived.

Mr. Speaker: The question is :

To reduce the allotment of Rs. 3,10,55,000/- for Public Health by Rs. 100/-

To regret the high incidence of Cholera and Small-pox in the State.

To reduce the allotment of Rs. 3,10,55,000/- for Public Health by Rs. 100/-

విశాఖ జిల్లా నర్సీపల్లి గ్రామంలో నానాట పెచ్చుపెరిగిపోతున్న కుష్టు వ్యాధిని అరికట్టలేని ప్రభుత్వ అసమర్థతను చర్చించుటకు.

To reduce the allotment of Rs. 3,10,55,000/- for Public Health by Rs. 100/-

కలరా, మశూచిలాంటి అంటువ్యాధుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకొనుటలో జరిగిన నిర్లక్ష్యం గురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 3,10,55,000/- for Public Health by Rs. 100/-

For not providing adequate supply of insulin bottles and bleaching powder for Cholera affected areas in the State.

To reduce the allotment of Rs. 3,10,55,000/- for Public Health by Rs. 100/-

(Small Pox) స్మాల్ పాక్స్ నివారణ కార్యక్రమమును రాష్ట్రంలో విస్తరింపచేయనందులకు.

To reduce the allotment of Rs. 3,10,55,000/- for Public Health by Rs. 100/-

హాస్పటల్స్‌కు తగినన్ని కలరా నివారణ మందులు సప్లయి చేయకపోవుటను గురించి.

To reduce the allotment of Rs. 3,10,55,000/- for Public Health by Rs. 100/-

కుష్టువ్యాధులవాళ్ళు మురాలుగా విజయవాడ పట్టణంలో జనసమర్థత యున్న ప్రాంతాలలో తిరుగకుండా అరికట్టకపోవుటను గురించి.

To reduce the allotment of Rs. 3,10,55,000/- for Public Health by Rs. 100/-

రాష్ట్రంలో అంటువ్యాధుల నివారణకు సత్వర చర్యలు తీసుకోకపోవుటను గురించి.

To reduce the allotment of Rs. 3,10,55,000/- for Public Health by Rs. 100/-

ప్రజారోగ్యశాఖ ప్రజల అనారోగ్య శాఖగా వున్నందువల్లనూ, మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ డైరెక్టరేట్లను కలిపి ఒకే డైరెక్టరేటుగా మార్చనందువల్లనూ.

The cut motions were negatived.

Demand No. XLIII—Capital Outlay on Improvement of Public Health—Rs. 1,01,09,000

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,01,09,000/- for Capital Outlay on Improvement of Public Health by Rs. 100/-

చీపురుపల్లి తాలూకా గర్భాం గ్రామంలో రూరల్ డిస్పెన్సరీ పెట్టేటందుకు గాను చర్చించుటకు.

The cut motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,01,09,000/- for Capital Outlay on Improvement of Public Health by Rs. 100/-

To criticise the Government of not utilising the epidemic diseases centre at Koritapadu, Guntur at a huge cost and kept locked since three years.

The cut motion was negatived.

Mr. Speaker : I shall now put the following motions to the vote of the House.

The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 6,29,59,000 under Demand No. XVIII - Medical."

"That the Government be granted a sum not exceeding Rs. 3,10,55,000 under Demand No. XIX - Public Health

"That the Government be granted a sum not exceeding Rs. 1,01,09,000 under Demand No. XLIII - Capital Outlay on Improvement of Public Health."

The motions were adopted and the Grants made.

Demand No. XI - Administration of Justice Rs. 1,17,87,000/-
Demand No. XII - Jails - Rs. 58,75,000/-

The Minister for Law and Information (Sri P. V. Narasimha Rao): Mr. Speaker, Sir. I beg to move :

"That the Government be granted a sum not exceeding *Rs.* 1,17,87,000 under Demand No. XI - Administration of Justice."

"That the Government be granted a sum not exceeding Rs. 58,75,000 under Demand No. XII - Jails."

Mr. Speaker : Motions moved

శ్రీ. పి. వి. నరసింహారావు : అధ్యక్షా. * Jail demand కు సంబంధించి నంతవరకు ఒక విపులమైనటువంటి ఈ చిన్నపుస్తకం అందించడం జరిగింది. జైలు డిమాండు గురించి వచ్చినటువంటి cut motions కు సంబంధించిన విషయాలు చాలావరకు దీంట్లో చర్చించడం జరిగింది. ఇంకా వీటితోపాటు ఒక చిన్నప్రకటన నేను చేయదలచుకొన్నాను. ఈ తెలుగుపుస్తకంలో, 7 వ పేజిలో ఆహారాన్ని గురించి తెలంగాణా ప్రాంతములోను, ఆంధ్ర ప్రాంతములోను ఆహార ప్రమాణాలలో వ్యత్యాసం ఉన్నదని చెప్పారు. ఈ రెండు ప్రాంతాలలోను అది సమన్వయం చేయడానికి, అంటే ఆంధ్రప్రాంతములో ఉండేటటువంటి ఆహారస్థాయిని తెలంగాణాలో ఉండేటటువంటి స్థాయికి తేవడానికి తీవ్రంగా పరిశీలన, ప్రయత్నం చేయబడుతున్నదని ఇందులో చెప్పబడింది. కాని ఈ matter Press కు పోయిన తరువాత ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ స్థాయిని పెంచడానికి ఒకలక్షా, 47 వేలు రూపాయలు అవసరముంటుందని అంచనా వేశారు. నేను Finance

* vide Appendix.

Minister గారితో ఈవిషయం చర్చించడం జరిగింది. ప్రస్తుత అత్యవసర పరిస్థితులలో ఇప్పుడే ఆ డబ్బు ఖర్చుపెట్టడానికి వీలులేదు. కాని ఒక firm commitment చేస్తున్నాము, ఈ emergency అయిపోగానే, immediate గా, దీనికి వేరే పరిశీలన అవసరం లేకుండా, దీనిని implement చేస్తామని, ఆ విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇక ఈ cut motions లో specific విషయాలు ఏమీ ఎక్కువగా లేవు. ఏమైన గౌరవసభ్యులు చర్చల సందర్భంలో చెప్పినట్లయితే, వాటిని రేపు నావద్ద చెప్పినట్లయితే, నావద్దఉన్న బోగట్టా ఇస్తానని మనవి చేస్తున్నాను. విశాలభావాలుగల విశాలాంధ్ర పత్రిక జైళ్ళకు పంపటం లేదని, దానినికూడ పంపించటానికి ఏర్పాటు చేయాలని చెప్పారు. జైళ్ళలో ఇస్తున్న పత్రికలన్నింటి గురించికూడ పరిశీలన జరుగుతున్నది. ఆ పరిశీలన త్వరలోనే ముగించి ఆ లిస్టునంతా మళ్ళీ అప్ టుడేట్ చేయాలని నిర్ణయం తీసుకొన్నాము. త్వరలోనే రివైజ్డ్ లిస్ట్ తయారు చేయబడుతుంది. విశాలాంధ్రపత్రిక ఆ రివైజ్డ్ లిస్ట్‌లో ఉంటుందా, లేదా, అన్న విషయంలో ఇప్పుడే నేనుఏమీ కమిట్ మెంట్ చేయలేనుగాని ఉంటుందని గౌరవసభ్యులు ఆశించవచ్చునని మనవిచేస్తున్నాను. ఎడ్మినిస్ట్రేషన్ అఫ్ జస్టిస్‌గురించి ఒకటి రెండు విషయాలు చెప్పవలసి ఉంది. గౌరవసభ్యులు ఈమధ్య రెండుసూచనలు చేసిఉండిరి. తెన్నేటి విశ్వనాథం గారు ఒక రిప్రజెంటేషన్ ఇచ్చినారు. ఎడిషనల్ సెషన్ జడ్జెస్ తాము అపీల్స్ డైరక్టుగా తీసుకోటానికి అవకాశం కల్పించవలెనని వారు రెండు మూడు నెలల క్రితం ఒక రిప్రజెంటేషన్ ఇచ్చిఉండిరి. తర్వాత కొందరు గౌరవ సభ్యులు ఇక్కడ, కౌన్సిల్‌లోకూడ యీ విషయం ఉగ్గడించడం జరిగింది. దానిమీద పరిశీలన జరిపి, ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానికి కావలసిన బిల్లు ఒకటి తయారుచేసి, ఇక్కడ ఎప్రూవ్‌చేసి (అది కంకరెంట్ లిస్ట్‌లోదికనుక) అది గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపించడం జరిగింది. అది రాగానే వీలయినంత త్వరలో దానిని ఇంట్రడ్యూస్ చేస్తామని మనవి చేస్తున్నాను. మిత్రులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు కొంతకాలంక్రితం ఒక రిప్రజెంటేషన్ ఇచ్చిఉండిరి. మన స్టేటులో కేవలం కాపీలుకొరకు దరఖాస్తు పెట్టుకొన్నప్పటికీ దానికి ఒక రూపాయి స్టాంప్ అంటించాలని ఒత్తిడి చేస్తున్నారని అది చట్టవిరుద్ధమని సరైనపద్ధతి కాదని వారు చెప్పారు. దానినికూడ పరిశీలించాము. అది చట్టవిరుద్ధమని ఖచ్చితంగా చెప్పటానికి వీలు లేకున్నప్పటికీ దానివల్ల వస్తున్న ఆదాయం అంతగా లేదుగనుక దానిని మనం ఛోరుగో కావటానికి అవకాశం ఉంటుందని నిర్ణయంతీసుకొన్నాము. ఇకమీదట రూపాయిస్టాంప్‌మీద ఇన్‌సిస్టెన్స్ అవసరం లేదని ఆర్డర్స్ జారీచేయటం జరుగుతుందని చెబుతున్నాను. కోర్టుబిల్డింగ్స్ గురించి కట్ మోషన్స్ వచ్చాయి.

మూడవ ప్రణాళికలో 75 లక్షల రు.లు మనం మొట్టమొదట అడిగితే, దానిని 25 లక్షలకు తగ్గించటం జరిగింది. బిల్డింగ్స్‌పొజిషన్ చాలా అసంతృప్తికరంగా ఉన్నదని చెప్పవలెను. కాని ప్లానులో లేనప్పుడు ప్రస్తుతం మనం చేయగలిగింది ఏమీ లేదు. ఇప్పుడు యీ ఎమర్జెన్సీ సందర్భంలో బిల్డింగ్స్‌ప్రోగ్రామ్స్ వీలైనంతవరకు తగ్గించవలెనని గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు, ఇతరపెద్దలు చెబుతున్నటువంటి విషయం సభ్యులకు తెలుసు. ప్రస్తుతం యీ కోర్టుబిల్డింగ్స్ గురించి ఏమీ చేయటానికి అవకాశం ఉండదని మనవి చేస్తున్నాను. అయినా యీ ప్లాను పూర్తయ్యేలోగా ఇంతవరకు మనం అనుకొన్నదాంట్లో ఏవైనా సేవింగ్స్ ఉన్నట్లయితే, ఆ సేవింగ్స్‌నుండి కొంతడబ్బు మనఫైనాన్స్ మినిస్టర్‌గారితోచర్చించి, యీ బిల్డింగ్స్ రిపేర్ కొరకు, చిన్నచిన్న బిల్డింగ్స్ కట్టటానికి అవకాశం ఉంటే, అందుకు తప్పక ప్రయత్నించబడుతుందని మనవి చేస్తున్నాను. తక్కిన విషయాలు యీ బుక్‌లెట్‌లో కవరైనవని మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులు ఇంకాఏవైనా కొత్త విషయాలు గురించి, తమ ఉపన్యాసాలలో చెప్పినతర్వాత, రేపు జవాబు చెప్పటానికి ప్రయత్నం చేస్తాను. ఈ డిమాండ్స్‌ను అంగీకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: జైల్స్‌డిమాండ్స్‌లో కమ్యూనిస్టు ప్రిజనర్సువగైరా రావచ్చును. But, actually this subject is being dealt with in the General Administration Department. If friends want to discuss that in this Demand also, they may do so and I will reply later in the reply to the General Administration Demand. Because matters relating to communist detenus are being dealt with by me and not the Law Minister. ఆ తర్వాత దినమే జి. ఎ. డి. డిమాండ్స్ వస్తాయి. అప్పుడు వారు యీ కమ్యూనిస్టు డిటెన్యూస్ గురించి, వారి ఎలవెన్సులు వగైరా గురించి రెయిజ్ చేస్తే బాగుంటుందని చెబుతున్నాను. If they agree, this can be discussed in the other demand.

Srimathi A. Kamala Devi: We agree, Sir.

Sri K. V. Narayana Reddy : If the hon. Minister gives a suitable reply for that in writing I will certainly not move cut motion No. 1162

Sri P. V. Narasimha Rao : If you want you can move the cut motion. Or even without your moving it I may reply.

Mr. Speaker : Let us avoid direct communication. If all Memberswho have given notice of cut motions or who have moved the cut motions want some assurance from the hon. Minister, that will not be proper.

Sir K. L. Narasimha Rao: If the hon. Minister replies for the cut motion in his reply, the hon. Member can then withdraw the cut motion.

Mr. Speaker : Yes, that is after the discussion. It cannot be before the discussion.

Demand No. XI—Administration of Justice— Rs. 1,17,87,000.

Sri K. V. Narayana Reddy, Mr. Speaker, Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,17,87,000 for Administration of Justice, by Rs. 100

(To discuss an ugly precedent set by the Minister of Law and Information for interfering in the day to day administration of justice with a view to support his group people.)

Mr. Speaker: Cut motion moved.

Sri S. Vemayya: I beg to move:

To reduce the allotment of Rs. 1,17,87,000 for administration of Justice, by Rs. 100.

To urge on Government to introduce Mobile Courts so as to ensure cheap and speedy Justice to the public.

To reduce the allotment of Rs. 1,17,87,000 for administration of Justice, by Rs. 100.

To urge on Government to move in the High Court for the vacation of the stay order issued in favour of Madras Milk supply union for retention of S. No. 11 measuring

252.00 acres, Devunikondiya Village, Sulurpet taluk, Nellore district, as the Government has already passed orders evicting the Madras Milk supply union from the land.

Mr. Speaker: Cut motions moved.

Sri A. Venkateswara Rao: Mr. Speaker, Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,17,87,000 for administration of Justice, by Rs. 100.

For empowering the Revenue Divisional Officers to deal Sec. 145 Cr.P.C. cases.

Mr. Speaker: Cut motion moved.

Sri Vavilala Gopalakrishnaiah Mr. Speaker: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,17,87,000 for Administration of Justice, by Rs. 100.

To impress upon the Government to make permanent the District Munsiff Court, Magistrate Court, Sattenapalli, Guntur District

Mr. Speaker: Cut motions moved.

Demand No. XII—Jails—Rs. 58,75,000/-.

Sri K. V. Narayana Reddy, Mr. Speaker: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 58,75,000 for Jails, by Rs. 100.

(To discuss the Jail Administration and of the amenities provided to the Prisoners.)

Mr. Speaker: Cut motion moved.

Sri S. Vemayya; Mr. Speaker, Sir, I beg to move:

To reduce the allotment of Rs. 58,75,000 for Jails, by Rs. 100.

వరంగల్లు జైలులోని ఖైదీలకు తమ బంధువులను, స్నేహితులను వారానికి రెండు వుత్తరాలు వ్రాసుకొనుటకు అడ్డుపడుతున్న జైలు మాన్యువలు (Manual) సవరించిన ప్రభుత్వ అశ్రద్ధను విమర్శించుటకు.

To reduce the allotment of Rs. 58,75,000 for Jails, by Rs. 100.

వరంగల్లులో వర్కింగు ప్రిజనర్స్‌కు గ్రాట్యుటీ తీసికోని పక్షంలో దానికి బదులు ఒక రోజు రెమిషన్ యివ్వ నిరాకరిస్తున్న ప్రభుత్వ విధానాలు విమర్శించుటకు.

To reduce the allotment of Rs. 58,75,000 for Jails, by Rs. 100.

వరంగల్లు జైలులో దాని కెపాసిటీకి మించి ఖైదీలను బంధించడంవలన తగినంత గాలి, విశ్రాంతి ప్రదేశములు లేక అనేక జబ్బులకు గురి అవుతున్న పరిస్థితిని చక్కబరచలేని ప్రభుత్వ విధానాలు విమర్శించుటకు.

To reduce the allotment of Rs. 58,75,000 for Jails by Rs. 100.

1962 నవంబరులో వరంగల్ సబ్‌జైలులో ఖైదీల మధ్య జరిగిన ఒక కొట్లాటను నివారించలేని ఫలితముగా పర్వతప్ప అనే ఖైదీ మరణానికి దారి తీసిన ప్రభుత్వ విధానాలు విమర్శించుటకు.

To reduce the allotment of Rs. 58,75,000 for Jails by Rs. 100.

To urge on Government to construct open Jails in the State.

Mr. Speaker: Cut motions moved.

Sri Pillalamarri Venkateswarlu: Mr. Speaker, Sir, I beg to move:

To reduce the allotment of Rs. 58,75,000 for Jails, by Rs. 100.

To discuss the failure of the Government to effect changes both in the administration set up and in the conditions of prisoners and their treatment.

Mr. Speaker: Cut motion moved.

Sri S. Vemayya: Mr Speaker, Sir, I beg to move:

To reduce the allotment of Rs. 58,75,000 for Jails, by Rs. 100

రాజమండ్రి జైలులోని పిలోనిట్టు డిటెన్యూలకు ప్రొటెక్టెడ్ వాటర్ సప్లై చేయఃపోవుటవలన డిటెన్యూలు తీవ్రమైన విరేచనాలకు, తదితరమైన అనారోగ్య పరిస్థితులకు దారితీసిన ప్రభుత్వ అశ్రద్ధను చర్చించుటకు.

To reduce the allotment of Rs. 58,75,000 for Jails by Rs. 100.

Failure to release all the Detenues at once.

To reduce the allotment of Rs. 58,75,000 for Jails, by Rs. 100.

For failure to bring about Jail Reforms and integrated Jail Rules for Andhra and Telangana.

For Failure to release all long standing and long term prisoners and recruit them for defence purposes.

Mr. Speaker: Cut motions moved.

Sri A. Venkateswara Rao: Mr. Speaker: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 58,75,000 for Jails, by Rs. 100

Failure of the Government to integrate the services of Bailiffs and process servers in Andhra Pradesh working in Courts.

To reduce the allotment of Rs. 58,75,000 for Jails, by Rs. 100.

Failure of the Government to equate the services of Nazims of Telangana area with those of Andhra area.

Mr. Speaker: Cut motions moved.

Sri G. Rama Rao: Mr. Speaker, Sir, I beg to move:

To reduce the allotment of Rs. 58,75,000 for Jails, by Rs. 100

To discuss about the sad events that occurred in the Central Jail Rajahmundry, ill-treatment of prisoners by the warders and leaving the warders only with fine of Rs. 10/- in the month of September 1962, Milk contractors mischief and inaction by the Jail authorities reported, non-enquiry against Kistamachari regarding the supply of rations etc.

Mr. Speaker: Cut motion moved.

Sri Vavilala Gopalakrishnaiah: Mr. Speaker, Sir I beg to move:

To reduce the allotment of Rs. 58,75,000 for Jails, by Rs. 100.

To impress on the Government the fact of still allowing Vessels to cook the food and for not providing sufficient mattresses blankets and urinal posts in the sub-jails.

Mr. Speaker: Cut motion moved.

శ్రీ ఎ వెంకటేశ్వరరావు (నరసంపేట): అధ్యక్షా, మంత్రిగారు తమ ప్రారంభోపన్యాసంలో కొన్ని కట్ మోషన్స్‌కు సమాధానం చెబుతూ, విశాల దృష్టితో, జైళ్ళలో విశాలాంధ్ర పత్రిక తెప్పించటానికి ఒప్పుకొన్నారు. అందుకు వారికి మా కృతజ్ఞతలు. జైళ్లలో ఉన్న పొలిటికల్ డిటెన్యూస్ గురించి జి. ఎ. డి. డిమాండ్స్ సందర్భంలో మాట్లాడవచ్చునని ముఖ్యమంత్రిగారు చెప్పారు. మంత్రి గారు ఇది ప్రశ్నోత్తరాల సందర్భంలో చెబుతూ, ప్రాసెస్-సర్వర్స్, జైలిఫ్స్ జీతాల విషయం ప్రభుత్వంయొక్క యాక్టివ్ కన్సిడరేషన్‌లో ఉన్నదని, కొందర

లోనే నిర్ణయం తీసుకొని అమలు జరుపుతుందని యీ ఫ్లోర్ మీద హామీ ఇచ్చారు. ఆంధ్ర తెలంగాణాల్లోని యీ ప్రాసెస్-సర్వర్స్ బైలిఫ్స్ జీతాల వ్యత్యాసం ఎంత అధ్వాన్నంగా, అయోమయంగా ఉన్నదో ఆలోచించండి. ఆంధ్రప్రదేశ్ ఏర్పడి ఏడు సంవత్సరాలైనా వారి జీతాల సమస్య ఇంతవరకు పరిష్కరించక పోవటం చాలా విచారకరము. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఆ విషయంలో ఒక నిర్ణయం తీసుకొని వారి జీతాల వ్యత్యాసం తొలగించాలని కోరుతున్నాను. ఇవాళ తెలంగాణాలో బైలిఫ్ యొక్క పే-ఒ. ఎస్. 25-35 రు,లు. దాని ఈక్వలెంట్ ఐ. జి. రు. 21-6-9 ప్లస్ డి. ఎ. రు. 12-12-9. ఆంధ్రలో అదే gradeకు pay scales revise అయినాక 70 రూపాయల నుంచి 100 రూపాయలు చేశారు. ఇక్కడ Bailiff యొక్క జీతం, నేడు ఉన్న పరిస్థితులలో అక్కడ Process Serverకు యిచ్చే జీతంకన్న తక్కువ ఉన్నది. ఇంత anomaly యింత disparity ఉన్నప్పుడు యిప్పటికికూడ ఒక నిర్ణయం తీసుకోక పోవడం ఎంతో విచారకరమో ఆలోచించమని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. Process servers యొక్క జీతం రు. 15-20 న. పై. అదికూడ O. S. దానికి equivalent గా I. G. రు, 12-13-9 పైసలు, D. A 12-13.9 పైసలు యిస్తు న్నారు. ఆంధ్రలో పనిచేసే process serversకు 50 రూపాయలనుంచి 65 రూపా యలవరకు యిస్తున్నారు. కనీసం class IV Employeesగా నైనా వీరిని గుర్తించ లేదు. ఇక్కడ వీళ్ల jobs pensionable jobs కావు. అక్కడ వాళ్లది pensionable job. ఇంతవ్యత్యాసం ఉన్నది. రోజుకు రూపాయి కూలి కూడ గిట్టడములేదు. ప్రభు త్వంయొక్క financial implications ఆలోచించినట్లయితే Process Servers యొక్క జీతం పెంచితే 10 వేల రూపాయలకన్న ఎక్కువకాదు. Administration లో ఏ ఒక్క leakage పట్టుకున్నా Process serversకు, Bailiffs కు యివ్వగలుగు తారు. కనీసం ఆంధ్రలో ఉన్నంత మేరకైనా యిచ్చినట్లయితే వాళ్ళకు ఒకవిధంగా సంతృప్తికరంగా ఉంటుంది. ఒక విధంగా న్యాయంచేసిన వాళ్లు అవుతారు. Administration of justiceలో justiceలేదు అనేపేరు సంపాదించుకోవడం బాగా ఉండదు అని మనవి చేస్తున్నాను. కోర్టులలో Nazirs పనిచేస్తూ ఉంటారు. వాళ్లకు కూడ వ్యత్యాసం ఉన్నది. తెలంగాణాలో పనిచేస్తున్న Nazirs యొక్క జీతం, pay scales revise కాకముందు యిక్కడ 85 రూపాయలు నుంచి 120 రూపాయలు ఉండేది. అక్కడ 90 రూపాయలనుంచి 150 రూపాయలు ఉండేది pay scales revise అయినాయి. ఇక్కడ ఉన్న scale ను అలాగే ఉంచి కొంత పెంచారు. అక్కడకూడ అదే విధంగా చేశారు, నాజిర్లయొక్క ఉద్యోగ ధర్మంలో లేక వాళ్ల నిర్వహించే విధులలో వ్యత్యాసం ఉన్నప్పుడు ఈ వ్యత్యాసం ఉంచితే కొంతవరకు

సమంజసంగా ఉండేది కాని అటువంటి వ్యత్యాసాలు లేవు. అక్కడ నాజిర్ ఏపని చేస్తాడో యిక్కడ నాజిర్ అదేపని చేస్తాడు. ఇక్కడ పనిచేసే Nazirsకు revise చేసిన pay scales ప్రకారం 115 నుంచి 150 రూపాయలు యిస్తున్నారు. అక్కడ 125 నుంచి 180 రూపాయలు యిస్తున్నారు. ప్రతి విషయంలోను integration పేరుతో ఎన్నో చట్టాలు చేసుకుంటున్నాము. కోర్టులలో పనిచేసే ఉద్యోగస్థులవరకు, వీటియొక్క integration ఎన్నడు జరుగుతుందో ఏమోగాని యింతవరకు అయోమయంగానే ఉన్నది. తెలంగాణాలో పనిచేస్తున్న prosecuting officers, ఆంధ్రలో పనిచేస్తున్న prosecuting officersకు కొన్ని వ్యత్యాసములు ఉనట్లు యిదివరకు ప్రశ్న సందర్భంలో మంత్రిగారికి తెలియపరిచాము. మంత్రిగారు సమాధానం చెబుతూ వీటన్నిటిని integrate చేస్తున్నాము. తెలంగాణాలో పనిచేస్తున్న prosecuting officers directగా collector క్రింద ఉండేటట్లు చేస్తున్నాము అని వారు హామీ యిచ్చారు. కాని యింతవరకు అటువంటిదేమి జరగలేదు. అది కేవలం హామీగానే ఉండిపోయింది. కోర్టులలో copyists పని చేస్తున్నారు ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు కాక పూర్వం minimum qualification లేకుండా కూడ పనిచేస్తూ ఉండేవారు. తరువాత కనీసం typewriting నేర్చుకొన్నవారై English languageతో సంబంధం ఉండి తెలిసినవాళ్ళు ఉంటే వాళ్ళందరిని retain చేయవచ్చునని High Court నుంచి ఉత్తరువుల ప్రకారం copyistsను appoint చేయడంకూడ జరిగింది. కాని ఇప్పుడు ఆ copyists అందరిని retrenchment చేస్తున్నారు. Notices వచ్చినాయి. దాదాపు చాలమట్టుకు copyists ను remove చేయడం జరిగింది. సంవత్సరం పూర్వం తెలంగాణా దీనికి అందరు కలిసి అప్పుడుఉన్న మినిస్టర్ గారికి ఒక memorandum యివ్వడం జరిగింది. కాని ఇంతవరకు ఏ చర్య తీసుకోవడం జరగలేదు. క్రొత్తగా process servers గురించి High Court నుంచి ఒక ఉత్తరువు జారీచేశారు. విశాలాంధ్ర ఏర్పడిన తదుపరి appoint అయిన process servers గురించిHigh Court నుంచి ఒక ఉత్తరువు వచ్చింది. R. C. No. 4191/66 dated 30-1-1963. ఆ ఉత్తరవులో "As the system of process servicing which is prevalent in the Andhra area has not yet been introduced in Telangana area, the question of payment of salaries to the process servers' establishment as in the case of Andhra region does not arise. The pay and allowances of the said establishment will have to be paid as per the old scales as mentioned below (which I earlier mentioned). Now these scales will also apply to those who have been appointed after 1-11-1956, i.e., after the formation of Andhra Pradesh."

"I do not understand how this order has been passed." అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు అయినాక process servers ను appoint చేసేటప్పుడు తెలంగాణాకు వేరే scales ఆంధ్రకు వేరే scales యిస్తూ appoint చేయడం ఎలా జరుగుతుందో అర్థంకాలేదు. ఇన్ని సంవత్సరాలనుంచి వాళ్ళు pay తీసుకుంటు వచ్చారు. మొన్న ఈ వుత్తరువు జారీచేసి పాత scales లోనే ఉంచడానికి నిర్ణయం చేశాము అని order వచ్చింది. ఈ విషయం ఆలోచించమని మనవి చేస్తున్నాను. High court వ్యవహారాలలో Article 229 of the Constitution ప్రకారం direct appointment కావలసివస్తే Public Service commission యొక్క consultationతో appoint చేసే అధికారం High courtకు ఉన్నది.Emergency రాకపూర్వం High courtలో చాలఖాళీలు ఉండేవి. ఆ ఖాళీలన్ని 229 Article క్రింద direct recruitment చేయడం జరిగింది. దానివల్ల యిదివరకు అక్కడ పనిచేస్తున్న L.D.C. లకుగాని, U.D.C. లకుగాని, translationsకు గాని దొరకవలసిన promotion దొరకకుండా పోయింది. ఆ విషయంలో Public Service Commission యొక్క consultation కూడ అవసరం అది తీసుకోనట్లు తెలుస్తున్నది. High Court వ్యవహారం కాబట్టి State Government Governor గారికి ఈ విషయం తెలియ పరచి interference చేసుకోవలచిన అవసరం ఉన్నదేమో ఆలోచించమని మనవి చేస్తున్నాను. Article 229 చదివి వినిపిస్తాను. "Appointment of officers and servants of a High Court shall be made by the Chief Justice of the Court or such other Judge or officer of the Court as he may direct.

Provided that the Governor of the State may by rule require that in such cases as may be specified in the rule no person not already attached to the Court shall be appointed to any office connected with the Court save after consultation whith the State Public Service Commission".

So it is in very clear teıms. కాబట్టి మంత్రిగారు ఆలోచించాలి. Public Service Commission యొక్క consultation తీసుకుంటే సమస్యేరాదు. తీసుకున్నారా లేదా తీసుకోకపోతే State Government through Governor ఏదో ఒక ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. అలా చేయకపోయినట్లయితే promotions దెబ్బతిని అసంతృప్తికి కారణమై పనియొక్క విధానంలోనే నష్టం జరుగుతుందని మనవిచేస్తున్నాను. మరొక విషయం. ఫిబ్రవరిలో పంపాస్ అయిన స్టూడెంటుక్కు ప్రొఫెషన్‌లోకి డైరెక్ట్‌అడ్మిషన్ యివ్వవలసిందిగా యీమధ్య బార్ కౌన్సిల్ వారు ఒక తీర్మానంచేసి పంపించారు. ఇదివరకు యీ అప్రెంటిస్‌షిప్ పిరి

యడ్ రెండు సంవత్సరాలు ఉండేది. తరువాత దీనిని తీసివేశారు. ప్రొఫెషన్‌లోనికి డైరెక్టు అడ్మిషన్‌కు అవకాశం కల్పించారు. ఆ తరువాత దానినికూడా తీసివేశారు. కనీసం దీనిని రేపు వచ్చే examinations వరకైనా extend చేయండి. ఎందుకంటే— బార్ కౌన్సిల్-అడ్వకేట్స్ యాక్టుక్రింద యింతవరకు రూల్సు ఫ్రేమ్ కాలేదు. ఆ రూల్సు ఫ్రేమ్ అయ్యేంతవరకు వానికి ఆ అవకాశం కల్పించడం అవసరం. దీనిని గూర్చి ఆలోచించవలసినదిగా కోరుతున్నాను.

అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ విషయమున్నది. ఈ నాడు అమలులోనున్న కోర్టుఫీపద్ధతి బీదవానికి న్యాయమును అందుబాటులో లేకుండా చేస్తున్నది. దీని గురించి చాలా ఆందోళన జరుగుతున్నది. దీనిపై ఎమినెంట్ లాయర్స్ బ్యారిస్టర్స్ అడ్వొకేట్ జనరల్, లా-కమిషన్ తమ అభిప్రాయములను యివ్వడం జరిగింది. ఈనాటి పరిస్థితిలో 'లిటిగేషన్'ను పరిష్కరించే విధానంలో చాలా కష్టాలు వున్నాయి. State subject గనుక కోర్టు ఫీను హెచ్చించే అధికార స్టేట్ గవర్నమెంట్ చేతిలోవున్నది. సంవత్సరానికి సంవత్సరం దీనిని పెంచుకుంటూ పోతున్నారు. ఈ భారమంతా డైరెక్టుగా ప్రజలపై పడుతున్నది. అందువలన వారు న్యాయాన్ని పొందలేకపోవడం జరుగుతున్నదని లా-కమిషన్ తన రిపోర్టులో స్పష్టంగా చెప్పింద. అడ్వకేట్ జనరల్ పటల్‌వాడీ దానికి అధ్యక్షులు. బహుశా ఆ రిపోర్టును స్టేట్ గవర్నమెంటుకూడా యీపాటికి చదివేవుంటుందని అనుకుంటాను. తమ అభిప్రాయాన్ని వారు అందులో చాలస్పష్టంగా చెప్పారు. India is the only country with a democratic system of Government which levies tax on litigatian. No such taxation existed either during the Hindu or Muslim rule. It is only during the British rule that Court-fee was imposed by way of Bengal Regulation and Madras Regulation. ఆ రెగ్యులేషన్‌లోని ప్రియాంబుల్ గూర్చి మెకాలేగారు ఒక అభిప్రాయాన్ని యిచ్చివున్నారు " The object of the Preamble was to preven vexatious litigation in court. అని చెప్పారు కనుక 'లిటిగేషన్' లోని ఆ కష్టాలను తొలగించి నామినల్‌గా దానిపై విధించి, సామాన్య ప్రజలకు న్యాయం అందుబాటులో వుండేటట్లుగా చేయవలసిందిగా కోరుతున్నాను. That is a preamble eminently absurd ever drawn in the history of law. అంతేగాక, లా కమీషన్‌వారు అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్‌పై ఎంత ఖర్చు అవుతున్నది, క్రిమినల్ జస్టిస్‌పై ఎంతఖర్చు అవుతున్నదనే విషయాలుకూడా లేవదీశారు. వీటిబాధ్యతకూడా రాష్ట్రప్రభుత్వంపై వుంటుంది. ఈ బరువుభారాన్ని సివిల్ లిటిగెంట్స్‌పై వేయకూడదనికూడ వారు చెప్పారు. ఇంక ఆర్థికవిషయాలు గనుక పరిలిశీస్తే అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్‌లో 147.14 లక్షలు ఆదాయం ఉంది.

ఖర్చు (చార్జ్‌డ్ అకౌంట్‌లో) 188.86 లక్షలు వుంది. దీనినిబట్టి యిందులో చాలా మిగులుతున్నట్లుగా తెలుస్తుంది. అలాగే క్రిమినల్ జస్టిస్ విషయమున్నది. That is the duty of the State Government and it should not borne out of civil justice. అందువలన కోర్టుఫీని నామినల్ చేయడం చాలాఅవసరం. ఇది పంవత్సర సంవత్సరానికి పెరిగిపోతున్న విషయాన్ని మీరు లెక్కలతోసహా చెప్పారు. అలాగే లీగల్ ఎయిడ్ విషయమున్నది. వీటన్నింటిని గురించి ఆల్ ఇండియా థర్డ్ యాన్యువల్ కాన్ఫరెన్సులో కొన్ని అభిప్రాయములు యిచ్చారు. వారు యిచ్చిన అభిప్రాయాలు, సూచనలు దృష్టిలోనికి తీసుకుని ఆలోచించవలసిందిగా న్యాయశాఖా మంత్రిగారిని కోరుతున్నాను. That a counsel at Government expense to defend a person without means when he is liable to be punished with imprisonment. అటువంటిచోట్ల రాష్ట్రప్రభుత్వం తప్పనిసరిగా ఆవిధంగా చేయవలసివుంటుంది. " In proceedings under S. 488, Cr.P.C.; at the time of final hearing of jail appeals...the wording should be amended suitably, by substituting the word 'poor person' or 'assisted person' for the word 'pauper', and provide exemption from payment of court-fee even in the case of persons who do not own property worth Rs. 1,000/- అని యీమధ్య వారు రికమెండ్ చేశారు. అంతే గాకుండా It was also suggested that the State should enable a person not only to sue as a pauper but also to defend a suit or proceeding as a pauper and grant exemption not only from court-fee but also from other process fee and other incidental charges. అని యీ రకంగా స్పష్టంగా ఆ కాన్ఫరెన్సులో తెలియజేయటం జరిగింది. ఆవిధమైన సంస్కరణలు ఈనాడు చేయకపోతే లాభంలేదు. సమయం తక్కువగా వున్నందున వివరాలలోనికి ఎక్కువగా నేను వెళ్ళడానికి సాధ్యం కావడంలేదు. 1953-54 కు సంబంధించి ఆరు నెలల రెవిన్యూ ఎక్స్‌పెండిచర్ చూపించారు. అప్పట్లో ఆదాయం 40, 91, 782 రూపాయలు అయితే, ఖర్చు 24, 48, 471 రూపాయలు అని చెప్పారు. ఇందులో ఎంత మిగులుతుందో యీ లెక్కలబట్టి తెలుస్తుంది, కాబట్టి కోర్టు ఫీనామినల్ చేయవలసిన అవసరం ఎంతయినా వున్నది. అలాగే బీదవారికి లీగల్ ఎయిడ్ యిచ్చే విషయం వుంది. It is only the Kerala State where this system although to a limited extent was introduced in the year 1957. అని All India Conference లో వారన్నారు. అందువలన కనీసం వీటిని అయినా తప్పక అమలు చేయడానికి లా మినిస్టర్‌గారు ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను. జైల్సుకు సంబంధించిన విషయాలు మిత్రుడు సుబ్బయ్యగారు విపులంగా మాట్లాడతారు. వరంగల్లు జైలుగురించి మాత్రం నేను రెండుమాటలు చెబుతాను.

అక్కడ కార్పెట్స్ మొదలైనవి తయారుచేస్తున్నారు. దానివలన వచ్చే ఆదాయ వ్యవహారాను గురించి ఏమీ తెలియజేయలేదు. అక్కడ అది ముఖ్యమైనపరిశ్రమ. పరిశ్రమలు ప్రారంభించమని మంత్రిగారు స్వయంగా తమ note లో చెప్పారు. కనుక సెంట్రల్ జైల్సు. డిస్ట్రిక్టుజైల్సులో ఎక్కడెక్కడ ఏ యే పరిశ్రమలు ఉన్నాయి, అక్కడ ఎంతెంత ఆదాయం వస్తున్నది, ఖైదీలకు ఏవిధంగా యిస్తున్నారనే వివరాలు చెప్పాలి. అవిఏమీ యిందులో లేవు. ఈ సందర్భంలోనే అండర్ట్రయల్ ప్రిజనర్స్ గూర్చి చెబుతాను. ఒకప్పుడు సబ్‌జైల్స్ వుండేవి. మధ్యలో ఒకసారి తీసివేసి తిరిగి ప్రవేశపెట్టారు. అక్కడ భోజన సదుపాయాలు, లెట్రిన్ యితర శానిటరీ కండిషన్సు ఏమీ చూడడంలేదు. దీనివలన అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. కనుక ఈ పరిస్థితిలో మార్పు తీసుకురావాలి. వీరికి యిచ్చే ఆర్థికమైన సహాయం విషయంలోకూడా తగు శ్రద్ధతో చూడవలసిందిగా కోరుతున్నాను

శ్రీ కె. పున్నయ్య : (పొందూరు) అధ్యక్షా, మంత్రిగారు ప్రతిపాదించిన పద్దును బలపరుస్తూ నేను కొన్ని ముఖ్యవిషయాలు చెప్పదలచాను. ఈ మంత్రిగారు చాలచురుకుగా పనిచేస్తున్నందుకు సంతోషం. వారు యీ పోర్టుఫోలియో తీసుకున్నప్పటినుండికూడ ప్రతిజిల్లాకు వెళ్ళి ప్రత్యేకంగా అనేక విషయాలు తెలుసుకుంటున్నారు. అందుకు వారి నభినందిస్తున్నాను, మా శ్రీకాకుళం జిల్లాకుకూడ త్వరగా రావాలని వారిని ప్రార్థిస్తున్నాను. ఈ డిమాండును ప్రతిపాదిస్తూ బిల్డింగ్స్ విషయమై ఏమీ చేయలేము అని వారి ఇనెబిలిటీని తెలియచేశారు. అందువల్ల యీ సందర్భంలో మేము సూచనలు చేయడానికి ప్రయత్నించలేకపోతున్నాము. అత్యావసరంగా కోర్టుబిల్డింగు కావలసినచోట్లలో అయినా యీ ఎమర్జన్సీ పరిస్థితులను అప్లయి చేయకుండా, బిల్డింగ్సు ఏర్పాటు చేయాలని ప్రార్థిస్తున్నాము. శ్రీకాకుళం జిల్లాలో బైఫర్కేషను అయినతరువాత కలెక్టరు ఆఫీసులోనే జిల్లాకోర్టు ఏర్పాటుచేశారు. అది చాల కంజెస్టడ్‌గావుంది. ఆబిల్డింగు రీమోడలింగ్ జరగాలి. సబ్‌కోర్టుకు బిల్డింగు కావాలని చాలాకాలంనుంచి అధికార్లు తెలియజేస్తున్నారు. ప్రభుత్వం అందుకు ప్రయత్నిస్తున్నదో లేదో తెలియదు. బార్‌రూమ్‌కూడ ఏర్పాటు చేయాలని చాలాకాలంనుంచి ఎడ్వకేట్స్ బార్ అసోసియేషన్‌వారు పూర్వం బ్రహ్మానందరెడ్డిగారు ఈ శాఖకు మంత్రిగా వుండగా రిప్రజెంటేషను చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారక్కడకు వచ్చినప్పుడుకూడ తెలియజేయడం జరిగింది ఆ రిప్రజెంటేషన్సును సానుభూతికరంగా అలోచించారని ప్రార్థిస్తున్నాను. అడ్వకేట్స్ చాలమంది వుంటారు కాబట్టి వారికి వస్తున్న ఆదాయాలలోంచే రూమ్స్ పెట్టుకుంటే బాగుంటుందని చాలమంది అభిప్రాయాలు

తెలియచేస్తుండడం అప్పుడప్పుడు వింటుంటాము. ప్రభుత్వంవారు మాత్రం అటు వంటి ఆలోచన చేయకూడదు. కోర్టుకు ఎంత ప్రాధాన్యత వున్నదో అట్లాగే బార్ రూముకుకూడ అంత ప్రాధాన్యతనిచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరు తున్నాను. చాల కోర్టులలో ఫర్నిచరు లేకుండావుంది. జుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్స్ కోర్టులలో 5-0 కుర్చీలుమాత్రమే వుంటాయి. చాలమందిఅడ్వకేట్సు—20 మందివరకు — అక్కడకు వస్తుంటారు. వారు కూర్చోడానికి తగినవసతి వుండదు. మేజిస్ట్రేట్ కోర్టులలోను, తక్కిన కోర్టులలోను ఫర్నిచరు ప్రొవైడ్ చేస్తే అడ్వకేట్స్ చాల సంతోషపడతారు. ఇందువిషయమై పభుత్వం ఎక్కువశ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. జుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టుల లోను, మున్సిఫ్ కోర్టులలోను లైబ్రరీలు లేవు. అక్టులుంటాయిగాని. రిపోర్టులకు సంబంధించినవి లేవు. అడ్వకేట్స్ యిచ్చిన రిపోర్టులు వెరిఫై చేసుకోడానికి వీలుం టుందిగాని వారు గట్టిగా స్టడీచేసి తగిన రూలింగ్స్ యివ్వడానికి అవకాశం లేకుండా వున్నది. కోర్టులలో రిపోర్టులకు సంబంధించినవి లేకపోవడంవల్ల యిబ్బంది వున్నది. కొన్ని మెజిస్ట్రేట్ కోర్టులలో రిపోర్టులకు సంబంధించినవి లేకపోవడంవల్ల ఇబ్బంది వున్నది. కొన్ని మెజిస్ట్రేట్ కోర్టులలో **Andhra Law Times** కు సంబంధించిన రిపోర్టులుకూడ లేవని భోగట్టా వుంది. ఎ. ఐ. అర్. కు సంబంధించిన రిపోర్టులుకూడ లేవు. రాష్ట్రంలో వున్న అన్ని కోర్టులలోను ప్రభుత్వానికి కొంత ఖర్చుఅయినాసరే, పునరాలోచించి, యిది ఒక నెససరీ ఎక్స్పెండిచరుగా భావించి తగు సదుపాయాలు చేయించాలని ప్రార్థిస్తున్నాను. బార్ అసోసి యేషనుకుకూడ సబ్‌స్క్రిప్షన్స్ లిమిటెడ్‌గా వుండాలి. వారు లైబ్రరీ మెయిన్‌టెయిన్ చేయాలంటే చాల కష్టం. కాబట్టి వారికికూడ ఫినాన్షియల్ అసిస్టెన్స్ యిస్తే చాలా బాగుంటుంది. లిటిగెంట్ పబ్లిక్‌కుకూడ షెడ్స్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. దీనిగురించి ఎవరూ ప్రత్యేకశ్రద్ధ తీసుకోవడంలేదు. రిప్రజెంటే షనులు ప్రభుత్వానికి వెడుతున్నాయి గాని ప్రభుత్వం ఇందుకు పూనుకోవడంలేదు. మన రాష్ట్రంలో లా కమిషన్ ఏర్పాటు చేశారు. చాల సంతోషం. వారిస్తున్న రిపోర్టులు ప్రభుత్వం ఎంతవరకు అమలు చేస్తున్నదో తెలియదు. టెనెన్సీ లాస్ గురించికూడ వారు అడ్వకేట్స్‌కు, కొంతమంది పబ్లిక్‌కుకూడ ఒక క్వశ్చనీర్ పంపించారు. రికమెండేషన్స్ చేయడంకూడ జరిగింది. లా కమిషన్ యీ ప్రభుత్వం చేత ఏర్పాటు చేయబడింది. ప్రభుత్వానికి ముఖ్యమైన విషయాలలో సలహాలివ్వవల సిన కమిషను అది. ప్రభుత్వం చేసే చట్టాలలో వారు చెప్పినప్రకారం ఇంట్రడ్యూస్ చేయనప్పుడు ఆ లా కమిషన్ యొక్క పర్పస్‌కు జస్టిస్ చేస్తున్నామా లేదా అనేది కూడ చూడాలి.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: లీగల్ యాస్పెక్ట్? లేక...

శ్రీ కె. పున్నయ్య: లైసెన్సీకి సంబంధించి కోర్టులయొక్క జూరిస్‌డిక్షనుకు సంబంధించి చెబుతున్నాను. ఇది జుడిషియల్ ఆఫీసర్సుకే ఇంట్రస్ట్ చేస్తే మంచిదని వారు స్పెసిఫిక్‌గా రికమెండ్ చేయడం జరిగింది. రెవిన్యూ మంత్రిగారుకూడ శ్రద్ధ తీసుకుంటున్నారు కాబట్టి దాని జూరిస్‌డిక్షను రెవిన్యూ కోర్టుకు కాకుండా జుడిషియల్ ఆఫీసర్స్‌కు యివ్వడం చాల మంచిది. దీనిని ప్రభుత్వం గమనించాలి. పూర్ మాన్‌కు లీగల్ అసిస్టెన్సు చాల అవసరం. ఎ.పి.పి.ఎస్. కాగ్నైజబుల్ అఫెన్సు మీద కండక్ట్ చేస్తుంటే అక్యూజ్డ్ అయిన మనిషి ప్రయివేట్ కంప్లయింట్ పెట్టుకుంటే అతనికి లీగల్ అసిస్టెన్సు లేదు. పూర్ మాన్ అక్యూజ్డ్ అయినప్పుడు డిఫెండు చేసుకోడానికి అవకాశం లేదు. పోలీసు కేసులలో కూడ డిఫెండు చేసుకోడానికి లీగల్ అసిస్టెన్సు లేదు. ఇంతకుముందు ఒక మిత్రులు చెప్పినట్లు పాపర్ అప్లికేషను అంగీకరించడంలో, అతను పాపర్‌గా రికగ్నైజ్ చేయబడుతున్నాడు. అతను తన కేసును ఏవిధంగా డిఫెండు చేసుకోగలడు? సివిల్ కేసెస్‌లోగాని, క్రిమినల్ కేసెస్‌లోగాని లీగల్ అసిస్టెన్స్ యివ్వడం చాల సమంజసం. మనం త్వరత్వరగా ముందుకుపోతున్నాము. అభివృద్ధి కార్యక్రమాలు సాధిస్తున్నాము. అక్యూజ్డ్ తన మీద కేసు అక్రమమైనా డిఫెండు చేసుకోడానికి డబ్బు లేద:. డిఫెండు చేసుకోలేని పరిస్థితిలో కన్‌విక్ట్ అయినప్పుడు తగిన ఆపర్చ్యూనిటీ యివ్వాలి. అడ్వకేటును పెట్టుకొనే అవకాశం కలిగిస్తే సంతోషం. దీనిని గురించి ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో ఆలోచించాలి. తాలూకాలో సబ్ మేజిస్ట్రేట్ కోర్టులు వున్నాయి. డెప్యూటీ తహశీల్దారు ఆఫీసు వుండే సబ్ తాలూకాలు కూడ వుంటున్నాయి. డెప్యూటీ తహశీల్దారులున్న హెడ్‌క్వార్టర్సుకు మేజస్ట్రేట్స్ కాంపుకు—వారానికి ఒక రోజు కాంపుకు వెడితే ఆ ప్రాంతంలోవున్న కక్షిదారులకు సదుపాయంగా వుంటుంది. ఈ విషయంకూడ ఆలోచించాలి. తాలూకా హెడ్‌క్వార్టర్సులో జుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్స్ వున్నట్లుగానే మున్సిఫ్ కోర్టులుకూడ వుండడం చాల అవసరం. లేకపోతే ఒక స్మాల్ కాజ్ ఎఫయిర్ గురించి ఎంతో దూరం పోవలసి వుంటుంది. అందుకు ఖర్చు అవుతుంటుంది. జుడిషియరీని ఎగ్జిక్యూటివ్ నుంచి సెపరేట్ చేసినతరువాత—జుడిషియల్ ఆఫీసర్స్‌గా వేస్తున్నారు. వారి పొజిషనుకు, డిగ్నిటీకి, డెకోరంకు సరిపడునట్లు జీతభత్యాలు యిస్తున్నామా లేదా అనేదికూడ ప్రభుత్వం గమనించాలి. వారికి స్టేటస్ కల్పించినప్పుడు వారు జీవితాన్ని వున్నత పథంలో జీవించడానికికూడా తగిన జీతాలు—హెచ్చు జీతాలు యివ్వడం చాల అవసరం.

శ్రీ జి. గంగారెడ్డి (ముధోల్): అధ్యక్షా, ఈ డిమాండులను నేను బలపరుస్తూ కొన్ని సలహాలను చెప్పదలచుకున్నాను. పాతకాలంలో జైలు అంటే నరక

ప్రాయంగా కనపడేది. జైలు అంటేనే నేరం చేయడానికి భయపడేవారు. ఇపుడు జైలు అనడానికి బదులు సుధార్ భవన్ అని చెబితే బాగుంటుందేమో. Under-trial గా వుంటే జైలు నరకం అనిపించేది. ఇపుడు జైళ్ళు స్వర్గరూపంగా అవుతున్నాయి. వైద్యం, తిండి మొదలైన సౌకర్యాలు ఇంటివద్దకంటే జైలులోనే బాగా జరుగుతాయి. జైలులోపల రు 8 లు వరకు తనకు కన్పించేది బయటకు వచ్చేసరికి తిండి, వైద్యం మొదలైన సౌకర్యాలులేక జైలులోనే బాగా ఉన్నదని అనిపిస్తుంది. Under trial గా వుండి విడుదల అయితే భయపడి దొంగతనం చేసేవారుకాదు. పోలీసు ఠాణాలలో వున్నా భయపడతారు. కర్నూలునుంచి సారా బట్టీలు పట్టిన కేసులవాళ్ళు నిజామాబాదు జైలులో వుండగా వచ్చేవారు రాగానే దణ్ణంపెట్టి మూడు మాసాలే ఎందుకు ఇచ్చారు, ఆరు మాసాలు ఇస్తే సరిపోయేది అనుకునేవారు. మన రాష్ట్రంలోని సాధారణ ప్రజల తిండిసౌకర్యాలతో పోలిస్తే అక్కడ స్వర్గతుల్యంగా ఉంటుంది. నా ఉద్దేశం వారికి సుఖం తక్కువ చేయాలని కాదు. అలవాటుపడ్డ మనిషి కాబట్టి ఆ రకంగా ఖర్చులు దొరుకుతూంటే బైట ఉంటాడు. స్వతంత్రం వచ్చినతరువాత దొంగతనం మొదలైనవి చేసేవారి సంఖ్య దినదినం పెరిగిపోతోంది. అలవాటుపడి ఆ విధంగా చేస్తున్నాడు. జైలులో పరిశ్రమలు నేర్పుతామని అన్నారు. అక్కడ పనిచేసి బైటకు వచ్చినతరువాత పనులు దొరుకవు. ఎందులోనికి తీసుకోవడానికైనా భయబడుతూంటారు—దొంగకదా అని. అతనిని పనికి పిలువరు. పనిలేక బాధపడుతూండడంవల్ల మరల నేరంచేసే అవకాశం వస్తుంది. బైట ఉండడమే నరకం అనుకుని, జైలులోనే సుఖం అనుకుని మరల నేరం చేయడానికి తయారవుతాడు. అక్కడ వుండే పరిశ్రమలకు బోర్డుపెట్టి జైలులో శిక్షపొంది వచ్చినవారికి అందులో పని ఇవ్వడానికి సౌకర్యాలు కలుగచేస్తే ఆయన నేర్చుకుని ఆ విధంగా చేసేవాడు. Under trial గా వున్నపుడు చాలా కష్టంగా ఉంటుంది. Under trial గా ఉన్న భాగం జైలుశిక్షలోనుంచి పరిహారం ఇస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. జైళ్లకు visitors అని నియమిస్తూంటారు. వారు వస్తున్నారా? పెద్ద జైళ్ళలో సామాన్యంగా తక్కువ కష్టాలు ఉంటాయి, వారికి సంఘం ఉంటుంది; నాయకులుంటారు; పంచ్, సర్పంచులు వుంటారు. సబ్ జైల్సులో అంతగా సౌకర్యాలు ఉండవు. అక్కడా Visitors కు సౌకర్యాలు ఇవ్వాలని కోరుతున్నాను. ఖైమసలో కోర్టు బిల్డింగ్‌కు ఏమాత్రం సౌకర్యాలు లేవు, పురాతనమైన ఇల్లు. గోడలు పడిపోతూంటాయి. వర్షము పడుతూనే ఉంటుంది. కోర్టుకు బిల్డింగ్ కట్టించడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి: అధ్యక్షా, జైల్సు డిపార్టుమెంటు గురించి నోటుతో చెప్పారు. లా కోర్టుల గురించి నోటు మాకు రాలేదు. అది చదువుకునే

అవకాశంకూడా మాకు కలుగలేదు. తరువాత మన ప్రణాళికలద్వారా అభ్యుదయము సాధించామని చెప్పి, తరువాత మానవులకు సామాన్య ప్రజలు ఆర్థికంగా బాగు పడాలనిచెప్పి కొన్ని లక్ష్యాలను సాధించుకొనుటకు వికేంద్రీకరణ చేసినాము. కాని వానికంటె ముఖ్యంగా మన కోర్టుస న్యాయశాస్త్రము తద్వారా వాటికి సంబంధించినటువంటి litigation వాటికి సంబంధించిన procedure simplify చేయాలని చెప్పేసి, దానికి ఎన్నో కమిటీస్, ఎన్నో కమిషన్స్ కేంద్ర ప్రభుత్వము పెట్టినాకాని ఇంతవరకు స్టేట్ గవర్నమెంట్సు ఏమిటైనా ఆలోచించి మరి సామాన్య మానవులకు తగినట్లుగా యీ litigation ఇంత కాకుండగా Justice delayed-justice denied అని చెప్పి ఏ పదమైతే ఉన్నదో అది కాకుండా బాగా మన ప్రణాళికలకు అనుగుణంగా వుండాలని చెప్పేసి Commissions ఏమీకావు. ఈ Law Commissions వచ్చినాగాని మన English Laws 18 వ శతాబ్దంలో systematise కాక పోవడంకాదు. మనదగ్గర systematise అయిపోయినవి. మనది కామన్‌లా కాదు. మనకు tradition కాని unwritten constitution లేదు. Constitution అయి పోయింది. మొన్ననే. అది అయిన తరువాత కూడా ఏదో యీ ప్రజా ప్రభుత్వంలో regular intereference తప్పకుండా జరుగుతూనే వున్నది. Ministers fancies అవి ఉండనే ఉంటాయి. వాళ్ళ Whims and fancies పైన administration నడుస్తున్నదికాబట్టి కొంతవరకు లా కోర్ట్సు సామాన్యులకు రక్షణ అని అనుకొనేది జరిగింది. తరువాత యీ స్టేట్ గవర్నమెంటు గుర్తించినదో లేదో గాని న్యాయశాఖ చాలా గొప్పశాఖ. ఏదో స్టేట్ మినిస్టరు ఉన్నాడు కాబట్టి దానికి importance ఇవ్వవద్దు అని మేము మాత్రం భావించడలేదు. అది చాలా గొప్పదని దానికి రెండురోజులు కేటాయించారు, discussions అని, అది తక్కువ అనే discussion కు అది చాలా ముఖ్యమైనదనీ నేను మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. అధ్యక్షా, తరువాత మన కోర్టుస యీ మధ్యన జరిగినటువంటి interference అది చూస్తే నాకు 18 వ శతాబ్దంలో అప్పటి contemporary legal expert విలియం సేగల్ చెప్పినది ఎలా sum up చేసినదీ ఇక్కడ అది జ్ఞాపకం వస్తున్నది. అది నేను చేస్తున్నాను. The common Law was absolutely beyond comprehension of the lay man and had become the most highly prized and exclusive possession of a professional class. మనది మాత్రం common law కాదు. అయినా కానీ దానికి దీనికి ఏమీ తేడా అవుపడటంలేదు. ఆ తరువాత అక్కడ disorder, chaos ఎంత వుండెనో అంతకన్న ఎక్కువ యిక్కడకూడా వున్నదని నేను అనుకుంటున్నాను. అక్కడ మాత్రం అసలు Statutes లేకుండా traditions పై ఆధారపడి ఉండె, అయినా కాని "A disordered agglomeration of traditions, statutes

local customs, feudal vestiges, judicial interpretations, miscellaneous principles derived from the civil canon and other indigenous systems." ఇవన్నీ gradually chaos కు — దారితీస్తున్నాయ్. కాని మన దగ్గర యీ systematization in Law ఏదో ఇంగ్లండుకు విలియమ్ బ్లాక్‌స్టన్ లాంటివాడు చేశాడో అది కాని, ఒక written constitution ఉన్నది. అదే కాకుండా పూర్వపు ఆచారాలు మనదగ్గర ఉన్నవి కాబట్టి వాటిని establish చేసుకున్నాము. కాని యీ order of chaos అనేది మాత్రం, Ministers interference అయిపోతుందని మాత్రం నేను చెబుతున్నాను. నాకు ఏమి జ్ఞాపకం వస్తున్నదంటే అసలు మినిస్టరు కాగానే పవరు వచ్చేసిందని చెప్పి అసలు sovereigntyని కూడా మరచిపోతున్నాము. Sovereignty, general will of people అని మాత్రం గుర్తు పెట్టుకోవడం లేదు. Sovereignty, అంటే మినిష్టరే అనుకుంటున్నాము. Power వాళ్ళకే ఉన్నదని అనుకుంటున్నాము. Power corrupts man; absolute power corrupts absolutely అనే మాదిరిగా మన మినిష్టర్సు కొందరు తప్పకుండా అట్లా చేస్తున్నారని చెబుతున్నాను. కాబట్టి న్యాయశాఖకు సంబంధించినంతవరకు నేను మాత్రంకొన్ని evidence ఉన్నాయి. దానికి మాత్రం నాకు టైము లేదు. 10,15 నిముషాలు మాత్రం ఉన్నది. దానికి group factions తరువాత party systems develop చెయ్యాలని చెప్పి పార్టీ నేకాదు మామూలు group systems అని చెప్పి localize చేసుకొని మనం ఎప్పుడైతే సామాన్య ప్రజానీకానికి కొంత ఆర్థికంగా సాంఘికం గానూ విలువలను తీసుకొని వచ్చి పెట్టాలి. వాళ్ళను బాగుచెయ్యాలి అనుకొనేటటు వంటి పరిస్థితి లోపల మినిష్టరు అయినంత మాత్రం లోపట యీ కతులను పూని తరువాత ఏవో కేంద్రీకరించుకొని వాళ్ల powers ఉపయోగించు కొందామని interference చేస్తే దానికి మాత్రం తప్పకుండా యీ suppression provokes resistance తరువాత ఏమి అవుతుందో అది ఎవరూ చెప్పడానికి వీలులేదు. అటువంటి conditions, chaotic conditions తీసుకువచ్చి పెడితే దానికి బాధ్యులు వారే అవుతారుగాని ఇంకెవరూ కారు. ప్రజలు మాత్రం తప్పక ఇప్పుడు మినిస్టర్స్ కాగానే దానితోనే మనకంతా బలం ఉన్నదని అనుకోవడం పొరపాటు. Sovereignty అనేది ఆ సర్వాధిపత్యం వారి దగ్గరలేదు. పార్లమెంటులో ఉన్నది. దాని తరువాత delegation మన దగ్గర ఉన్నది. అది delegated legislation దానికి జవాబుదారీ, ఇక్కడ మీరు అసంబ్లీలో ఉంటామని మినిష్టర్లు గుర్తుపెటుకోవాలి. అది మాత్రం ఆ కేంద్రీకరించినది ఏమిటో చెప్పడానికి ఇప్పుడు సమయంలేదు. దానికి మాత్రం నేను మినిష్టరుకు వ్రాస్తాను. దానికి వారు జవాబు ఇస్తారని నేను చెబుతున్నాను. తరువాత ఒక ఇన్‌సిడెంటు మాత్రం యీాయకతప్పదను కుంటాను. ఈ మధ్యనే 'లా' మినిస్టరుగారు బడ్జెటు సెషను జరుగుతున్న రోజులలో హుజూరా

బాదు, కరీంనగర్, సిరిసిల్ల ప్రాంతంలోకిపోయి అక్కడవారికి కావలసినవారికి కొందరు వ్యక్తులను, వారి unofficial P. A. అనుకోండి వారిపైన 55 allegations పెట్టుకొని కొన్ని charges prove అయిపోయినాయి. గవర్నమెంటు ఆర్డరు ఇచ్చేసినది. క్రిమినల్ ఇన్వెష్టిగేషను చేయాలని చెప్పినాగాని వారు పోయి కోర్టులతోనేగాని మెజస్ట్రీరియల్ పవర్సు కలెక్టరుకి ఉన్నాయి. కలెక్టరు ఇంటర్ ఫియరెన్సు, జుడిషియల్ మేజిస్ట్రేట్సు ఇంటర్ ఫియరెన్సు గ్రూప్సుకి factions ఎక్కువగా తీసుకొని వచ్చేసి, 55 allegations ఉన్నాయి–14 ప్రూవ్ అయిపోయినాయి. దానికి క్రిమినల్ ఇన్వెష్టిగేషను స్టార్టు చేయడానికి గవర్నమెంటు ఆర్డరు యిచ్చినాగాని ఆ ఆర్డర్‌ను కోటి మినిష్టరుతో చెప్పి ఏదో మరిచేసి ఆర్డరుకు స్టే ఆర్డరు తీసుకొని ఆ కేసు ఎత్తేయాలని ప్రయత్నంగూడా జరుగుతున్నది. 'లా' మినిష్టరు అన్నప్పుడు, న్యాయశాఖామాత్యులు అన్నప్పుడు గౌరవిస్తాను. నా మిత్రులు ఏ మార్గంలో పోతున్నారో అది వారికిగాని స్టేటుకిగాని ఎవరికీ మంచిగా ఉండదని నేను అనుకుంటున్నాను. కొన్నిసార్లు నేను వారికి కొందరితో పరిచయం చేయిస్తూ William Blackstone అనేవాడు ఇంగ్లాండులో systematize చేసినాడు Lawని. 'A versatile personality, architect, poet, literary critic, businessman, printer, publisher, teacher, Legislator, writer, prison reformer, Lawyer, Citizen' ఇన్ని ఉంటే ఇందులో కొన్ని మన లా మినిష్టరుగారికి కొన్ని అయినా ఉన్నాయి. Intellect అతనిని గౌరవించాలి అనుకుని చేశాము. కాని యిక్కడ వారుచేసే పరిస్థితులు చూస్తే అక్కడ ఏవయితే దుండగీడు తనాలు జరుగుతున్నాయో అవిమాత్రం ఇక్కడికి తీసుకొని రావడానికి I am very much constrained to bring to the notice of the House. *** కొద్ది రోజులకు ముఖ్యమంత్రిగారు ఇక్కడే చెప్పారు. సుల్తానాబాదు తాలూకాలో ఒక గ్రామంలోపల మర్డరు కేసు, ఒక రోజులో అయిదుగురిని చంపేశారు. క్రిమినల్స్‌ను పట్టుకున్నామని చెప్పారు.*** ఇటువంటి దుండగాలు ఎక్కువవుతున్న దానికి చెప్పవలసిన అవసరం వచ్చింది కాబట్టి చెబుతున్నాను.*** నా దగ్గర ఎన్నో ఎవిడెన్సులు ఉన్నాయి. అవన్నీ తీసుకొని రావడానికి సమయంలేదు. అది మంచిదికూడా కాదని నేను అనుకుంటున్నా. వారిపైన ఉన్న గౌరవం, వారిపై ఉన్న ప్రేమతో నేను అది చెప్పజాలను.***

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— * * *

*** Expunged as ordered by the Chair

శ్రీ కె. వి. నారాయణరెడ్డి : Certainly మిత్రులు ఉన్నారు. నాపైన చెబుదాం అనుకొంటున్నారు. ఒకటేముక్క చెప్పి ముగిస్తాను. 17వ శతాబ్దంనుంచి 1948 వరకు బ్రిటిషర్సు ఎంతయితే కేంద్రీకరించుకున్నారో ఇండియాలో అదంతా కూడా మొత్తం 15 సంవత్సరాలనుంచి కేంద్రీకరించుకున్నామని చెబుతున్నాను. ఒక్కొక్క మినిష్టరు ఒకో సంవత్సరంలో కేంద్రీకరించుకొని ఒక డిస్ట్రిక్టు ఒక మినిష్టరు కావాలని పోట్లాడుతున్నారు. కాబట్టి అది చాలా పొరపాటు అట్లాచేయ కూడదు. వేరే డిమాండు ఉంది, జైళ్ళ అడ్మినిస్ట్రేషను గురించి. దానిలోమాత్రం రెండు విషయాలు చెప్పిముగిస్తాను. జైళ్ళ ఇండస్ట్రీస్ పూర్వం హైదరాబాదులో చాల బాగా నడిచేవి. అప్పుడు 5 లక్షలుపైన ఆదాయము జైళ్ళ ఇండస్ట్రీస్ వల్ల వచ్చేది. ఈ సంవత్సరం 1968 బడ్జెటు అంచనాల ప్రకారం జైళ్ళ ఆదాయము 5,75,000 1940–41లో erstwhile పూర్వం హైదరాబాదులో 5 లక్షలు ఉంది. ఖర్చుచేసినది ఈ సంవత్సరం రు. 5,16,100 లు. ఆదాయం 5,75,000 మొత్తం బడ్జెటు జైళ్లకు 59 లక్షలు పైన ఉంది అనుకుంటాను. దీనికి కారణం ఏమంటే పోయిన హైదరాబాదులో అప్పుడు ఉన్నన్ని జైల్సు అన్ని యిప్పుడున్నాయి. అప్పుడు ఔరంగాబాదు, వరంగల్లు, హైదరాబాదు సెంట్రలు జైలు ఉండేవి ఇప్పుడు హైదరాబాదు, వరంగల్లు, వైజాకు రాజమండ్రి సెంట్రలు జైల్సుఉన్నాయి, అప్పుడు population యింత లేదు ఇప్పుడు, population పెరిగి పోయింది అనుకోండి. అప్పుడు populationకు తగినట్లుగా resourcesచాలా utilizeచేసుకున్నారు. అప్పుడు కొన్ని కొన్ని పరిశ్రమలకు చాల ప్రాముఖ్యత ఇచ్చేసి బాగా ఆదాయము చేశారు. ఇంకో విషయం ఏమంటే అప్పుడు మొత్తం జైళ్ళ ఆదాయం మొత్తం జైళ్ళకున్న ఖర్చుకి difference మాత్రం 2 లక్షలు ఉంటూ ఉండేది. ఇప్పుడు 59 లక్షలు ఖర్చుపెడితే ఆదాయం వచ్చేది 5,75,000 మాత్రమే ఉంది. ఇంత difference ఎందుకు ఉందంటే జైళ్ళలో reform తీసుకుని వచ్చాము అంటారు. అసలు జైళ్లలో reform రావలసినదే. చాలా reforms వచ్చినాయి. రేడియోసెట్సు పెట్టేసి, canteens open చేసి, balanced diet పెడుతున్నాం 2750 కేలోరిస్ అని. దీనిలో అసలు సోమరి పోతులను తయారు చేస్తున్నారు క్రిమినల్సును. కొందరు రాజకీయ వేత్తలు పోతున్నారనుకోండి. వారి విషయంకాదు, నేను చెప్పేది. Convicts అయినవారు, వారికి ఉద్యోగం బయటికి వచ్చిన తరువాత లభించడానికి వారికిరుచి అయిన పనులు కల్పించడంగాని అది progressive reform ప్రతి దేశంలో అమెరికాలో వుంది. రష్యాలో ఉంది. మనదగ్గర జరిగేది ఏమంటే జైళ్ళ ఇండస్ట్రీస్‌లో systematic exploitation జరిగింది. దానిలో వరంగల్లులో carpets తయారు అయ్యేవి, వరంగలు carpetsకు international marketలో పేరుండేది. ఒక్కొక్క carpet రెండువేలు మూడువేలు వరకూ fancy prices తీసుకునేవి. అటువంటి

carpets ఏమీలేకుండా చేశారు. ట్రెయినింగు యిచ్చేవారులేరు. మన దగ్గర 8 వేల పైన jail population ఉంది. దానిలో 1/4 కూడా resourcesను utilize చేయ డంలేదు. అక్కడ utilize చేస్తే concentration ఉంది. Cost of production తక్కువ అవుతుంది. తరువాత దానిని చాలా cheapగా తయారవుతుంది. అనుకొన్న designs అవుతాయి. కొన్ని రోజుల క్రితం State Trading Corporation వారు State Governments వ్రాశారు. మనదగ్గర జైలులో షూమేకింగ్ ఇండస్ట్రీ ఉంది. దానిని విస్తరణచేస్తే ఎంతయినా foreign exchange తీసుకువచ్చి యిస్తామని చెప్పారు. దానిలో move కావడంలేదు. దరిస్ అని మిడిల్ ఈస్టు కంట్రీస్‌లో మార్కెట్టుఉంది. అదికూడా చేయడంలేదు. పూర్వం హైదరాబాదు సెంట్రలు జైలులో వంద వదరు మెషిన్సు ఉన్నాయి, sewing machines. అప్పుడు ఇక్కడ ఉన్న British Army కి మన పోలీసు వారందరికి కుట్టడానికి అక్కరకు వస్తుండేది. అవి ఇప్పుడు 80—85 అయినట్లుగా తెలుస్తున్నది.

శ్రీ పి. శేషావతారం (నరసాపురం) : అధ్యక్షా, జైలుశాఖకు సంబంధించిన 58,75,000 రూపాయలు డిమాండుయొక్క అభ్యర్థనను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. మానవుడు పుట్టుకతోనే నేరస్థుడుగా పుట్టలేదు. కొన్ని వాతా వరణ పరిస్థితులవల్ల నేరస్థుడు అయ్యాడు కనుక దీనియొక్క మనస్తత్వాన్ని మార్పుచేసే పద్ధతి మనం చూడవలసి వుందనే సందర్భం ఈ జైళ్ళశాఖ విషయంలో మనం ముఖ్యంగా గమనిస్తున్న విషయం. ఇది కేవలం నరకప్రాయం చేసేది కాకుండా నేరస్థులనేవారికి వరప్రసాదముగా రూపొందించవలసిన అవసరముంది. ఇది కేవలం శిక్షకోసము ఏర్పాటు చేసినటువంటిది కాకుండా శిక్షణకోసం ఏర్పాటు చేసేటటువంటిదిగా చూడవలసిన అవసరం ఉంటుంది. గత సంవత్సరం లగాయతు ఈ సంవత్సరంవరకు కూడా మనం చూసిన విషయాలలో వారికి కావలసిన వసతుల విషయంలో, సౌకర్యాల విషయంలో అత్యద్భుతమైన మార్పు ఈ సంవత్సరంలో సాధించబడినదని నేను తెలియపరుస్తున్నాను. నేను స్వయముగా రాజమండ్రి సెంట్రలుజైలు గురించి గత సంవత్సరము వచ్చిన ఫిర్యాదులను చూసుకున్నప్పుడు ఈ సంవత్సరం రాజమండ్రి జైలునుంచి విడుదల అయివచ్చిన ఖైదీలు చెప్పిన రిపోర్టుచూస్తే జైలుశాఖ మంత్రిగారు ఖైదీలకు కల్పతరువుగా, ప్రత్యక్షదేవతగా భావించబడుతున్నారనే విషయంలో ఆశ్చర్యం ఏమీలేదు. తిండి విషయంలో, క్షురకర్మ వ్యవహారంలో, స్నానాల సమయాలలో, తిండిపాత్రలను మార్పు చేయడం విషయంతో సౌకర్యాలు అన్నింటిని నిబంధనలు ప్రకారంగా లేకపోయినా వీలయినంతవరకు నిబంధనలను సడలించి ఎక్కువగా ప్రోత్సాహాలు చేయడం జరి గింది. వారందరికి బయటకంటె లోపల చాలా సౌకర్యం అనిపించినది అనేమాట

వినడం తటస్థించింది. ఇవాళ అక్కడున్న జైలు సూపరింటెండెంటు కాని, ఇక్కడున్న మంత్రివర్యులు కాని రాజమండ్రి సెంట్రల్ జైలును ప్రత్యేకించి ఉద్ధరించడము కోసము వచ్చారా అని వారందరు చెయ్యెత్తి దండాలు పెడుతూ అభినందనలు తెలుపమని చెప్పారు. జైలు వసతిసౌకర్యాల విషయములో విపరీతమైన మార్పులు జరిగినవి. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు కలిపి ఏకీకృతమయిన శాసనము తయారు కాకపోయినప్పటికి వాటిలోని ప్రధాన విషయాలను ఇప్పుడే అమలు జరపడము గమనించదగినదే. శెలవుల విషయము, Revision Board విషయం, Gratuity విషయిము, వార్తాపత్రికలు అందచేయడము, పంచాయితీ వ్యవస్థను ఏర్పాటుచేయడము ప్రత్యేకించి గమనించదగినవి. Revision Board, Advisory Board అనేవి వున్నవి. యావజ్జీవశిక్ష పడినవారు remission తో కలిపి సగము శిక్షా కాలమును పూర్తి చేసినట్లయితే వారికి పూర్తిశిక్ష మాఫీచేసే ఏర్పాటు చేశారు. ఈ విషయములో బోర్డు ప్రభుత్వానికి సలహాలు ఇస్తున్నది. జైలులో అతని ప్రవర్తన ఏవిధముగా మార్పు చెందినదనే అంశముపైన విడుదలచేయడము పోయి పూర్వ చరిత్రలో ఇతనుచేసిన నేరాలు enquiry చేసి సబ్ ఇన్ స్పెక్టరో, సర్కిల్ ఇనస్పెక్టరో ఇచ్చిన రిపోర్టుపైన ఆధారపడి, జైలులో పూర్తిగా మార్పుచెందాడనే recommendation ను అవతలపెట్టి విడుదల ఉత్తర్వులు ఇవ్వకుండా ఆపివేయడము జరుగుతోంది. ఇది న్యాయంకాదు. జైలుజీవితములో ఏవిధముగా పరివర్తన చెందాడనేదానిపైన విడుదలచేయడము న్యాయము అని మనవి చేస్తున్నాను. వరంగల్లు జైలులోని 4, 5 cases లో remission తో కలిపి పూర్తిశిక్ష అనుభవించినప్పటికి విడుదల చేయకపోవడము శోచనీయము. ఇక పంచాయితీ వ్యవస్థను ఏర్పాటు చేశారు. జైలు అధికారులు ఇచ్చిన ration సౌకర్యాలను వినియోగించుకొనేవరకే పంచాయితీలకు అధికారము ఇచ్చారు. అసలు జైలుకు ఎంత ration వస్తున్నది, ఎన్ని మందులు వస్తాయి, బడ్జెటు ఎంత మొదలైన విషయాలపైనే అని ఆలోచించి సలహాచెప్పే అధికారము పంచాయితీదారులకు లేకపోవడము గమనించదగిన విషయము, దానివల్ల శాశ్వతముగా వుండిపోయిన Convict warder లేక depot లో వున్న Convict warder లేక hospital దగ్గరవున్న Convict warder, సూపరింటెండెంటు దగ్గరవున్న వీరి చేతులతోనే మొత్తము జైలు పరిపాలన జరిగే ప్రమాదము వుంది. వచ్చే ఆఫీసరులు వస్తూవుంటారు. వెళ్ళిపోయేవారు వెళ్ళిపోతూవుంటారు కాని యావత్తు జైలు ఆస్థి, పంపకము వీరి చేతులలోనే వుండడమువల్ల క్రొత్తగావచ్చిన ఆఫీసర్లు అదివరకు నేర్చుకోకపోతే నేర్పే మనుష్యులు వీరే అవుతారు. పంచాయితీదారులు వ్యతిరేకిస్తే బాధపెట్టేదానికి కారకులు వీరే అవుతారు. అందుచేత వీరి చేతుల్లో కీలకపరిస్థితులను విడిచిపెట్టక పంచాయితీదారుల,

ఆఫీసర్లయొక్క చేతులలో administration ని విడిచిపెట్టినపుడే పంచాయితీవ్యవస్థ సఫలం అవుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ యమ్. పిచ్చయ్య (పాయకరావుపేట) : అధ్యక్షమహాశయా, Justice కి సంబంధించిన ఒక విషయముచెప్పి తరువాత జైల్సుమీద మాట్లాడుతాను. రామగుండం గనులలో మన్నేపల్లి రాజ్యం అనే అతనిని హత్యచేయడం జరిగింది. జనవరిలో జరిగినప్పటికి పోలీసులు ఆచూకి తీయలేకపోయారు. పోలీసుల శక్తిసామర్థ్యాలను అదేపనిగా పొగుడుతున్నారు. కాని డబ్బున్నవారికి అన్యాయము జరిగినపుడే ఉపయోగిస్తోంది కాని బీదవారికి అన్యాయము జరిగినపుడు సహాయము పడడము లేదు అని చెప్పక తప్పదు. కల్లు కేసులు రావడమువల్ల సబ్ జైళ్ళు over-crowdగా వుంటున్నవి. Latrines వగైరా సౌకర్యాలను సంస్కరించాలని గత పర్యాయము కోరడం జరిగింది. కాని ఇంతవరకు పూనుకోలేదు. కాబట్టి ఇప్పుడయినా శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. 20 సంవత్సరాలు జైలుశిక్ష అనుభవించవలసినవారి విషయములో ఎక్కువగా farewells ఇవ్వడం, బంధువులు చూడడానికి interviews ఇవ్వడము చాల తక్కువగా వున్నది అని complaints వున్నవి. అందుకు సంబంధించి బయటవున్న పోలీసుల పెర్మిషన్ కాకుండా Jail warder certificate పైన చూడాలని మనవిచేస్తున్నాను. సెంట్రల్ జైలులో మందులు, blankets ఖైదీలకు ఇవ్వక అమ్ముకొంటున్నారు. టి. బి లాంటిది వచ్చినప్పుడు ప్రత్యేక సదుపాయాలు లేవు. వీటన్నింటివిషయములో శ్రద్ధతీసుకోవాలని కోరుతున్నాను. పెద్ద జైల్సులో Canteens ఏర్పాటు చేయాలని చుట్ట, బీడి, అగ్గిపెట్టెలు, తినుబండారాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. గుడ్డలు తగినన్ని supply చేయలేకపోతే స్వంత డబ్బుతో కొనుక్కొని తెచ్చుకొనే అవకాశం ఒక మేరకు అయినా ఇవ్వాలని కోరుతున్నాను. సెంట్రల్ జైలునుంచి ఖైదీలను 11 గంటలకు విడిచిపెడుతున్నారు. వారు పని పూర్తిచేసుకొని రైల్వేస్టేషనుకు పోయేటప్పటికి ఒంటిగంటన్నర అవుతున్నది. ఆ రోజున trains వెళ్ళిపోవడను మూలముగా వారికిచ్చిన railway pass తరువాత రోజు ప్రయాణంచేసి pass ని ఉపయోగించుకోడానికి వీలులేకపోతున్నది కాబట్టి తరువాతరోజుకూడ pass పైన ప్రయాణముచేసే అవకాశము కల్పించాలి. ఖైదీల నైతిక ప్రమాణాన్ని పెంచడానికి శ్రద్ధ తీసుకోవాలి. నైతిక ప్రమాణముపైన experts చేత ఉపన్యాసాలు ఇప్పించడము, ఖైదీలలోనే మంచివిషయాలపైన debates జరిపించడము చేయాలి. జైలునుంచి విడుదల పొందినతరువాత వారందరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కొందరు సభ్యులు చెప్పారు అది వివరీతమైన కోరిక. కాలేజీలలో డిగ్రీలుపొంది conduct and character సరిగా వున్నవారే వేలాది సంఖ్యలో నిరుద్యోగులుగా

వున్నారు. మన ప్రభుత్వముయొక్క దివాలా ఆర్థిక విధానాలు వారందరికి వృత్తి కల్పిస్తుందని అనుకోనక్కరలేదు. సెంట్రల్ జైల్సులో non-official committees ని ఏర్పాటు చేస్తున్నారు. ఎప్పుడూ జైలును visit చేసిన పాపాన పోవడంలేదు. ఖైదీలలోనే ఖైదీలు ఎన్నుకొన్న కమిటీలకు సూపరింటెండెంటు చైర్‌మన్‌గా వుండి, సమావేశాలను conduct చేసి వారి సాధక బాధకాలను విని redress చేయాలని వుంది. ఆ కమిటీలు కాగితముపైనే function అవుతున్నవి కాని వాస్తవములో జరగడములేదు. ఈవిషయములో తగినశ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సి. డి. నాయుడు: (చిత్తూరు) అధ్యక్షా, జ్యుడీషియల్‌ను ఎగ్జిక్యూటివ్ నుండి సెపరేట్ చేసిన తరువాత మన రాష్ట్రంలో లా ఎడ్మినిస్ట్రేషన్ అత్యుత్తమస్థాయి పొందిందని చెప్పాలి. ఈ ఎడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ ఉత్తమస్థాయిలో వున్ననాడే వ్యక్తులయొక్క హక్కులు కాపాడగలమని నేను అనుకొంటున్నాను. కాని ఈనాటి పరిస్థితులలో సామాన్య జనానికి లిటిగేషన్ చాలా కాస్ట్‌లీ అవుతున్న విషయం అందరికీ తెలుసు. సంవత్సరం సంవత్సరానికి స్టాంప్ డ్యూటి మొదలు, వకాలత్ మొదలు అన్నీ పెంచడంవల్ల అంతా కాస్ట్‌లీ అవుతున్నది. కాబట్టి సామాన్య జనానికి పనికివచ్చే విధంగా ఫ్రీ లీగల్ ఎయిడ్ సొసైటీస్ ప్రతి బార్ ఎసోసియేషన్‌లో ఏర్పాటుచేసి, ఒక పానల్ ఆఫ్ ఎడ్వకేట్స్ ఏర్పాటుచేసి ఫ్రీ లీగల్ ఎయిడ్ సొసైటి తరఫున ఆ ఆ ఎడ్వకేట్స్‌కు షెడ్యూల్ ఫీజ్ ఇప్పించి పేదవారికి ఆవిధంగా సహాయపడాలని కోరుతున్నాను. ఇండిపెండెంట్ జ్యుడిషియరి ఈ రాష్ట్రంలో వుండాలంటే పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, ఎడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్స్‌ను ఎప్పాయింట్ చేయడంలో ప్రభుత్వానికి ఎటువంటి జోక్యం వుండకూడదు. దానికి యిద్దరు హైకోర్టుజడ్జెస్, ముగ్గురుడిస్ట్రిక్టుజడ్జెస్ ఒకకమిటీగా ఏర్పాటుచేస్తే మొత్తం జుడిషియల్ డిపార్టుమెంట్‌లో వుండే ఉద్యోగులనుకూడా వారు నియమించే ఏర్పాటుచేస్తే నిజమైన ఇండిపెండెంట్, డిస్ ఇంటరెస్టెడ్ జ్యుడిషియల్ డిపార్టుమెంటు ఈ రాష్ట్రంలో ఏర్పాటు అవుతుందని నా ఉద్దేశం. డాక్టర్స్, ఇంజనీర్స్ ప్రభుత్వానికి ఎటువంటి సనత్‌ఫీజ్ చెల్లించటంలేదు. ఇదివరకు 700 వున్న దానిని ఇప్పుడు 250 రూపాయలకు తగ్గించారు. కాని ఎడ్వకేట్స్, వకీల్స్ 250 రూపాయలు ఎందుకు చెల్లించాలో నాకు అర్థం కావటంలేదు. వకీలు ప్రొఫెషన్ దురవస్థలో వుంది. ఎడ్వకేట్‌గా ఎన్‌రోల్ అవటానికి ముందు 250 రూపాయలు తీసుకోవటం అన్యాయమని, దానిని రద్దు చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. శాసనసభలో చేసే చట్టాలు, సవరణలు, రూల్స్ అన్నీ ఎప్పటికప్పుడు ఫ్రీగా బార్ ఎసోసియేషన్సుకు ఇప్పించాలని కోరుతున్నాను. సాధా

రణంగా కోర్టులలో ముఖ్యంగా క్రిమినల్ కోర్ట్సులో చాలా ఆలస్యం జరుగుతున్నది. ప్రభుత్వం ప్రాసిక్యూషన్‌లో విట్‌నెస్ తీసుకురాకుండా అనేకసార్లు వాయిదా వేసి ముద్దాయిలను కష్టపెడుతున్నారు. అందుచేత క్రిమినల్ రూల్స్‌లో 89 వ రూల్‌ను ఎప్లయి చేసి ఆ ముద్దాయిని ఎక్విట్ అయినా చేయించాలి. లేదా సివిల్ కోర్ట్సులో వుండే కోర్ట్సు క్రిమినల్ కోర్ట్సులో వుండేటట్లు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. ప్రజారాజ్యం సఫలం కావాలంటే మేజర్ పంచాయితీలో ఎడ్వకేట్ కమ్ జడ్జిగా ఒకరిని ఎప్పాయింట్ చేసి పరిపాలనావిధానం స్వీకరింపచేయాలని నేను కోరుతున్నాను. ఈనాడు ప్రతిదాని యొక్క విలువ పెరిగింది కాబట్టి మునిసిఫ్ కోర్ట్సుయొక్క జ్యూరిస్డిక్షన్ 45,000 నుండి పదివేలవరకు పెంచితే బాగుంటుంది. దేశంలో న్యాయం జరగాలంటే, చట్టరీత్యా న్యాయధర్మాలు సమాజంలో నెలకొల్పాలంటే ఆనరరి మెజిస్ట్రేట్స్‌నురద్దు చేసి జ్యుడిషియల్ సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్‌ను, గ్రాడ్యుయేట్‌ను ఎప్పాయింట్ చేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా స్మాల్‌కాజ్ కోర్ట్సులో ఏమీ, ఎగ్జిక్యూషన్స్‌లో ఏమీ రసీదులు లేకపోవటవల్ల, ఎన్‌డార్స్‌మెంట్స్ లేకపోవటంవల్ల సత్యం దూరం అవుతున్నది. స్పెషల్‌వోత్స్‌కు ప్రాముఖ్యం వచ్చేవిధంగా స్పెషల్ వోత్స్ యాక్ట్‌ను సవరించాలని కోరుతున్నాను. సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేటుకు 90 పర్సెంటు కేసులు ప్రొహిబిషన్‌కి సంబంధించినవని అందరకూ తెలుసు. ప్రొహిబిషన్‌ను ఎక్సైజ్ డిపార్టుమెంటుకు అప్పగించినతరువాత ముద్దాయిని అన్‌డ్యూ ఇన్‌ఫ్లూయన్స్ కొయెర్షన్‌వల్ల నిర్బంధంవల్ల స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయించి దాఖలు చేయటంవల్ల నిజమైన న్యాయం, జరగటంలేదు. విచారణ కాలంలో కోర్ట్సులో డిస్‌ఇంటరెస్టెడ్, ఇండిపెండెంట్ ఎవిడెన్స్ వుండి, పంచాయితీదార్లు కోర్ట్సుకు వచ్చి శాక్ష్యం చెప్పిననాడే న్యాయం జరుగుతుంది. డిస్ట్రిక్టుజడ్జెస్ ఎప్పాయింట్‌మెంట్‌కూడ బార్‌నుండి మూడింట ఒక్కభాగం జడ్జెస్‌ను డైరెక్టుగా రిక్రూట్ చేయడానికి ప్రభుత్వం తగు సవరణ తీసుకురావాలని కోరుతున్నాను. జ్యుడిషియల్ డిపార్టుమెంట్‌లో పనిచేసే చిన్న చిన్న ఉద్యోగస్థులకు ప్రమోషన్సు లేవు. కాబట్టి వారిలో ప్రతి ఒక్కరికి కనీసం గృహవసతి అయినా కల్పించాలని కోరుతున్నామ.

ఇక, జైల్సుగురించి ఒకటి రెండు విషయాలు చెప్పి ముగిస్తాను. జైళ్ళలో అన్డర్‌ట్రయల్ ప్రిజనర్స్‌కు ముఖ్యంగా ఆనరబుల్ ట్రీట్‌మెంట్ ఇప్పించాలని, ఓపెన్ ఎయిరుజైళ్లు స్థాపించాలని, రిఫర్మేటరి థియరి ఆఫ్ పనిష్‌మెంట్‌కు ప్రాధానం ఇస్తూ ఓపెన్‌జైల్సు స్థాపిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. జైలు డిపార్టుమెంటులో ముద్దాయి వున్నంతకాలం పోలీసు డిపార్టు

మెంటుయొక్క జోక్యం వుండకూడదు. జైలు డిపార్టుమెంటువారే ముద్దాయిని కోర్టుకు రప్పించాలి. కన్విక్ట్స్ చాలామంది అనేక సందర్భాలవల్ల, అనేక అవస్థల వల్ల, అనేక పరిస్థితులలో జైళ్ళకు వస్తారుకాబట్టి ప్రభుత్వం కొన్ని తెగలవారికి సంవత్సరానికి ఒకసారైనా పెరోల్ ఫెసిలిటీస్ కలుగచేయటానికి ప్రయత్నించాలని మనవి చేస్తున్నాను. జైళ్ళలో కన్విక్ట్స్ కష్టపడి వస్తువులు తయారు చేస్తున్నారు. కాబట్టి జైళ్ళలో తయారైన వస్తువులు అమ్మినవాటిమీద వచ్చిన ఆదాయాన్ని, ఆ లాభాన్ని వారికుటుంబపోషణకు ఇప్పించాలని, వారికే కేటాయించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ దామోదరరెడ్డి (షాద్‌నగర్) : అధ్యక్షా, న్యాయశాఖామాత్యులు ప్రవేశ పెట్టిన డిమాండును నేను హృదయపూర్వకంగా బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. ప్రతి సంవత్సరం ఈ జైళ్ళకు దాదాపు 60 లక్షలు ఖర్చు పెడుతున్నాము. భారతదేశమే బీదదేశం. అందులో ఆంధ్రదేశం వ్యవసాయక మైన దేశం. ఇటువంటిచోట 6, 7 వేలమంది ఖైదీలను ఒకచోట వుంచడం శోచనీయం. వీటని self-sufficient గా ఎలా చేయాలనే విషయం చెప్పదలచుకొన్నాను. మంత్రిగారు తమ ప్రసంగంలో నాగార్జునసాగర్ వద్ద open air jail స్థాపిస్తామని సెలవిచ్చారు. అక్కడ 2½ miles canal త్రవ్వవచ్చును. ఒక వెయ్యి మంది ఖైదీలను అక్కడ పెట్టవచ్చునని అన్నారు. 2½ మైళ్ళు canal త్రవ్వినంత మాత్రాన ఏమంత లాభం రాజాలదు. అక్కడ ఇప్పుడు నీరు వదలబోతున్నారు. దాదాపు 4, 5 వేల ఎకరాలు acquire చేసి అక్కడ mechanised farming చేసి వాటిని self-sufficient చేయజాలుతాము. ఒక సామాన్యరైతు పెట్టుబడి పెట్టే పరిస్థితిలో తనకుటుంబాన్ని పరిపోషణ చేసే పరిస్థితిలో ఉన్నప్పుడు దాదాపు వెయ్యిఖైదీలను నాగార్జునసాగర్ వద్ద పెట్టి మనము దానిమీద ఖర్చుపెడుతున్నామా అంటే లేదు. అందుకుగాను భూమిని acquire చేసి, నవీన పద్ధతులుగా వ్యవసాయంచేసి ఎక్కువ produce చేసి, మంచి విత్తనాలు produce చేసి, రైతులకు భోజనానికి పరిపోయేఅంతటి తిండిని ఉత్పత్తి చేయజాలుతారు. దీనితోపాటు అక్కడ కోళ్లుపెంచి, dairy farming పెట్టి, దానివల్ల లాభముగడించి తద్వారా దానిని self-sufficient గా చేసే అవకాశంఉన్నది. అదేవిధంగా మౌలాలీ వ్యవసాయ కాలనీవద్దకూడా వ్యవసాయము, తోటపని, కూరగాయలు ఇట్లాంటివి చేస్తున్నారు. కాని అక్కడ వచ్చే produce వల్ల, దానిని expenditure meet చేసే పరిస్థితులలో లేరు. ఒకరైతు ఒకచోట పెట్టుకొని ఈ దేశములో బ్రతకజాలుతాడు. అటువంటి పరిస్థితులలో ఇంతమంది ఖైదీలను ఇంత పెద్దపెట్టుబడి పెడుతూ వారిని పోషించలేమంటే చాలా విచారకరము.

Courts విషయం కొద్దిగా చెప్పదలచుకొన్నాను. మంత్రిగారు ప్రప్రథమం గానె ఈ emergency condition లో buildings కట్టే పరిస్థితిలో లేమని సెలవు ఇచ్చినారు. కాని ఇక్కడ City Civil Court building లో 4, 5 రోజులు వర్షం పడుతున్నప్పుడు, ఆ Magistrate కాగితాలు ముడుచుకొని కూర్చోవలసివస్తున్నది. కనుక ఆ court building ను ప్రప్రథమంగా బాగుచేయ వలెనని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా హైదరాబాదు District Courts రాజా చందూలాల్ దర్బార్ లో, సర్ కృష్ణప్రసాద్ buildings లో ఉన్నాయి. ఆ buildings కూడా చాలా హీన పరిస్థితులలో ఉన్నాయి. ఇప్పుడో అప్పుడో కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయి. కనీసం ఈ రెండు courts వేరే buildings లోకి shift చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

తరువాత 107, 145 sections ను ఇప్పుడు Deputy Collector గారు చూస్తున్నారు, వీటిక్రింద వచ్చే కేసులు అంత చురుకుగా dispose కావడం లేదు. Munsiff Magistrates కు, తాలూకా level లో ఎక్కువ పనిలేదు. కనుక వార్లకు వీటికి సంబంధించిన అధికారాలు ఇస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. అధ్యక్షా, ఈ tenancy cases ను మాల్ హాకేదార్లు తొందరగా dispose చేసే పరిస్థితిలో లేరుగనుక ఈ tenancy cases ను land disputes ను Munsiff Courts కు అప్పచెప్పితే చాలా చురుకుగా పరిష్కారమవుతుందని, న్యాయం జరుగు తుందని చెప్పుతూ ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : అధ్యక్షా, Law Minister గారు ఈ Demand ప్రవేశపెడుతూ, ఒక పుస్తకము ఇచ్చారు. ఆ విధంగా ఒక new feature introduce చేశారు. అందుకు వారిని congratulate చేయాలి. క్రిందటిసారి, బడ్జెట్ సమావేశములో raise చేసిన points పైన నేను తీసుకొన్నటువంటి action ఇది అని separate గా కొన్ని paragraphs వ్రాసినారు. ఇతర మంత్రులు కూడా ఆవిధంగా చేస్తే బాగుంటుంది. అయితే వారు అందులో వ్రాసినదంతా మేము ఒప్పుకొంటాము, సంతృప్తికరంగా ఉన్నదని కాదు. కాని ఆ పద్ధతి చాలా మంచిది, చాలా ప్రశంసనీయమైనదని మనవిచేస్తున్నాను. అయితే, ఈ Jails Demand లో క్రిందటి సంవత్సరం చాలా బ్రహ్మాండమైనటువంటి చర్చ రాజమండ్రి జైలు విష యం గురించి జరిగింది. ఆ discussion తరువాత రాజమండ్రి జైలులో పరిస్థితులు చక్కబడినాయని చాలామంది అనుకొన్నారు. కొంత ఆవిధమైన అభిప్రాయము వుండవచ్చు. అందువల్ల ప్రత్యేకంగా ఆ విషయమై ఈ సంవత్సరం discussion

జరుగుతుందో లేదో తెలియదు. నేను ఈ విషయం మాత్రం, మనవి చేసుకొంటున్నాను. అక్కడ పరిస్థితులు ఏమీ బాగుపడలేదు. అప్పుడు పరిస్థితులు ఏలాగు ఉండినవో ఇప్పుడూ అలాగే ఉన్నవి. అయితే ఇప్పుడు అక్కడ జరిగిందేమిటంటే, ఇదివరకు అక్కడి పరిస్థితులు బాగుపడకుండ వుండడానికి కారణమైనటువంటి ఒక విషయం మాత్రం వరంగలుకు transfer చేశారు. అందువల్ల ఇదివరకు రాజమండ్రి జైలులో ఏమేమి జరిగినాయో, అవి ఇప్పుడు వరంగలులో జరుగుతున్నాయి అని మట్టుకు భోగట్టా తెలిసింది. కాని రాజమండ్రిలో పూర్వం మోస్తరుగానే, substantial quality of food దొరకడం లేదు. అసలు నెలకు సరిపోయే rations వెళ్ళేటప్పుడే, ఆ compound లోకి వెళ్ళేటటువంటి సందర్భంలో, సగమే వెళ్ళుతున్నాయనిన్నీ, బట్టలు అన్నీ బయటే కొనుక్కొంటారనిన్నీ-లోపల ఉత్పత్తి అయ్యేది లేదు, అయినా చాలా తక్కువ అని అనుకొంటాను – ఆ కొనుకొన్నటువంటి బట్ట చాలామట్టుకు లోపలికి వెళ్ళకుండా అవతలే వుంటుందనిన్నీ, sick prisoners కు చెందవలసిన dietary articles అన్నీకూడా ఇతరుల ఉదరాలను సంతృప్తిపరుస్తూ వుంటాయని, ఈ విధంగా అక్కడి పరిస్థితులు మామూలుగానే వున్నాయని తెలుస్తున్నది. అయితే అందులో బాగా కష్టతరమైన విషయాలు మాత్రం వరంగలుకు అక్కడనుంచి transfer చేసినటువంటివారితోపాటు అవికూడా వెళ్ళాయని వింటున్నాము. ఇప్పుడు వున్నటువంటి భోగట్టా అది. ఇప్పుడు రాజమండ్రి జైలులో వున్న విషయాలు పైకి తెలియడం కష్టము. అవన్నీ బాగా తెలియాలి అన్నట్లయితే కేవలం అఫీసర్లు ఇచ్చినటువంటి reports మీద ఆధారపడకూడదు. కేవలం political prisoners ను మాత్రం చూచి సంతృప్తిపడినందువలన ప్రయోజనంలేదు. అసలు సామాన్య ఖైదీలయొక్క పరిస్థితులు ఏవిధంగా వున్నాయో చూడడానికి ఒక ప్రత్యేక ప్రయత్నం చేయవలసియుంటుందని మనవి చేస్తున్నాను. అక్కడ ఎటువంటి quality food ఇస్తారు, లోపల విషయాలు ఏవిధంగా వున్నాయి. అవన్నీ తెలుసుకోడానికి ఒక ప్రత్యేకమైన non-official committee ని వేసినట్లయితే, అందులో విషయాలన్నీ బయటపడతాయి. లేకపోయినట్లయితే అంతా బాగానే వున్నదని అంటారు. మేముకూడా non-official visitors గా వున్న రోజులలో అంతా బాగానేవున్నదని అనుకొంటున్నవాళ్ళమే. ఏది బాగావున్నదో అదే చూపిస్తారు. మిగతావి చూపించమని గట్టిగా అడిగితే అసలే చూపించరు, ఒకవేళ చూపించడమే జరుగుతుందనుకోండి, ఏమవుతుంది! క్రిందటిసారి రాజమండ్రిలో అటువంటి వ్యవహారమే జరిగింది. ఖైదీలు ఈ భోగట్టా ఎవరికో చెప్పారని–కొంతమంది పెద్దవాళ్లు అక్కడికి పోయినప్పుడు – తరువాత ఆ ఖైదీలఅవస్థ ఏమైందో కనుక్కోలేదు. అది మనకు తెలియడం చాలా కష్టం. అసలు

వారము రోజులకు జరిగేటటువంటి మామూలు Parade లో జైలు సూపరింటెండెంటుగారితో ఏదైనా complaint చేసినప్పటికికూడా, వారు వెళ్ళిపోయిన తరువాత, ఆ Jailor గాని, Deputy Jailor గాని, వాడిని సెల్లులో వేసి చచ్చేటట్టు కొడతాడు; complaint చేసినందుకు. వాడికి ఒకప్పుడు గుడ్డలు ఉండవు, ఒకప్పుడు కంచం ఉండదు, లేక గొంగళి ఉండదు. అందుకు complaint చేస్తే, ఈ విధంగా వాడిని విపరీతంగా తంతారు. ఇది రాజమండ్రి జైలులో జరిగే విషయం క్రిందటిసారి ఇక్కడ debate అయినతరువాత అక్కడనుండి ఆ ఆఫీసరును transfer చేయడం జరిగింది. అందువల్ల అక్కడ prisoners కు జరిగే కష్టాలు అన్నీ ఇన్నీ కావు. నిఖరమైన ఫోటోగ్రాఫ్ తెలియడం కష్టము. ఒక కమిటీని వేసినట్లయితే, అక్కడ dietary conditions, clothing conditions, living conditions సామాన్య prisoners కు ఏవిధంగా ఉన్నాయనేది తెలుస్తుంది. మంత్రిగారు ఒకమాట చెప్పారు. మీరంతాకూడా ఈ మోస్తరుగా చెప్పుతున్నారు, నిన్నగాక మొన్న నేను వెళ్ళి చూశాను, సుందరయ్యగారిని వీరందరినికూడా చూచివచ్చాను అని చెప్పారు. అక్కడ వారు మాట్లాడినప్పుడు, ఆ శ్రోతలలో నేనుకూడా ఒకడిని. వారు ఏమన్నారంటే, అక్కడ జైలులో ఉండేటటువంటి పరిస్థితులు చూచినట్లయితే, చాలామంది జైలులో వుంటే బాగుంటుందని అనుకొంటారని ఆయన అన్నారు. అది బాగానే వున్నది, ఆత్మసంతృప్తి. కాని, detenues కు, అందులో మాలాంటి వారు ఎవరైనా వెళ్ళితే, అక్కడ ఇచ్చేటటువంటి treatment కున్నూ సామాన్య ఖైదీలకు ఇచ్చేటటువంటి treatment కున్నూ చాలా difference ఉంటుంది. ఇక్కడ మేముపెట్టే గోల సామాన్యఖైదీలను గురించిగాని, detenues గురించి కాదని నేను మనవి చేస్తున్నాను. అందుచేత వరంగలు అయితేనేమి, రాజమండ్రిలో అయితే నేమి, అక్కడి పరిస్థితులు తెలుసుకోడానికి, ఒక non-official committee ని వేయవలెనని ప్రార్థిస్తున్నాను. తరువాత మామూలుగా Superintendents అంతమంది వుంటూవుండగా, ఒక U.D.C. ని మెల్లగా వేశారట. అది temporary అని అనవచ్చుననుకోండి. Temporary అయినా Rules ప్రకారంగా promotion కు అర్హత అయినవారు, పైవారు వుండగా, అటువంటివారిని వేయడంవల్ల, న్యాయంగా రావలసినవారికి చాలా ఇబ్బంది అవుతుంది. అది పెద్దవాళ్ళకు పోవలసినది. ఆ విధంగా ఎందుకు చేశారో గమనించవలసియున్నది. ప్రొబేషన్ గురించికూడ కొంత చెప్పారు. ఇవి ఈ కాలంలో ఎంతవరకు కావాలో, ఇప్పుడున్న ఆఫీసర్స్ సక్రమంగా పని చేస్తున్నారో లేదో, దానివల్ల ఏమాత్రం లాభం నష్టం కలుగుతున్నదో—యీ విషయాలు తెలుసుకొనటానికి నేను ఇందాక మనవిచేసిన కమిటీకి వేసినట్లయితే బాగుంటుంది. ఇది ఆ కమిటీకి అప్పగించవలసిందని మనవిచేస్తున్నాను.

మనం శాసనసభ్యులముగా ఇక్కడ కూర్చున్నాము. శాసనసభ చాలా సుప్రీమ్ పవర్ కలదని మనం అనుకొంటాము. కాని మనకు సుప్రీమ్‌పవర్ ఎంతవరకు ఉన్నది ? మనం ఎంత గొప్పవాళ్ళము ? మన లా పాస్‌చేసేవరకు గొప్పవాళ్లము. ఆ తర్వాత ఆ లా కు వున్న గతేమిటి ? లా డిపార్ట్ మెంట్‌కు వున్నటువంటి స్టేటస్ ఏమిటి ? ముఖ్యమంత్రిగారు ఇందాక చెప్పారు. "కమ్యూనిస్టు ప్రిజనర్స్ విషయమై ఇప్పుడు చర్చకు వస్తుందేమో. అది లా మినిస్టర్ డీల్ చేయటంలేదు; నేను డీల్ చేస్తున్నాను. కాబట్టి రేపు అది రెయిజ్‌చేస్తే బాగుంటుంది" అని వారు ముందు గానే నోటీసు యిచ్చారు. నేను ఇది ఎందుకు మనవిచేస్తున్నానంటే—అసలు లా డిపార్ట్ మెంట్‌కు, లా మినిస్టర్‌కు ఏమీ స్టేటస్‌లేదు. "(లెజిస్లేచర్ ఈజ్ హయ్యస్ట్ బాడీ ఇన్ ది లాండ్) Legislature is the highest body in the land" అని మనం చెప్పినపుడు—మనం లా డిపార్ట్ మెంట్‌ను స్ట్రెంగ్‌దెన్ చేసి, దానిని గౌరవ మైన స్థానంలో పెట్టినట్లయితే మనం నిజానికి శాసనసభను గౌరవం చేసినట్లు అవు తుంది. కాని, ఇప్పుడు లా మినిస్టర్‌కు స్టేటస్ లేదు. లా డిపార్ట్ మెంట్‌కు స్టేటస్ లేదు. లా సెక్రటరీకి అసలు స్టేటస్ లేదు. హైకోర్ట్ జడ్జి అవటానికి తగిన స్టేటస్ వున్నవారిని లీగల్ సెక్రటరీగా వేసుకోవాలి. "లీగల్ డిపార్ట్ మెంట్‌లో జ్యూని యర్ ఆఫీసర్స్ వుంటారు. హైకోర్ట్ జడ్జిలు రికెంట్‌చేస్తారు కాబట్టి మేము వీళ్లకు ఏమీ పవర్స్ ఇవ్వము" అని చెప్పి, హోమ్ డిపార్ట్ మెంట్‌వారు ఈ పవర్స్ అన్నీ తామే తీసుకోవటం మామూలు అయినది. లీగల్ డిపార్ట్ మెంట్‌ను స్టెంగ్ దెన్‌చేసి, లీగల్ సెక్రటరీకి చాలా హైయర్ స్టేటస్ యిచ్చి, హైకోర్టు జడ్జెస్ ఎపాయింట్ మెంట్ మొదలుకొని మొత్తం ఎడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ అంతా యీ శాఖక్రింద పెట్టి, యీ లా డిపార్ట్ మెంట్‌ను జ్యుడిషియల్ డిపార్ట్ మెంట్ అని పెట్టి— యీ పనులన్నీ దీనికి ట్రాన్స్‌ఫర్ చేసినపుడే యీ లెజిస్లేచర్‌ను గౌరవించినట్లు అవుతుంది. అంతేగాని, లా పాస్ చేసేంతవరకే మీ ఓటు—తర్వాత ఇదంతా ఏమీ స్టేటస్‌లేని ఒక చిన్న డిపార్ట్ మెంట్‌కు ఇస్తాము— అని చెప్పే విషయం బాగుండ లేదు. ఈ విషయంలో ఒక నూతనమైన పంథా మన గవర్నమెంట్ ఆలోచిస్తే బాగుంటుంది. మనం ఒక స్టేట్ లా కమీషన్‌ను వేశాము. ఆ రిపోర్ట్స్ మాకు ఇవ్వ వలసిందని క్రిందటిమారు కోరాము. నేటివరకు ఆరిపోర్ట్స్ మాకెవరికీ ఇవ్వలేదు. అందులో ఏమంత రహస్యాలు ఉన్నవి ? లా కమీషన్ వేశామంటారు అక్కడ ఏమి జరుగుతోందని మేము అడిగితే అది లా కమీషన్‌కు రిఫర్ చేశామంటారు. లా కమీ షన్ రిపోర్ట్స్ మాకేమీ ఇవ్వరు. అచ్చు అయినవి ఇవ్వరు. పరిశీలనలో ఉన్నవికూడ ఇవ్వరు. అవి తప్పకుండా మాకు అందజేయవలెనని మనవి చేస్తున్నాను. ఆల్ ఇండియా లా కమీషన్‌వారు చేసిన ఒక ప్రత్యేకమైన ముఖ్యమైన సంస్కరణ

వున్నది. అందులో జడ్జీలను మూడోవంతువరకు ఒక రాష్ట్రంనుండి ఒక రాష్ట్రానికి ట్రాన్స్‌ఫర్ చేయాలని చెప్పారు. దానిని వెంటనే అమలు జరపటానికి మన గవర్నమెంట్ శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఒక రాష్ట్రం తాలూకు మనిషిని చీఫ్‌జస్టిస్‌గా ఉంచకుండా, మరో రాష్ట్రానికి పంపించటం చాలా మంచిది; వాంఛనీయమైనది; అనేక బార్ అసోసియేషన్స్ అడుగుతున్నది; అనేక రాష్ట్రాలలో ఇటువంటి వాంఛ ప్రస్ఫుటం అవుతున్నది; అని నేను మనవిచేస్తున్నాను. అధ్యక్షా, తమకు జ్ఞాపకం ఉండవచ్చును. రాజగోపాలాచారిగారు గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు అలహాబాద్ హైకోర్టులో ఒక జడ్జిని రిమూవ్ చేశారు. ఎందుకు రిమూవ్ చేశారంటే—మనకు ఆ ఫేక్ట్ యే బయటపడింది కాని, దాని తాలూకు ప్రొసీడింగ్స్ మనకు తెలియలేదు. ఆ ప్రొసీడింగ్స్ ప్రతి చీఫ్‌జస్టిస్‌కు పంపిస్తే చాలా బాగుంటుంది. ఒక హైకోర్టు జడ్జి ప్రత్యేకంగా ఒక లాయరే ఎపెండ్ అవుతున్న కేసుల పక్షమే తీర్పు చేస్తున్నాడని కంప్లయింట్ వెళ్ళటంవల్ల, అతడు పార్షియాలిటీ చూపించాడనిచెప్పి అతడిని తీసివేయటం జరిగింది. అంత వున్నతమైన స్టాండర్డ్—రెప్యుటేషన్—మెయిన్‌టెయిన్ చేయవలసిన బాధ్యత ప్రతి హైకోర్టుమీద ఉన్నది. మన లెజిస్లేచర్—ఎగ్జిక్యూటివ్—కూడ వారికి అటువంటి అవకాశం ఇవ్వాలి. ఆల్ ఇండియా లా కమీషన్‌వారు ఒకచోట చెప్పారు. హైకోర్ట్ జడ్జెస్‌యొక్క రెప్యుటేషన్ ఏవిధంగాకూడ సఫర్ కాకూడదు—నిజానికి వారు న్యాయానికి మానవవరోవరంలాంటివారు. అన్‌స్వర్వింగ్ జస్టిస్‌గా వుండాలి. సీతంగా అగ్నిహోత్రంలాంటి వారు అన్న భావం మనందరికి కలగాలి. ఆల్ ఇండియా లా కమీషన్‌వారు తమ రిపోర్టులో ఒక విషయం వ్రాశారు. హైకోర్టు ఎప్పుడూ కన్‌ఫిడెన్స్ మెయిన్‌టెయిన్ చేసుకొంటూ, పబ్లిక్‌లో రిప్యుటేషన్ కలిగివుండడం చాలా ముఖ్యము. Judges of High Court should appreciate the need for certain reserve and restraint in their social life. మద్రాసు హైకోర్టు ప్రథమ చీఫ్ జస్టిస్ తమ ప్రథమ ఉపన్యాసంలో (హైకోర్టు ఆరంభం చేసినపుడు) ఈవిధంగా చెప్పారు—(విదౌట్ ఫియర్ ఆర్ ఫేవర్ టు ఆల్ మేనర్ అఫ్ సబ్జక్ట్స్) 'without fear or favour, to all manner of subjects' నేను న్యాయం చేస్తానని ఓత్ తీసుకొన్నాను. నేను వున్నంతవరకు పబ్లిక్ కాన్‌ఫిడెన్స్ ఎప్పుడూకూడ రిటైన్ చేసుకోటానికి నేను సర్వయత్నాలు చేస్తాను. (సొ, గాడ్ మె హెల్ప్ మి) 'So, may God help me' అని చెప్పారు. ప్రతి హైకోర్టులో ప్రతివారు ఆ మోస్తరు దీక్షతో వుండాలి. ఇండియాలో వున్న హైకోర్టులన్నీకూడ ఎగ్జిక్యూటివ్ ఇన్‌ఫ్లుయన్స్ లేకుండా లెజిస్లేచర్ ప్రెషర్ లేకుండా, ఎవరి ప్రెషర్ లేకుండా దైవం మొహం చూసి, న్యాయదేవతయొక్క మొహంచూసి తాము యానత్తు కార్యక్రమం నడి

పిస్తున్నారు అనే కీర్తి మనఅందరికి వచ్చేలాగా భగవంతుడు మనకు సహాయం చేయుగాక—అని నేను మనవి చేసుకొంటున్నాను. లా మినిస్టర్‌గారు ఇదివరకు మనకు ఒక వాగ్దానం చేశారు. తాను మినిస్టర్‌గా వున్నంతవరకు లెజిస్లేచర్‌లో హైకోర్టు పదవి ఏదీ తీసేయకుండాను—లెజిస్లేషన్ పవర్ ఊస్ట్‌చేసే జ్యూరిస్‌డిక్షన్ ఎక్స్‌క్లూడ్ చేసే ప్రొవిజన్స్ ఏవీ వుంచము అన్నారు. ఒకదానిలో—ఆ మాటప్రకారం చేయగలిగారు. కాని తర్వాత వచ్చిన లెజిస్లేషన్‌లో ప్రతిచోట ఆ మాట నిలబెట్టుకో లేకపోతున్నారు. కాబట్టి మంత్రివర్గం యావన్మందికి మనవిచేస్తున్నాను. ఈ రోజు ఒకరు అధికారంలో వుంటారు. రేపు మరొకరు అధికారంలో వుంటారు. ఈ జనరేషన్ పోతుంది; మరొక జనరేషన్ వస్తుంది. కాని, సవ్యమైన శాశ్వతమైన ప్రమాణాలను మనం నెలకొల్పవలెను. హైకోర్టులకు జూరిస్‌డిక్షన్ లేకుండా చేయటము, తగ్గించటము అన్నది ప్రజాధర్మానికి, ప్రజాన్యాయానికి చాలా విరుద్ధమని నేను మనవిచేస్తున్నాను. శాసనం చేయవచ్చును, శాసనంప్రకారమే మేము చేస్తున్నామని అనవచ్చును. నిజమే. కాన్‌స్టిట్యూషన్‌లో—లెజిస్లేచర్ ఈ పనులు చేయవచ్చును-అని మనకుపవర్ ఇచ్చారు. ఆ అథారిటీ పుచ్చుకొని హైకోర్టుయొక్క జూరిస్‌డిక్షన్ కాని, మిగిలిన కోర్టులయొక్క జూరిస్‌డిక్షన్‌గాని రానురాను తగ్గించటం ఏమీ మంచిదికాదు. మొన్న మనం పాస్‌చేసిన లెజిస్లేషన్‌లో అటువంటి ప్రొవిజన్స్ అన్నీ ఉన్నవి. రానురాను ఏవిధమైన వాతావరణం ఇప్పుడు సృష్టిచేశారంటే—కోర్టులన్నవి పనికిరానివని, జడ్జిలు అన్నీ ఆలస్యం చేస్తారని, మన ఎగ్జిక్యూటివ్‌యే చాలా న్యాయం చేస్తుంది అనేటటువంటి ఒక వాతావరణంలో మినిస్టర్స్ జవాబులు ఇస్తారు. "ఏమండి? ఈ మోస్తరుగా చేశారు? కోర్టులకు ఇవ్వకూడదా?" అని ఎవరైనా అడిగితే "రెవిన్యూ డెసిషన్స్ చాలా కష్టమండి. కోర్ట్సులో డిలే అయిపోతాయి" అని మినిస్టర్‌గారు అంటారు. ఆ కారణం కొన్ని విషయాలలో సవ్యం కావచ్చును. కొన్ని విషయాలలో సవ్యం కాకపోవచ్చును. ఎప్పుడైతే ఎగ్జిక్యూటివ్, లెజిస్లేచర్, జ్యూడిషియరీ అని పేరు చెప్పామో, అప్పుడు మనం న్యాయం చేస్తున్నామా లేదా అని చూసే హక్కు జ్యూడిషియరీకి ఇచ్చినపుడే ప్రజానీకం యావత్తు తమకు న్యాయం జరగటానికి ఇండిపెండెంట్ జ్యూడిషియరీ ఉందని, నిర్భయంగా వుండగలదు. అటువంటి ధైర్యం, ధీమా ప్రతి మనిషియొక్క హృదయంలో కలిగించినపుడే అది నిజమైన ప్రభుత్వధర్మం అవుతుంది. లేకపోతే ప్రభుత్వంయొక్క అధర్మం అవుతుంది. ఈనాడు ప్రజలకు న్యాయం చేసే అవకాశం, మనకు కావలసిన న్యాయం తెచ్చుకొనే అవకాశం, సెక్రటేరియట్‌కు ఇస్తున్నారు. ఇది న్యాయమైనదికాదు. లా డిపార్ట్‌మెంట్‌ను, లీగల్ సెక్రటేరియట్‌ను స్ట్రెంగ్‌దెన్ చేయాలి. మనం ఇక్కడ పాస్‌చేసిన లాస్‌యొక్క న్యాయాన్యాయాలు చూడటానికి తగినటువంటి స్టేటస్ వుండేటట్లు ఆ డిపార్ట్‌మెంట్‌ను తయారుచేయాలి. అంతేగాని

సబ్‌స్టాండర్డ్ డిపార్ట్‌మెంట్‌గా ఒక డిపార్ట్‌మెంట్ పెట్టి, వారికి ఏమీ హక్కు లేకుండా చేయటం సరైందికాదు. ఇది సరిగా వున్నదో లేదో చూడమని ఒక కాగితం పంపిస్తే "ఇది సెక్షన్ 78 ప్రకారం ఉంది; లేదా, ఇది కొంచెం సవరించాలి" అని చెప్పటంగాని – లేదా "వాకు యీ పనిచేయాలి కాబట్టి అటువంటి లెజిస్లేషన్ డ్రాఫ్ట్‌చేయమని"చెబితే డ్రాఫ్ట్ చేయటంగాని వారి పనిఅయితే–నిజానికి దానివల్ల ఎడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ సఫర్ అవుతుందని నేను వేరే చెప్పనవసరం లేదు. దేశంలో యిప్పుడు judicial administration కూడ executive minded అయిపోయింది. Tribunals వేయాలనేటట్లయితే administration of justice తో సంబంధం వున్నటువంటి tribunals గాక, judicial qualification వున్నప్పటికీకూడ executive mind develop అయిపోయేలాగ ఒక ivery tower లో పెట్టారు. ఈమధ్యనే వచ్చింది. తమకు జ్ఞాపకం వుండే వుండవచ్చు. అదృష్టంచేత ఆ proposal పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు మానుకున్నారు. Law Minister Attorney General కూడ ఒక ఆఫీసే. Combined చేస్తాము అన్నారు. అక్కడ అంత పెద్ద వున్నత స్థాయిలోనే బాగా executive concentration of power కోసం ఒక విదాహం పట్టుకున్నట్లయితే వారిని అనుకరించే మన రాష్ట్రాలలో అటువంటి విదాహం వుండడంలో ఆశ్చర్యంలేదని మనవిచేస్తున్నాను. మంచిలో మనం Prime Minister గారిని అనుకరించవచ్చును గాని ఆయన తప్పుచేసినవాటిలో అనుకరించడం న్యాయంకాదు. Legislation ద్వారా ప్రజలయొక్క welfare కోసం ఏ policy laid down చేస్తామో అవన్నీ మన హక్కు, వాటిని interpret చేసేది వాళ్ళు. అమలు పరచేది న్యాయంగా వున్నదా లేదా అని చూసేది executive. మనయొక్క rights మీద వాళ్లు encroach చేస్తున్నారా లేదా ? అని చూసేటటువంటి హక్కు judiciary కి ఎంత వేగిరం restore చేస్తే అంత ప్రజారాజ్యం పునః సంస్థాపన చేసినటువంటివాళ్ళము అవుతామని మనవి చేస్తున్నాను. ఈ విషయమై ప్రత్యేకంగా కమిటీనివేసి independence వచ్చిన తరువాత న్యాయస్థానాలనుంచి హక్కులన్నీ తీసివేసి executive power లోకి తీసుకున్నారో వాటినన్నిటిని సవరించి judiciaryకి యివ్వవలసిన హక్కు యిచ్చినట్లయితే యిప్పుడు judiciary మీద వున్నటువంటి complaint కూడ పోతుందని నేను మనవిచేస్తున్నాను. ఇప్పుడు జడ్జీలు ప్రతిచోట ఒక భావంలో వున్నారు. మేము ఏమిచేయగలమండి, మా powers పోతున్నాయి గదా! రెక్కలు కత్తిరించిన పక్షులు మోస్తరుగా వున్నట్లయితే న్యాయదేవత అనేది సరైన న్యాయం మన అందరికి యివ్వలేదు. ఒక నూతనమైన దృక్పథం వారికి కలగాలి అన్నట్లయితే ఒక నూతనమైన దృక్పథం మనకు కలగాలి. అటువంటి నూతన భావం మన రాష్ట్రానికి యిస్తారని ఆశిస్తున్నాను. Jails లో చాల

యిబ్బందులుగా వున్నాయి. అక్కడ prisoners ను ఏవిధంగా కొడతారో జైళ్ళలోకి వెళ్ళినవాళ్ళకు తెలుసు. మిగిలినవారికి అర్థంకాదు కాబట్టి ఒక non-official committee ని వేయవలసిందని ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఎస్. ఆర్. దాట్ల (అత్తిలి) : అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రిగారు మాకు అందజేసిన ఉపన్యాస పుస్తకం చూస్తే జైళ్ళు భూతలస్వర్గంలాగ వున్నవి కాబోలు అనిపిస్తుంది. నిరుద్యోగస్థులు ఈ నిరుద్యోగం వదలి భూతల స్వర్గంలోకి వెడితే బాగా వుంటుందేమోననే ప్రమాదం వచ్చేలాగ కన్పిస్తున్నది. అందులో కనీసం 100 కి 50 అయినా ఆచరణలో నిజం అయితే చాల సంతోషం. మంత్రిగారు యిచ్చిన పుస్తకంలో ఇనపపాత్రలు తీసివేయబడ్డాయి అన్నారు. కాని రాజమండ్రి జైలులో ఇంతవరకు, నిన్నటివరకు ఇనపపాత్రలే వాడుతున్నారనే సంగతి గమనించమని కోరుతున్నాను. ఈ సభలో వున్నవారిలో చాలమంది జైలుకు వెళ్ళినవారే. వీరికి జైలు పరిస్థితులు తెలుసు. మనమంతా జైలుకు వెళ్ళినప్పుడు పరిస్థితులు ఎలా ఉన్నాయి, యిప్పుడు ఎలా ఉన్నాయి అనేది పోల్చుకొని మెరుగు ఏమైన వున్నదా ? అని అది కొలతబద్దగా తీసుకోమని నా కోరిక. జైలు Advisory Board లో Social Welfare Workers అని కొంతమందిని వేస్తే విశ్వనాథంగారు చెప్పినట్లు వారికి కష్టసుఖాలు తెలియవు. జైలుకివెళ్ళి అనుభవం వున్నవారినే ఆ కమిటీలలో వేయాలి. రాజమండ్రి జైలులో చాల complaints వున్నాయని అందరు అంగీకరిస్తున్నారు. రాజమండ్రి Central Jail కు సంబంధించినంతవరకు East Godavari, West Godavari M. L. A. లలో ఎక్కువ భాగాన్ని ఆ కమిటీలో వేసినట్లయితే కొంత అర్థం చేసుకొని ఆ పరిస్థితులను బాగుచేయడానికి ఉపయోగపడుతుందని నా మనవి. జైలులో వున్నవారు ఆ వృత్తులు నేర్చుకొని బైట బాగుపడడంకోసం ప్రయత్నం చేస్తున్నామన్నారు. Discharged prisoners and society ఉన్నది. దానికి ప్రభుత్వంకూడ contribution యిస్తున్నది. జైలులోనుంచి బైటికివచ్చిన వ్యక్తులకు వృత్తులు ఎంతవరకు కలిగినాయి అనే విషయం report లో లేదు. ప్రభుత్వంవారు Discharged Prisoners' Association కు aid societies కు donation యిస్తున్నారు కనుక దాని work ను check up చేసి అది సరిగా పని చేసేలాగచేసి బైట వృత్తులు కల్పించేలాగ చేయాలని కోరుతున్నాను. Subjects ఎప్పుడో British వారి హయాములో కట్టినవి. అవి ఎలా వున్నాయో అందరికి తెలుసు. ఒకచే గది. ఒక కిటికి పైన వుంటుంది. దానినిండా పిచ్చికగూళ్ళు తప్ప యింకేమి వుండదు. రాత్రుళ్ళు వాడుకోవడంకోసం, కాలకృత్యాలకోసం ఒక కుండ ముంత యిస్తారు. Manual లో మాత్రం పగలు బైట వుంచాలి, రాత్రులు మాత్రం లోపల వుంచాలి అంటున్నారు. కాని, భోజనానికి, స్నానానికి తప్ప బైటికి తీయరని

సభ్యులందరికి తెలుసు. Jail లో ముఖ్యంగా Sub-jails లో 24 గంటలు lock up లో వుంచే పద్ధతి మానివేసి, దానిని improve చేయాలని compound తిరగడానికి అవకాశం కల్పించడం, జిల్లాకు ఒక jail వుంచి compound లో పగలు తైటికి వచ్చే దానికి అవకాశం కల్పించి, ఆ విధంగా మార్పు చేయాలని నా మనవి. Sub-jail లో డాక్టర్లు ఏమైన remarks వ్రాస్తే అక్కడ management చేస్తున్నటువంటి Magistrate, Second class magistrates ఆ remarks book పైకి రాకుండా చేస్తున్నారు. ఉదాహరణకు పొన్నూరులో డాక్టరుగారు యిచ్చిన remark ను ఇంత వరకు అ Second class Magistrate seal చేసి పైకిరాకుండా చేస్తున్నారు కాబట్టి Sub-jail remarks పుస్తకం ప్రభుత్వం ఎప్పటికప్పుడు తెప్పించుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలి. లేకపోతే ఆ sub-jails బాధాకరంగా వుంటాయని నా మనవి. వ్యక్తి తప్పు చేసినప్పుడు జైలులో పెట్టాల్సిందే. తప్పు చేశాడుగదా అని వారిని శాశ్వతంగా kith and kin నుంచి వేరుచేసే పద్ధతిని కొంచెం పునరాలోచించి, నాకు ముందు మాట్లాడిన మిత్రులు చెప్పిన విధంగా ఎక్కువగా interviews యివ్వడం సంవత్సరానికి ఒకసారైన parole యివ్వడం చేయవలసిన అవసరం వున్నదని నా మనవి. Corruption విషయం అన్ని departments లోలాగే judicial side లో కూడ corruption వున్నదని మనకందరికి తెలిసినదే. Anti-corruption Bureau అన్ని departments మీద enquiry చేసే అవకాశం ఉన్నది గాని judicial side వెళ్లడానికి వీలులేదు. Appointments గాని, Salaries గాని High Court ద్వారా చేయడం నాకేమి అభ్యంతరంలేదు. కాని corruption విషయం వచ్చే టప్పటికి తక్కిన అన్ని departments తోపాటు ఈ judicial side ను కూడ Anti corruption department కలుగజేసుకొని enquiry చేయకపోతే చాల అన్యాయం జరుగుతుంది. న్యూసెన్సు కేసులుగాని, cycle light లేని కేసులలోగాని అందరికి తెలిసిన విషయమే. వేసిన జరిమానా 25 రూపాయలు అయితే 50 రూపాయలు అని నోటితో చెప్తారు. 25 రూపాయలు జరిమానాక్రింద జమ కడతారు. మిగతా 25 రూపాయలు వారి మామూలు. కాబట్టి Anti-corruption department కు hand over చేయకపోయినట్లయితే judicial side లో జరుగుతున్నదానిని అరికట్టడం సాధ్యంకాదు. Judicial వారు మూడు సంవత్సరాలకన్న ఎక్కువ ఒకచోట వుండడం మంచిదికాదని ప్రభుత్వం అంగీకరించింది. కాని ఆచరణలో మాత్రం 8 సంవత్సరాలు దాటి ఎక్కువగా వుంటున్నారు. అలా వుండడంవల్ల స్థానికంగా సంబంధాలు కలగడం, న్యాయానికి అన్యాయం జరగడం సాధ్యమే. క్రిందటి సంవత్సరమే ఐందరులో judicial side ఉన్న Magistrate ను మూడు ఏండ్లు దాటి వుంచారు. అందుచేత అక్కడ అన్యాయం జరిగిందని Bar Association దగ్గరనుంచి

అందరుకూడ పదేపదే అన్ని రూపాలలో ప్రభుత్వానికి తెలియపరిచారు. మూడు సంవత్సరాలకన్న ఎక్కువ ఒకే ప్రదేశంలో వుంచకూడదనే పద్ధతిని strict గా అమలు జరపమని, లేకపోయినట్లయితే judicial గా అన్యాయం జరుగుతుందని మరొకసారి మనవి చేస్తున్నాను. ఖైదీలను classification చేసే సందర్భంలో న్యాయం జరగడంలేదు. దానిలో రాజకీయాల ప్రాబల్యం వుంటోంది. First class లో వున్నవారుగాని, Second class లో వున్నవారుగాని ఆర్థికంగా వున్న వారని కాకుండా, సాంఘిక అలవాట్లనుబట్టి, వారు శిక్షింపబడక ముందు ఏవిధమైన జీవితాన్ని గడిపినారో దానినిబట్టి ఏ status వుండాలని న్యాయంగా విచారించేది చాల తక్కువగా ఉన్నది. దానిలో స్థానిక ప్రాబల్యాలు, రాజకీయాలు ప్రవేశిస్తున్నాయి కాబట్టి స్థానిక అధికారులకు యివ్వకుండా ప్రభుత్వమే జోక్యం చేసుకొని classification జరిపించమని కోరుతున్నాను.

1-30 P. M. The House then adjourned till Half Past Eight of the Clock on Saturday the 23rd March 1963.

అ ను బ ం ధ ం

బడ్జెట్ డిమాండ్ (నెం. XII) రూ. 58,75,000, 1963–64

శ్రీ పి. వి. నరసింహారావు · ఆంధ్ర ప్రదేశ్‌లోని జైళ్ళ పరిపాలనా వ్యవస్థను స్థూలంగా జైళ్లు, పునరుద్ధరణ సంస్థలు అనే శీర్షికలక్రింద వర్గీకరించవచ్చును—

జైళ్లు, ప్రొబేషను సంస్థలు, సర్టిఫైడ్ స్కూళ్లు, బోర్‌స్టల్ స్కూళ్లు.

జైళ్లు వయోజన ఖైదీలను నిర్బంధంలో వుంచడంకోసం, సర్టిఫైడ్ స్కూళ్ళు బాల నేరస్థుల కోసం, బోర్‌స్టల్ స్కూళ్లు కౌమారావస్థ వారికోసమున్నూ ఉద్దేశించబడినవన్న విషయం అందరకు తెలిసినదే. ఇవికాక, ప్రొబేషను పద్ధతి అనేది కూడా అమలులో వున్నది. ఇది ఆధునికము, శాస్త్రీయము అయిన పునరుద్ధరణ పద్ధతి. ఇందులో నిర్బంధం ఏమీ వుండదు. ఈ పద్ధతిని అమలు పరచడానికి రాష్ట్రమంతటా విస్తారంగా ప్రొబేషను యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

జైళ్లు

ప్రస్తుతం మన రాష్ట్రంలో ఈ క్రింద తెలిపిన విధంగా 170 జైళ్ళు వున్నాయి :—

		సంఖ్య.	ఉంచదగు ఖైదీల సంఖ్య.
సెంట్రల్ జైళ్లు	...	4	3,345
జిల్లా జైళ్లు	...	6	1,081
స్త్రీల కోసం ఉద్దేశించిన రాజమండ్రిలోని రాష్ట్ర జైలు	...	1	200
సబ్ జైళ్లు	...	158	3,469
నెల్లూరులోని స్పెషల్ సబ్ జైలు	...	1	145
		170	8,240

పునరుద్ధరణ పద్ధతులు క్రియాత్మకంగాను, నిర్మాణాత్మకంగాను ఉండాలే గాని ప్రతికూలాత్మకంగా ఉండకూడదు. కాబట్టి ఖైదీలను వారి మానసిక ప్రవృత్తి, వారు చేసిన నేరాల స్వభావం, వారి వయస్సులను బట్టి తగిన విధంగా వర్గీకరించడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. దీనివల్ల మంచివారినుంచి చెడ్డవారిని విడదీయడానికి వీలౌతుంది. జైళ్ళలో ఖైదీలను మరోవిధంగా కూడ వర్గీకరించడం

జరుగుతుంది. అలా వర్గీకరించి వారిని వేర్వేరు గదుల్లో వుంచుతారు. ఉదాహరణకు విచారణలో వున్నవారిని, ప్రత్యేక తరగతికి చెందినవారిని, డిటిన్యూలను, స్త్రీ ఖైదీలు మొదలైనవారిని వేరు వేరుగా వుంచుతారు.

విశాఖపట్నం, రాజమండ్రి, వరంగల్లు, హైదరాబాదులలో సెంట్రల్ జైళ్లు ఉన్నాయి. జిల్లా జైళ్లు సికింద్రాబాదు, నిజామాబాదు, మహబూబ్‌నగరు, నల్గొండ, కరీంనగర్, సంగారెడ్డిలలో ఉన్నాయి. స్త్రీలకోసం ఉద్దేశించిన రాష్ట్రీ జైలు రాజమండ్రిలో ఉన్నది. బోర్స్టలు స్కూలు విశాఖపట్నంలో వుంది. కొద్ది కాలం శిక్ష విధించబడ్డ ఖైదీలకోసం వుద్దేశించిన సబ్ జైళ్ళు, జుడీషియల్ సెకండు క్లాసు మేజిస్ట్రేటు లేక మున్సిఫ్ మేజిస్ట్రేటు కార్యాలయాలు వున్న తాలూకా హెడ్ క్వార్టర్సులో ఉన్నాయి. 158 సబ్ జైళ్లలోను ఈ క్రింద సబ్ జైళ్లు, జిల్లాలలో కొన్ని ముఖ్య స్థలాలలో వున్నాయి. రాష్ట్రంలోని ఇతర సబ్ జైళ్లలోకంటే మామూలుగా ఎక్కువమందిని వుంచుతూవున్న ఈ క్రింది సబ్ జైళ్ళు సెకండు గ్రేడు సబ్ జైళ్ళుగా వర్గీకరించడం జరిగింది. అవేవంటే—

1. సబ్ జైలు, విజయవాడ.
2. సబ్ జైలు, చిత్తూరు.
3. సబ్ జైలు, కడప.
4. సబ్ జైలు, గుంటూరు.

నిర్వహణ

సెంట్రల్ జైళ్ళలో పూర్తికాలం పనిచేసే జైళ్ల సూపరింటెండెంటు, పూర్తి కాలం పనిచేసే వైద్యాధికారి వుంటారు. సికింద్రాబాదులో వున్న జిల్లా జైలు ఇతర జైళ్లకంటె చాలా పెద్దది. ఇందులో తెలంగాణా ప్రాంతంలో ఉరిశిక్ష విధింపబడిన ఖైదీలను ఉంచడానికి తగు ఏర్పాట్లు వున్నాయి. ఇందులో పూర్తికాలం పనిచేసే సూపర్నెంటు వైద్యాధికారి వున్నారు. మిగతా ఐదు జిల్లాల జైళ్లలోను జిల్లా సివిల్ సర్జన్లు పదవీరీత్యా సూపర్నెంటుగా పర్యవేక్షణ జరుపుతారు. నెల్లూరు స్పెషల్ సబ్ జైలును జిల్లా జైలు స్థాయికి పెంచడానికి ప్రభుత్వంవారు మంజూరు చేశారు. ఆ జైలుకు పూర్తికాలం పనిచేసే సూపర్నెంటును కూడా నియమించడం జరిగింది. విజయవాడలోను, కడపలోను, వున్న ఫస్టుగ్రేడు సబ్ జైళ్ళు జుడీషియల్ సెకండు క్లాసు మేజిస్ట్రేటుల పర్యవేక్షణక్రింద వున్నాయి. చిత్తూరు, గుంటూరుల లోని సెకండు గ్రేడు సబ్ జైళ్ళు స్థానికంగా వున్న అసిస్టెంటు జిల్లా వైద్యాధికారుల పర్యవేక్షణక్రింద వున్నాయి. స్త్రీలకోసం ఉద్దేశించిన రాజమండ్రిలోని స్టేటు జైలు మాత్రం అక్కడి సెంట్రల్ జైలు సూపర్నెంటు పర్యవేక్షణక్రింద వుంది. ఈ వన్నిలో

వీరికి మేట్రన్ ఒకరు సహాయపడుతారు. హైదరాబాదులోని సెంట్రల్ జైలులో స్త్రీ ఖైదీల కోసం ప్రత్యేక విభాగంకూడా వుంది. ఇది ఆ జైలు సూపర్నెంటు పర్యవేక్షణక్రింద వుంది. ఈ పనిలో వీరికి మేట్రను ఒకరు సహాయపడతారు ఆంధ్ర ప్రాంతంలో వున్న సబ్ జైళ్ళు జుడీషియల్ సెకండుక్లాసు మేజిస్ట్రేటు పర్యవేక్షణ క్రిందను, తెలంగాణాలోవున్న సబ్ జైళ్లు మున్సిఫ్ మేజస్ట్రేటుల పర్యవేక్షణక్రిందను వున్నాయి. ఇవి అన్ని జైళ్ల ఇన్స్పెక్టరు జనరల్ పరిపాలక నియంత్రణక్రింద వున్నాయి.

ఖైదీని చేర్చుకోవడంతో జైలు కార్యక్రమము ప్రారంభమవుతుంది. ప్రధానంగా ఆ ఖైదీ గత చరిత్ర, ప్రస్తుత అభిరుచిపైన ఈ కార్యక్రమం ఆధారపడి వుంటుంది. ఈ రెండు అంశాలను దృష్టిలో వుంచుకొని జైలులోవున్న ఖైదీని తగు విధంగా సంస్కరించడం జరుగుతుంది. జైళ్ళలో ఖైదీలకు ఈ క్రింది ముఖ్య సౌకర్యాలు సమకూర్చ బడుతున్నాయి:—

విద్యా సౌకర్యాలు

అన్ని సెంట్రల్ జైళ్ళలోను, జిల్లా జైళ్లలోను ఖైదీలకు చదువు చెప్పటానికి ఎలిమెంటరీ పాఠశాలలు వున్నాయి. బయట వయోజన పాఠశాలల్లో చెప్పే పాఠ్య విషయాలే ఈ పాఠశాలల్లో కూడా బోధించబడుతున్నాయి. ఇంతేకాక ఖైదీలు తమ తీరిక సమయాల్లో ప్రయివేటుగా చదువుకొని బయట జరిగే ఉన్నతపరీక్షలకు కూర్చోవడానికి కూడ వీలు కల్పించబడుతున్నది. దీనికోసం వారిని పెరోల్ మీద విడిచిపెట్టడం జరుగుతున్నది.

ఖైదీలు విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోటానికి వీలుగా రాష్ట్రంలోని సెంట్రల్ జైళ్ళన్నింటిలోను గ్రంథాలయాలు ఏర్పాటు చేయబడ్డాయి.

ప్రభుత్వ నిర్ణయానుసారం జైళ్ళలో ఖైదీలకు వార్తా పత్రికలు అందజేయ బడుతున్నాయి.

వృత్తి విద్యా శిక్షణ

ఖైదీలకు వాది వారి అభిరుచులను బట్టి వృత్తి విద్యలో శిక్షణ ఇవ్వబడుతూంది. శిక్షణ పూర్తిచేసుకున్నమీదట వారిని లాభదాయకమైనట్టి, ఉపయోగకరమైనట్టి పరిశ్రమలలో నియమించడం జరుగుతోంది. అలా నియమించేటప్పుడు వారి పునరావాస అవసరాలు దృష్టిలో వుంచుకోబడతాయి. ఈ రాష్ట్రంలోని సెంట్రల్ జైళ్లలో ప్రస్తుతం ఈ క్రింది పరిశ్రమలు నడపబడుతున్నాయి—

(1) నేత పని
(2) వడ్రంగం
(3) దర్జీ పని
(4) కమ్మరం
(5) స్ట్రాకవరు తయారీ
(6) నార చాపల తయారీ
(7) ఫినైల్ తయారీ
(8) వాషింగు, క్లీనింగు
(9) పాదరక్షల తయారీ
(10) పేము పరిశ్రమ
